తల్లిదండ్రులను
కోల్పోయిన
అభాగిని 'శాంత'.
ఉన్న ఒక్క తమ్ముణ్ణి
వెంటేసుకొని
బ్రతుకు తెరువు
కోసం బయలు
దేరింది.



శాంత ఇంట్లోకి రాగానే
ప్రసాద్ తమ్ముడు
'రఘు' ఎదురయ్యాడు
చిరునవ్వుతో
స్వాగతం యిచ్చాడు
మంచి చెడులు
విచారిస్తుండగా....!



అన్న 'ప్రసాద్'
వచ్చాడు ఆమె
కథంతా విన్నాడు
జాలి పడ్డాడు.
తమ కళానిలయంలో
ఆశ్రయం ఇచ్చాడు
అంతేకాదు తన
హృదయమందిరం
లో ఆమె రూపు
ప్రతిష్ఠించుకున్నాడు
కాని కథ తారు
మారయింది!



ఆనంద డోలల్లో
తేలిపోతున్న
శాంత 'సంసారంలో'
చిచ్చురేపిన వన్నెలాడి
'మంజుల' తన
స్వార్థం కోసం
ఎంతటివారినైనా
వంచగల నేరజాణ.
తన ప్రయత్నంలో
ఓటమి ఎదురైన
నప్పుడు ఏం చేసింది?




నాగావళి (విజయవాడ) ఫిలిమ్స్ వారి

జరిగిన కథ

కథ-దర్శకత్వం: కె. బాబూరావు నిర్మాత: కె. ఎ. ప్రభాకర్

[illegible]


తప్పక చూడండి!
శ్రీరాజ్ ఆర్ట్ ఫిలింస్
సమర్పించు
విచిత్ర కుటుంబం
మాటలు భమిడిపాటి రాధాకృష్ణ · పాటలు సి. నారాయణరెడ్డి · సంగీతం టి.వి.రాజు · కెమెరా ఆర్. సంపత్
దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు నిర్మాత వి.కె.పి.సుంకవల్లి

శ్రీ సారథీ స్టూడియోస్ వారి


ఆత్మీయులు

సంగీతం రాజేశ్వరరావు ✻ దర్శకత్వం వి. మధుసూదనరావు ✻ ఫొటోగ్రఫీ సెల్వరాజ్

నిర్మాత దుక్కిపాటి మధుసూదనరావు బి.ఏ.

అంతస్థుల్ని లెక్కచేయకుండా పేదవాణ్ణి ప్రేమించి పెళ్ళిచేసుకున్న పడతి...

భర్త అనురాగాన్ని నోచుకోలేని అభాగ్యురాలు...



సరైన సంపదం లేక గాలిలో మేడలు కట్టుకొని లోకందృష్టిలో హేళన పడిన అభాగ్యురాలు..

స్వశక్తితో పైకివచ్చి తన వ్యక్తిత్వము, తన తోబుట్టువుల భవిష్యత్తును తీర్చి దిద్దిన ఆదర్శ యువకుడు..

ఆధునిక సమాజంలోని వివిధ తరగతులకు ప్రతిబింబం

వ్యాసాలు

షాజహాన్ తాజమహల్ కట్టించలేదని రుజువు చేయడానికి శ్రీ ఓక్‌గారు 38 ఆధారములు చూపించారు. వాటిల్లో వ్రాసిన వాటినే ఇంకొక రూపంగా వ్రాసి సంఖ్య పెంచేరు. తన అభిప్రాయాలన్నీ పగటికలలే. ఇది కేవలం హిందూమహమ్మదీయులకున్న సంబంధాన్ని విడదీయడానికి ఉపయోగపడుతుంది. లేదా మహమ్మదీయ కట్టడం ప్రపంచఖ్యాతి గాంచిందన్న ఈర్ష్యలోనైనా వ్రాసి యుండవచ్చు.

ఇది భారతీయ కట్టడమే. దీన్ని కట్టిన కళాకారులంతా భారతీయులే. కాని కట్టించినది షాజహాన్. ఇలాంటి వ్యాసాలు వ్రాసి ప్రజలను ఉద్రేకపరచితే తర్వాత కొరివితో తలగోక్కొన్నట్టు ఉంటుంది.

డి. ఫాతిమా (బొంబాయి)

ఉత్తరాలు

మీ పత్రికలో తెలంగాణా సమస్యపై వ్యాసాలు రాస్తున్న శ్రీ శ్రీ శ్రీ రాశిగారికి ఎంత రాజకీయ జ్ఞాన మున్నదో మాకు స్పష్టమైనది. అర్థములేని వ్యాసాలు వ్రాసి కాగితాలు మరియు సిరాను వృథా చేసుకోవద్దని తెలియచేయండి. ఆయన నిజంగానే అసలైన ఆంధ్రుడు నిసలైన ఆంధ్రుడు అని నిస్సందేహంగా చెప్పవచ్చును.

రాజ్‌కుమార్ హైదరాబాద్ (తెలంగాణా)

* * *

'ఆంధ్ర—తెలంగాణా కథాకాలక్షేపం' .... నాయకులు కొందరు చదివితే ఏమైనా వుపయోగం వుంటుందేమో! ప్రత్యేక తెలంగాణా ఏర్పాటువలన తెలంగాణాలో సోదీలరేదియాలోవలె 'తెలంగాణా షేక్'లు ఏర్పడటం మాత్రం ఖాయం. బహుపరాక్!! ఇవాళ మదరాసు, రేపు ఆంధ్ర, తర్వాత విశాలాంధ్ర, ఆ తర్వాత సంకుచితాంధ్ర, అటు తర్వాత సంకుచిత తెలంగాణా చివరికి ఆంధ్రజాతి ......?

జొలూరు ఆదిశేషు (మైలవరం)

సీరియల్

ఈవారం పత్రికలో 6—6—69 'ఏది సత్యం? ఏదసత్యం' సీరియల్ ముగింపు నాకు ఏం బాగోలేదు. పాఠకులను సస్పెన్సులో ముంచారు. కళ్యాణి బ్రతుకుందా? లేదా? సమిత్ర ఏమవుతుంది? వసంతరావు ధైర్యంగా మౌళి, కళ్యాణిల దగ్గర తనతప్పు ఒప్పుకుంటే మరీ బావుండేదీ నవల. మొదట్లో ఏంతో బాగా నడిపించారి సీరియల్‌ను రచయిత్రి.

రచయిత్రి ఏ ఉద్దేశ్యంతో ఆ నవలకు ఆపేరు అదే 'ఏదిసత్యం? ఏదసత్యం' అని పేరు పెట్టారో తెలుసుకోవాలనివుంది.

కామేశ్వరి (తాడేపల్లిగూడెం)

తుఫాన్ బాధితులసహాయ నిధికి తెలంగాణా నాయకుల విరాళం

'ఆంధ్ర పత్రిక' సేకరిస్తున్న 'తుఫాన్ బాధితుల సహాయనిధి'కి తెలంగాణా రీజియనల్ కమిటీ ఛైర్మన్ శ్రీ జె. చొక్కారావు రు. 101 లు, తెలంగాణా ప్రజాసమితి ఛైర్మన్ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి రు 101 లు విరాళం యిచ్చారు.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 11—7—'69

శ్రీ సౌమ్యనామ సం॥ ఆధికాషాఢ బహుళ ద్వాదశి

సంపుటము: 61 సంచిక: 46

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయసూచిక


సుందరం!
మనోహరమైన
ప్రింటులు

కాంగ్రెసు పార్టీ నాశనానికి ఆధ్వర్యం వహించే గౌరవం?

బ్రిటిషు సామ్రాజ్యం నాశనం చెయ్యటానికి తాను చక్రవర్తి ప్రధానమంత్రి కాలేదని విన్‌స్టన్ చర్చిల్ ఒకసారి అన్నారు. మేడమ్ గాంధీగారు భారత దేశ ప్రధానమంత్రిగా కాంగ్రెసు పరిపాలనని నాశనం చెయ్యటానికి అయ్యారా లేక భారతదేశాన్నే ముక్కలు చెయ్యటానికి అయ్యారా, అన్నది ప్రశ్న.

కేరళని మినహాయిస్తే భారతదేశం అంతటా నిర్విరామమయిన కాంగ్రెసు పరిపాలన ఉండేది. కాంగ్రెసు అధికారం మంచి జోరులో ఉన్నప్పుడు కాంగ్రెసు పార్టీ కార్యాచరణసంఘం (లేక వర్కింగ్‌కమిటీ) కేంద్ర—రాష్ట్ర సంబంధాల మీద అధికారం వహించేది. అన్ని రకాల పేచీల లోనూ నిర్ణయాలు తీసుకునేది, మంత్రుల కలహాలలో కలుగ చేసుకొనేది. పార్టీలో క్రమశిక్షణ బాధ్యతని కూడా స్వీకరించింది.

మంచి బదులు చెడు

గ్రెషెమ్స్ సిద్ధాంతం అని ఒకటి ఉంది. చెడు డబ్బు మంచి డబ్బుని వెళ్లగొడుతుందని ఈ సిద్ధాంతం చెప్తుంది. శ్రీ నెహ్రూ చివరి రోజులలో ఈ సిద్ధాంతం కేంద్ర మంత్రి వర్గానికి కూడా వర్తించింది.

ఉదాహరణలు:— సర్దార్ పటేల్ ఆంతరంగిక వ్యవహార శాఖామంత్రి. వారి తర్వాత లాలా గుల్జారీలాల్‌నందా ఆ శాఖ మంత్రి అయ్యారు. మౌలానా ఆజాద్, రఫీ అహమ్మద కిద్వాయిగార్ల వారసుడు శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్ అయ్యారు. ఇక విదేశ వ్యవహారాలశాఖని పండిత నెహ్రూ స్వయంగా చూసుకుంటూ ఉంటే ఇప్పుడు 'ఛోటారాజా' శ్రీ దినేష్‌సింగ్ చూసుకుంటున్నారు. వీరు చిన్న వయస్సులో ఎన్నో దేశాల తపాలాబిళ్ళలు చేర్చేవారు. అది వారికి బాగా ఉపయోగపడుతూ ఉండవచ్చు.

అప్పుడు — ఇప్పుడు

శ్రీ నెహ్రూ కాలంలో ఉండే మంత్రులు అందరూ వారివారి రాష్ట్రాలలో పేరుగలవారు. మేడమ్ గాంధీ గారి మంత్రి వర్గంలో కొందరు మంత్రుల పేర్లు వారి స్థానాలగదుల బయట వినపడవు. శ్రీయుతులు రాజగోపాలాచారి, సర్దార్ పటేల్, మౌలానా ఆజాద్, పండిత పంత్‌ల పేర్లతో నేటి మంత్రుల పేర్లు పోల్చిచూస్తే సంగతి అర్థం అవుతుంది.

లాల్‌బహద్దూర్ శాస్త్రి మరణం తర్వాత మేడమ్ గాంధీ ప్రధానమంత్రిగా ఎన్నుకొనటానికి కారణం ఉంది. ఆమె జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తె కాబట్టి ఓట్లు సంపాదించగలదనుకున్నారు. మేడమ్ గాంధీగారు కాంగ్రెసు అధ్యక్షులుగా ఉన్నప్పుడు కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గాన్ని తీసివేయించారు. దీనినిబట్టి మేడమ్ గాంధీ ఎంత వామపక్షవాది అయి ఉండాలో తెలుస్తుంది. ఆమె స్థానం కుడి, ఎడమ కాకుండా కేంద్ర స్థానంలో అయి ఉంటుందని ఎందరో అప్పటిలో ఊహించారు. ఈ ఊహలన్నీ తప్పాయి. మేడమ్‌గాంధీ ఓట్లు సంపాదించగలిగే బదులు పోయేట్లు చేశారు. ఎన్నికల తర్వాత పశ్చిమ బెంగాలు, బీహారు, ఉత్తరప్రదేశం, మధ్యప్రదేశం, హర్యానా, పంజాబు, తమిళనాడు కేరళలలో కాంగ్రెస్సు పోయింది.

అరాజకం

మేడమ్ గాంధీగారు ఇప్పటికి మూడు సంవత్సరాలుగా ప్రధానమంత్రి పదవిలో ఉంటున్నారు. దేశంలో అరాజకం పెరిగిపోతోంది. కాంగ్రెసు వారూ కాంగ్రెసు వారూ పోట్లాడుకుంటున్నారు. కేంద్ర మంత్రివర్గంలో 'ప్రధానమంత్రిపార్టీ' వేరే ఉంది. మేడమ్ గాంధీ కమ్యూనిస్టు అభిమాని అని కొందరి నమ్మకం. అందుచేత వారు కూడా 'గులాబి' రంగు తమకి నచ్చినదన్నట్లు మాట్లాడుతారు.

ముదురు గులాబీరంగు

డాక్టర్ వి. కె. ఆర్. వి. రావుగారి సంగతి తీసుకోండి. లిన్‌లిత్‌గో పరిపాలనలో ఆయన అప్పటి ఆహార శాఖామంత్రి సర్ జె. పి. శ్రీవాస్తవాకి ఆర్థిక సలహాదారుడిగా ఉండేవారు. అప్పుడు ఆయనది శ్రీ డాంగే కన్న ముదురు గులాబిరంగు. ఆయన మేడమ్ గాంధీ మంత్రివర్గంలో విద్యాశాఖమంత్రి. త్వరలో గులాబిరంగు భక్తుల మక్కా అనతగ్గ మాస్కో వెళ్లి రానున్నారు. అక్కడ శ్రీ కోసిజిన్ వద్ద స్వయంగా మంత్రోపదేశం పొందుతారేమో కూడా. ఈ రకం ఉపదేశం ఇప్పటికి శ్రీయుతుల, దినేష్‌సింగ్, ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్, సర్దార్ స్వరణసింగ్‌లకి లభించింది.

రాష్ట్రపతి పరిపాలన

ప్రస్తుతం 'ఆంధ్రప్రదేశ్'లో 20 జిల్లాలు ఉన్నాయి.

వీటిలో తెలంగాణా జిల్లాలు 9 మాత్రమే.

ఈ తొమ్మిదింటిలో తప్ప రాష్ట్రంలోని ఇతర జిల్లాలలో ఎక్కడా శాంతి భద్రతలకి భంగం రాలేదు.

మరి రాష్ట్రపతి పరిపాలన రాష్ట్రం అంతా ఎందుకు రావాలి ?

వస్తే తెలంగాణా ప్రాంతానికి మాత్రమే రావాలి. తెలంగాణాకి చెందని శాసనసభ్యులు ఏమి చేస్తున్నారు ?

—రావి శివనారాయణ, మద్రాసు.

బాబూ — మేడమ్ — ఒప్పందం

కొంతకాలం క్రితం మేడమ్ గాంధీ, బాబూ జ్యోతిబాసూల మధ్య రహస్యమయిన ఒప్పందం ఒకటి కుదిరిందని న్యూఢిల్లీ వార్తలు. ఈ రహస్యమయిన ఒప్పందం వివరాలు తెలియవు కాని అది ఎటువంటిదో వూహించటం కష్టంకాదు.

ఢిల్లీ వచ్చేముందు బాబూ జ్యోతిబాసూ అన్నారు— కేంద్రప్రభుత్వం కొన్ని విషయాలలో లొంగితేకాని తాము వూరుకోమని, కేంద్రంతో యుద్ధం చేస్తామన్నట్లు మాట్లాడారు. రాజధానిలో మేడమ్ గాంధీని కలుసుకున్న తర్వాత బాబూ జ్యోతిబాసూ ధోరణి మారిపోయింది. కేంద్ర ప్రభుత్వాన్ని ఎదిరించమని వెళ్లిపోయారు.

విచారణ విరమణ

కాశీపూర్ ఆర్డ్నెన్స్ ఫాక్టరీలో కొంతకాలం ముందు గొడవ జరిగింది. కాల్పులు జరిగాయి. భారతప్రభుత్వం ఈ సంఘటనలని విచారించే సంఘం ఒకదానిని ఏర్పరచింది. సంఘం వివరాలు గెజెట్‌లోకి కూడా ఎక్కాయి. బాబూ జ్యోతిబాసూ విచారణ పనికి రాదన్నారు. ప్రభుత్వం విచారణ ప్రయత్నాలని మానుకొంది.

కలకత్తా 'స్టేట్స్‌మన్' బాధ్యతలు తెలియని పత్రిక కాదు. ఒక రాత్రి కలకత్తాలో జరిగిన ఘోరమైన విషయాల వివరాలని ప్రచురించింది. ఆడవారిమీద చేసిన అత్యాచారాలని వివరించింది. స్త్రీ అయిన మన ప్రధానమంత్రి ఈ వివరాలన్నీ అతిశయోక్తులని తోసివేశారు.


శ్రీ చవన్ ఉద్యోగం?

ఈ మధ్య దుర్గాపూర్ ఉక్కు ఫాక్టరీలో కోట్ల రూపాయల ఆస్తి నష్టం జరిగింది. కేంద్ర ప్రాజెక్టులలో రక్షకదళం ఒకటి ఏర్పరచవలసినదిగా పార్లమెంటు ఒక బిల్లు ఆమోదించింది. దుర్గాపూర్ ఉక్కు మిల్లులో ఈ దళం ఉండటానికి వీలులేదని బాబూ జ్యోతిబాసూ అన్నారుట. రక్షకదళాన్ని పెట్టి తీరుతామని అన్న శ్రీ చవాన్ సర్దార్ స్వరణ్ సింగ్ లాగే తగ్గిపోతారు. తగ్గిపోకపోతే శ్రీ చవన్‌కి ఉద్యోగం ఉండదు.

ప్రధానమంత్రి సభ్యులు

తెలంగాణాని తీసుకోండి. కేంద్ర మంత్రివర్గం, కాంగ్రెసు కార్యాచరణ సంఘం (ఇందులో మేడమ్ గాంధీ సభ్యురాలు) ప్రత్యేక తెలంగాణా వద్దని ఏకగ్రీవంగా తీర్మానాలు చేశాయి. రాష్ట్రపతి పరిపాలన కూడా అనవసరం అన్నాయి.

(శేష పేజీ చూడండి)


నేడు
భారతదేశంమీద కుట్ర పన్నుదాం
రేపు
అన్ని బ్యాంకుల్ని జాతీయం చేయండి
కాంగ్రెసులో ఒకవర్గం
ప్రభుత్వం అక్రమ పాలన
సమ్మె
సమ్మె
నేపాళ్ ప్రధాని భారతదేశంపై నేరాలు
నిన్నెలా నమ్మేదీ?
ఆశియా దేశాల రక్షణకు సోవియట్ పథకం

[illegible]

కొన్ని ప్రాచీన సమాజాలలో రాజుగారిని బలి ఇవ్వటం ఉండేదట 'అలంకృత్య శిరచ్ఛేదః' అని సంస్కృతంలో కూడా అంటారుట! ఇక ఇంగ్లీషులో 'స్కేప్ గోట్' అంటే పాపాలు తొలగిపోవటానికి బలిఅయ్యే మేక; అందుకనే తమవికాని తప్పులకి దండింపబడే వారిని 'స్కేప్ గోట్'లు అంటూ ఉంటారు. ప్రపంచ చరిత్రలో ఈ రకం స్కేప్‌గోట్లకి కొదువ లేదు 1962 లో చైనా భారతదేశంమీద 'దురాక్రమణ' జరిపినప్పుడు స్కేప్‌గోట్ ఎవరు? శ్రీ కృష్ణమీనన్ అని అందరూ ఒప్పుకుంటారు ఎందుకంటే, చైనావల్ల అశ్రద్ధచూపి ఆ దేశం దళాలు దండెత్తినప్పుడు సిద్ధంగా లేకపోవటానికి కారణం అయిన విధానాలని తయారుచేసిన రాజకీయవాది శ్రీ కృష్ణమీనన్ కాదు శ్రీ మీనన్ నిష్క్రమణకోసం పట్టుబట్టినవారందరూ దేశరక్షణతప్ప వేరే ధ్యాసకలవారనీ అనలేము. తమ పంతాన్ని నెగ్గించుకున్నారు, వారి కోపానికి ఒక లక్ష్యం దొరికింది, అంతే. అయితే, శ్రీ కృష్ణమీనన్ పూర్తిగా అమాయకులా, నిర్దోషా అంటే అదీకాదు! ఇటీవల రష్యా పాకిస్తాన్‌కి ఆయుధాలు ఇచ్చినప్పుడు అభ్యంతరం తెలిపినవారిని ఆయన ఖండించారు. సూయజ్ మీద బ్రిటను, ఫ్రెంచి, ఇస్రాయిల్ దాడిని ఖండించిన శ్రీ మీనన్ హంగేరీమీద రష్యా దాడిని ఖండించలేదు. ఇటీవల చెకోస్లొవేకియా మీద రష్యా తిరిగి దాడి జరిపినప్పుడు వారి వైఖరి ఏవిధంగా ఉందో సరిగ్గా తెలీదు. నేరానికీ శిక్షకీ కొన్నిప్పుడు కుదరదు! స్కేప్‌గోట్‌లు నిరూపించేది ఈ సత్యాన్నే...

రాజకీయ నాయకులు కొన్ని సమయాలలో వింత బేరాలు కుదుర్చుకుంటూ ఉంటారు తనకి రాబోయే పదవుల కోసం తమ ప్రాంతాలనీ, వర్గాలనీ నష్టానికి లోను చెయ్యటానికి వెనుదియ్యరు ఆంధ్ర రాజకీయాలు ఈ నిజాన్ని బాగా బలపరుస్తాయి!


(ఈ సందర్భంలో 'ఆంధ్ర' అనే పదానికి కొంత వివరణ ఇవ్వవలసి వస్తోంది. కాకతీయులనాడే వారందరూ ఎంత ఆర్యులో తెలుగు వారందరూ అంత 'ఆంధ్రు'లు. నేటి అలజడిలో 'ఆంధ్ర' అనే మాటకి హాస్యాస్పదమయిన అర్థం వచ్చింది. నేడు 'ఆంధ్ర ప్రదేశ్' అనబడుతున్న రాష్ట్రంలో ఉన్నవారందరినీ ఆంధ్రులనవలసి వస్తోంది ఇది కేవలం సౌకర్యం కోసం వాడే మాట. తెలంగాణాలో ఉండేవారు కోసం తెచ్చుకోనవసరం లేదు—అసలు 'ఆంధ్ర' రాజులు లేక శాతవాహనులు నేటి రాయలసీమ, సర్కారు జిల్లాల కన్నా తెలంగాణా జిల్లాలకే దగ్గర వారు; వారు ప్రాకృత భాష మాట్లాడే వారని తోస్తుంది; కాకతీయులు తమిళ దేశం నుంచి వలస వచ్చిన వారి తాలూకు అయి ఉంటారని ఇటీవలే శ్రీ వేదం వెంకటరాయశాస్త్రిగారు చక్కగా నిరూపించారు ఇంకోక విధంగా చెప్పాలంటే 'ఆంధ్రులు' ఉత్తరదేశం వారు. తెలుగు వారు దక్షిణాదివారు కాని, ఇప్పుడేమో తెలంగాణావారు ఉత్తరాదివారు, వారికి దక్షిణంగా ఉండే రాయలసీమ, సర్కారు జిల్లావారు ఆంధ్రులు! 'తెలంగాణా' అనే మాట 'త్రిలింగ' శబ్దం నుంచి రాలేదని కూడా శ్రీ వేదం వెంకటరాయశాస్త్రి గారు గట్టిగా నిరూపించారు)

ఇంతకి ముందు ఎందరో చెప్పినట్లు సర్కారు జిల్లాలో కొందరు రాయలసీమ సహాయంతో పైకి వచ్చి చివరికి అధికారం వారికి కోల్పోయారు. తర్వాత తెలంగాణా వారి సహాయంతో రాయలసీమ వారిని కొట్టివెయ్యబోయి — కొంతకాలం నెగ్గుకు వచ్చినా— తమ అధికారాన్ని పోగొట్టుకుంటున్నారు నేటి 'ఆంధ్ర' నాయకులు.

కొన్ని సంవత్సరాల కింద తమ అధికారం నిలబెట్టుకొనటానికి కొందరు పెద్ద మనుష్యులు కొన్ని ఒప్పందాలు చేసుకున్నారు. ఆ ఒప్పందాల అర్థాన్ని పెంచి తమకి ఇంకా అనువుగా ఉండేందుకు కొన్ని ఏర్పాట్లు చేసుకున్నారు తర్వాత పెద్దమనుష్యులు మంచి ఉద్దేశంతో చెయ్యని ఈ ఏర్పాట్లు ఎవరికీ నచ్చలేదు. ఆ ఏర్పాట్ల ఫలితంగా మాత్రం ఎందరివో ప్రాణాలు పోయాయి; ఎంతో ఆస్తి నష్టం జరిగింది; తీరని ద్వేషాలు రగుల్కొన్నాయి. చివరికి ఏర్పాట్లు చేసుకున్న వారు అధికారాన్ని కోల్పోయారు.

నేరం ఎవరిది? శిక్ష ఎవరు అనుభవించారు, అనుభవిస్తున్నారు?

[illegible]



మార్చ్ 27 వ తేదీన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా ఇచ్చిన
[illegible]

ఆ స్వచ్ఛమైన
మనోహరమైన తెల్లతనానికి





లయన్ బ్రాండ్

విక్టోరియా
బ్లూ ఒ ఒ బి (OOB)

(ప్రశస్తమైన ముదురు నీలం)

అవును, కొంచెం విక్టోరియా బ్లూ ఒఒబి మీ తెల్ల బట్టలకు అద్భుతమైన ప్రత్యేకత నిస్తుంది! వాటికి మిఱుమిట్లు కొలిపే తెల్లతనాన్ని చేకూర్చుతుంది. మీ చొక్కాలకు, చీరెలకు, దుప్పట్లకు ఆటివచ్చే విధంగా అదనపు తెలుపునిచ్చే పద్ధతి!

VAPI. UP: 6/69 TEL

తయారుచేయువారు: అల్ట్రామరైన్ అండ్ పిగ్మెంట్స్ లిమిటెడ్ అంబత్తూర్, మద్రాస్-53.

సోల్ సెల్లింగ్ ఏజెంట్లు: టెంపుల్ రైస్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగి చెట్టి స్ట్రీట్, మద్రాసు-1.

సోల్ సెల్లింగ్ ఏజెంటు: టెంపుల్ రైస్ ట్రేడింగ్ కంపెనీ, 318, లింగిచెట్టి వీధి, జి. టి. మద్రాసు.

డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఎస్. రామన్ లాల్ బ్రదర్స్., 416, మింట్ వీధి, మద్రాసు—1.

ఆటలు

ఆటల్లో క్రమశిక్షణ అత్యావసరం

ఇంగ్లండులో యమ్. పి. సి. జట్టుకి ఒక ప్రత్యేక స్థానముంది. క్రమశిక్షణలో గాని, నిష్పాక్షికతకి గాని ఆ జట్టుకు మంచి పేరు. క్రికెట్‌కి సంబంధించినంతవరకు వాళ్ళు న్యాయశాస్త్రవేత్తలన్నా తప్పులేదు ఈ విషయాన్ని ఇన్‌టర్‌నేషనల్ క్రికెట్ కాన్ఫరెన్సు (ఇదివరలో ఇంపీరియల్ క్రికెట్ కాన్‌ఫరెన్సు) రూఢీపరచారు కూడా. క్రమశిక్షణ అనేది స్పోర్ట్స్‌కి ముఖ్యమైనది. అంతర్జాతీయ పోటీల్లో ఇది మరీ ఎక్కువగా అనుసరణీయమైనది.

ఇంగ్లండు ప్రముఖ బాట్స్‌మన్ టామ్ గ్రావెనీని వరసగా మూడు టెస్ట్‌లకి సస్పెండ్ చేసింది యమ్. సి. సి. జూన్ 15 వ తేదీన ఆదివారంనాడు లష్టన్‌లో ఒక బెనిఫిట్ మ్యాచ్ జరిగింది. ఒకరోజు ఆట బాగానే నడిచింది. రెండవ రోజు వెస్ట్ ఇండిస్‌తో మాంచెస్టర్‌లో ఆడాడు. అతను ఇంగ్లండు టీమ్‌లో ఒక మెంబరు. ఇంగ్లండు ఆటగాళ్ళు ఒక నిర్ణాయక కాలంలో మరో మ్యాచ్ ఆడకూడదు. ఆ మ్యాచ్‌లో ఆడినందుకుగాను గ్రావెనీకి వెయ్యి పౌన్లు లభించాయి. ఆ సంవత్సరంలో అతను 79 మ్యాచీల్లో ఆడాడు!

ఈ విషయం యమ్. సి. సి. సీరియస్‌గా తీసుకున్నది. ఎటువంటి వత్తిడులు వచ్చినా నియామక కాలాన్ని దాటి ఆడకూడదు అనేది ఒక రూలు. గ్రావెనీని మూడు టెస్ట్‌ల వరకు సస్పెండ్ చేసింది. ఫలితంగా అతను 360 పౌండ్లు నష్టపోయాడు.

ఈ విషయంలో యమ్ సి సి.ని అభినందించి తీరాలి. వారి ఆదర్శాన్ని పాటిస్తే మన జట్లలో క్రమశిక్షణారాహిత్యం అన్న ప్రశ్నే వుండదు.

టామ్ గ్రావెనీ గట్టిగా వాదించాడు అది ఆదివారమనీ, కుటుంబ ఖర్చులకు కోసం ఆడాననీ అన్నాడు. నిజమే కావచ్చు అయినా క్రమశిక్షణ ఉల్లంఘించడం స్పోర్ట్స్‌లో పెద్ద నేరం అందుకే గ్రావెనీ ఎంత మొత్తుకున్నా లాభం లేకపోయింది.

ఒక మ్యాచ్‌లో ఆడుతూ మధ్యలో ఆదివారం వచ్చింది కదా, లేదా సమయముంది కదా అని మరొక మ్యాచ్‌లో ఆడడాన్ని సహించకూడదు మరో మ్యాచ్‌లో ఆడుతున్నప్పుడు అతనికేదయినా గాయంగాని ప్రమాదంగాని ఏర్పడినప్పుడు నష్టపోయేది మొదటి వాళ్ళే అందుకని ఈ రకం ఆటని నిరుత్సాహపర్చడమే మంచిది.

—కె. యస్. నరసింహన్




ఒకవారం విపరీతం

మద్రాసులో వెంకటేశ్‌నాయకన్ వీధికి చెందిన మణియన్ అనే అతని భార్య కుమారి (19 ఏళ్ళు) కడుపునొప్పిని భరించలేక కూవమ్‌నదిలో దూకి ఆత్మహత్య చేసుకుందట. నూటికి తొంభైమంది కైనా స్త్రీలలో యీ రకం కడుపునొప్పి వస్తుంది. దీనికి ఓ చక్కని మందు కనిపెట్టే ఆనక విజ్ఞాన శాస్త్రవేత్తలు చంద్రమండలాలకు ఎగరకూడదూ!

దొంగల ముఠాలో నాలుగేళ్ల అమ్మాయి

టిటాఘుర్‌లో ఒక దొంగతనం చేసిన దొంగను పట్టిన పోలీసులు ఆశ్చర్యంతో అట్టే వుండిపోయారట 14 సోమవారం నాడు ఒక వ్యాపారి 2740 రూపాయలున్న సంచి తన జీపులో పెట్టి, మరో వ్యాపారితో మాట్లాడుతుంటే నాలుగేళ్ళ



చిన్నపిల్ల వచ్చి ఆ సంచి కాజేసి, మటుమాయమైపోయిందట పోలీసులు దొంగ ఎవరు అని తీసిన ఆరాలలో యీ పిల్ల దొరికిందట. ఓ దొంగల ముఠాలో యీ పిల్లది ప్రముఖ పాత్రట.

తల్లి ప్రవర్తన—తనయుని చర్య

తన కన్నతల్లి ప్రవర్తన చాలా అవినీతికరంగా వుండడాన్ని సహించలేక దయారామ్ అనే అతను ఆమెను కాల్చి పారేశాడట దయారామ్ తండ్రి 17 సంవత్సరాల క్రితం చనిపోయాడట ఆనాటి నుంచీ అతని తల్లి తన యిష్టం వచ్చినట్లు పురుషులతో సంబంధం పెట్టుకుంటోందట ఆమెకూ తనకూ ఏ సంబంధమూ లేదట, ఆమెను పోషించే బాధ్యత తనది కాదనీ అతను పదిమందిలో తెగేసి చెప్పేవాడట. ఆమె ప్రవర్తనను గురించి అడిగితే 'నా యిష్టం వచ్చిన వారితో వుంటాను నేను సర్వస్వతంత్రం వున్నదాన్ని అడగడానికి నువ్వెవడివి' అందట దయారామ్ అప్పుడప్పుడు ఆమెను మాటలతో హింసించేవాడట. ఒకనాడు ఆమెను ఏదో మిషమీద యింటికి తీసుకు వెళుతూ, దారిలో ఆమెను కాల్చి చంపేశాడట ఇట్టి దయారామ్‌కి మరణశిక్ష విధించి కోర్టు తన బాధ్యత తీర్చుకుంది.

—శాంతాసుతు



తప్పక చూడండి!
శ్రీలక్ష్మీనారాయణ కంబైన్స్
నిర్మాతలు
కె. సీతారామస్వామి
బి. సుబ్బారావు
దర్శకత్వం
బి. విఠలాచార్య

భర్తను లొంగదీసుకోవడం ఎలా...?

పరిమళా సోమేశ్వర్



ఎల్లప్పుడూ అందంగా, ఆకర్షణీయంగా కనపడుతూ, భార్య తన భర్తకి లొంగి ఉన్నట్లు కనపడినంతమాత్రాన సంసారంలో కలహాలు, కలతలు రావన్న గ్యారంటీ యేంలేదు. ఆసంగతి మీకందరికీ అనుభవంమీద తెలిసే ఉంటుంది. మీరు ఎంతగా మీ ఆయన పాదాలకు పూజచేసినా, పాన్పుమీద మీవారిని దాసులుగాచేసుకున్నా మీ ఆయనకు ఎప్పుడో ఒకప్పుడు, ఏదో ఒక కారణంగా మీమీద కోపంవస్తుంది. లేదా ఎవరిమీదనైనా వచ్చిన కోపాన్ని మీమీద చూపించవలసిన పరిస్థితులు ఏర్పడవచ్చు.

ఎంతైనా జీవితం సినిమా కాదుగదా. భార్యా భర్తలమధ్య పరస్పరానురాగం, సానుభూతి, అర్థంచేసుకొనే శక్తి యివన్నీ ఉన్నప్పటికీ లౌకిక విషయాలవల్ల మనసుకి ఎన్నో చికాకులు సమస్యలు తగులుకోవటం, వాటిని భార్యాభర్తలిద్దరూ ఒకరిమీద ఒకరు రుద్దేసుకుని వాటినుండి తప్పించుకోవటానికి ప్రయత్నించటం ... యివన్నీ సంసారాల్లో సర్వ సాధారణంగా జరిగే విషయాలే!

ఐతే యీ రకమైన పరిస్థితుల్లో భార్య ఎలా ప్రవర్తించాలి?

సాధారణంగా యింట్లో ఏమైనా పోట్లాట, ప్రళయం బయల్దేరిందంటే దానికి నాందీవాక్యం పలికేది భర్తే! ఆఫీసులో జరిగిన ఏ అప్రసన్నకరమైన సంఘటనో అతని మనసుని చికాకు పరుస్తుంది. ఇంటికి వస్తూనే ఆ చికాకుకు 'ఔట్ లెట్'ని వెతుకుతాడు. దానికి భార్యే అత్యుత్తమ సాధనంగా కనపడుతుంది సమయంలో! ఇంక యుద్ధం అయల్దేరటానికి ఆట్టే వ్యవధి అవసరంలేదు. [illegible] భర్త రాకకోసం ఎంతగానో ఎదురుచూస్తూ, ఎన్నో ఊహలు చేస్తున్న భార్యకి భర్త చికాకుగా ఉండటం [illegible] మైన విషయంగా కనపడుతుంది. అతని చికాకుకు కారణాలు ఊహించుకోవటమో, అడిగి తెలుసుకోవటమో చేసేంత సహనం భార్యకూ ఉండదా సమయంలో!

ఒకరకంగా చూస్తే [illegible] తప్పున్నట్లు, ఇద్దరూ [illegible] నట్లుకాదా అనిపిస్తుంది. జరిగేదం జరగవలసిందంతా జరిగిపోతుంది అప్పుడే.

ఎవరికి వారు తమ అసహనాన్ని పరుష వాక్యాలరూపంలో ప్రకటించుకుని ఛీత్కారాలు, పెడబొబ్బలు, కన్నీళ్లు మొదలైన వాటిద్వారా వదిలించేసుకుని, చివరికి సంధి చేసుకున్నాక చల్లగాలిలో వెచ్చగా పడుకున్న సమయంలో ఎదుటివ్యక్తి అసహనానికి కారణాలు అడిగి కనుక్కుంటారు.

'ఐతే ఆ మాత్రం ఓర్పు, ఓడుపు మొదట్లోనే చూపిస్తే అంత రాద్ధాంతం జరిగి ఉండేది కాదుగదా!' అన్న పశ్చాత్తాపభావం యిదరిలోకూడా కలగటం

భర్తకి కోపం వచ్చినప్పుడు ఎలా ప్రవర్తించాలి?



అతి సహజమైన విషయమే!

అందుకే ఆ సమయంలో ... అంటే యుద్ధం ప్రారంభదశలో ఉన్నప్పుడు భార్య ఎలా ప్రవర్తించి, దానిని పరిసమాప్తం చెయ్యాలో చెప్తాను.

'ఒక చెంపమీదకొడితే ఆ చెంపకూడా చూపు' అని జీసస్ క్రైస్టు (కాబోలు) చెప్పినవాక్యం వినటానికి యింపుగా ఉన్నా ఆచరణలో పెట్టటం అందరికీ సాధ్యం కాదు. ఎవరో లోకాతీతులైన ఆధ్యాత్మిక చింతనగల వ్యక్తులే అలాటి సహనాన్ని చూపగలరు. ఉప్పూకారం తినే సామాన్య వ్యక్తులకు అలాటి సంయమన శక్తి అలవడాలంటే చాలా కష్టం.

భర్త కోపంతో తిట్టినప్పుడు ఎదురు సమాధానం చెప్పే ధైర్యం, చనువులేని స్త్రీలు చాలామంది ఉండవచ్చు. కాని అంతమాత్రాన వాళ్లకు ఫీలింగ్సు లేవనో, పరమ పతివ్రతలనో భావించటం పొరపాటు. వాళ్లలోని గొప్పతనమల్లా ఒకటే! వాళ్లకు నాలుకను కంట్రోల్ చేసుకునే శక్తి ఉంటుంది.

ఐతే ఆ శక్తి లేనివాళ్లుకూడా భయంవల్ల బలవంతాన నోరు కట్టేసుకుంటారు అంతమాత్రాన వాళ్లకు లోపల కోపంలేదని భావించకూడదు.

అంటే గట్టిగా ఎదురు సమాధానం చెప్పే అవకాశం లేనందువల్ల మౌనంగా ఉండిపోయే స్త్రీలకుకూడా కోపం జాస్తిగానే ఉంటుంది. ఐతే అప్పుడా భార్య ఏం చెయ్యాలి?

ఎంత మొగుడైతే మాత్రం చెట్టంత మనిషిని పట్టుకుని అకారణంగా (ఒకోప్పుడు సకారణంగా అయినా అవచ్చు) తిడుతుంటే ఎవరికి మాత్రం కోపం రాదు? ఆ సమయంలో ఎలాటి ఆడదానికయినా సరే వళ్లు భగభగ మండిపోతుంది పళ్లు బిగుసుకు పోతయ్. హృదయ కంపనం హెచ్చవుతుంది. రక్తపోటు క్రమంగా ఎక్కుతూంటుంది ... యింతటి మహోద్రేకాన్ని చప్పగా చల్లారేట్లు చెయ్యటం అసాధ్యం.


ఆ కోపానికి ఏదో ఔట్‌లెట్ కావాలి! కాని ఎలా? ఎదురు తిరిగి మాట్లాడకూడదు. మాట్లాడేమా యుద్ధం తథ్యం! ఇక మన అసలు ఉద్దేశ్యమే దెబ్బ

తింటుంది. పోనీ మాట్లాడకుండా ఉందామా అంటే రక్తాన్ని సలసల మండించే ఉద్రేకం!

ఇలాటి విషమ పరిస్థితిలో భార్యయొక్క కర్తవ్య మేమిటి?


ఇటు మీ కోపాన్ని తీర్చేసుకుంటూనే అటు యుద్ధాన్ని నివారించగల అమోఘమైన మార్గాన్ని నేను సూచిస్తాను ఆ ఆ మార్గాన్ని అనుసరించేక మీ జీవితం పూలబాటలా మారిపోయిందని మీరే తప్పక చెప్తారు ఆ మార్గమేమిటో తెలుసా?

సపోజ్ మీరు పడక గదిలోనో, మధ్య హాల్లోనో ఉండగా మీ శ్రీవారు యుద్ధానికి సూచనగా తిట్లు, లేదా సాధింపు మొదలెడ్తారనుకోండి ఆయన నోటి నుండి



వచ్చే మాటల జోరును బట్టి ఆయన కోపం యొక్క తీవ్రతను ఓ రెండు నిమిషాల్లో గ్రహించేయవచ్చు దానికి తగ్గ నిష్పత్తిలో యిటు మీ రక్తపోటు కూడా క్రమంగా హెచ్చుతుంటుంది. శరీరం వేడెక్కి పోతుంటుంది. ఇంకా యీ మార్పులన్నీ డేంజర్ పాయింటును చేరక ముందే మీరు సత్వరున లేచి అక్కడ నుండి వెళ్ళి పోవాలి.

ఎక్కడికి? అటు సరాసరి వంటయింట్లోకి గాని లేదా యిటు స్టోర్ రూములోకి గాని... ఈ రెండు స్థలాలనే ప్రత్యేకించి నేనెందుకు సూచిస్తున్నానంటే ఆడవాళ్ళ ఆయుధాలుండేవి యీ రెండు గదుల్లోనే కదా. అందుకే వీటిని ఆయుధ



కాళ్లలంటే చాలా బాగుంటుందని నా ఉద్దేశ్యం.

వెళ్లాక యేం చెయ్యాలి? చేతికందిన అప్పడాల కర్రనో పులుసురాచిప్పనో, పప్పుగిన్నెనో దేన్నో ఒకదాన్నితీసి మరోచోట దభీల్ని పడెయ్యాలి. ఇలా ఒక్కసారిగా నాలుగైదు వస్తువులను దభీదభీమని అటునుండి యిటూ, యిటునుండి అటూ పడేస్తుంటే చక్కని వాద్యసమ్మేళనం బయల్దేరుతుంది.

ఇలా అనువైన ఆర్కెస్ట్రాని తయారు చేసుకుని, అప్పుడు నోటికి పనిచెప్పాలి... అంటే మీరు మీ ఆయన మొహంమీద అనదల్చుకున్న పదాలనన్నిటినీ యిప్పుడు జోరుగా వదిలేయాలి ఉదాహరణకి 'ఏమ్మనిషి బాబూ! ఎప్పుడు చూసినా చిటపట మనటం తప్ప నవ్వుతూ ఓ ముద్దూ ముచ్చటా తీర్చటం లేదుకదా (ఇప్పుడు ఓ దసర గిన్నె దొర్లి క్రింద పడాలి).

ఇరవైనాలుగు గంటలూ చాకిరీ చేస్తున్నా ఈ కొంపలో మెప్పనేది లేదు. ఛ! (అప్పడాల కర్ర నాట్యం చేస్తుంది కాసేపు.) 'ఐనా ఈ మొగాళ్లకేదేం జబ్బో! పెళ్లామనేసరికి ఒంటికాలిమీద లేస్తాడు ప్రతి మగాడూనూ (స్టీలు గ్లాసులు రెండు ముష్టి యుద్ధం చెయ్యాలి) ఆయనచేసే తిక్కపనులన్నిటికీ జవాబుదారం నేనేనంటే ఎక్కడ చచ్చేది? (ఈపాటికి భోజనంచేసే వెండిపళ్లెం మూడుసొట్లులవుతూ ఉండాలి) ఏం సంసారమో యేం పాడో! ఈ కొంపనీ, ఈ కొంపలోని మనిషిని చూస్తుంటే యిలా బ్రతకటంకన్నా చస్తే మేలనిపిస్తోంది (గదంతా ఈసరికి యుద్ధం ముగిసిన కొద్దిక్షణాల తరువాతి కురుక్షేత్రంలా తయారై ఉంటుంది.)

ఇలా మీకోపం చల్లారి, మీరు అలసిపోయేదాకా చేస్తూనే ఉండాలి అంతసేపూ మీరు యే వస్తువుమీదనైతే చేతి జోరు చూపిస్తున్నారో ఆ వస్తువులను కాసేపు మీ భర్తగానే భావించి (పాపము శమించుగాక!) కసితీరా దానికి బాధకలిగేలా పడెయ్యాలి ఇలా కనుక ఓ పదినిమిషాలపాటు చేసేరో ఎంత పిచ్చికోపమైనాసరే యిట్టే

భర్తని...?


చల్లారిపోతుంది.

ఐతే ఈ తతంగం జరుగుతున్నంతసేపూ మీరో ముఖ్యమైన విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి అదేమంటే యింతసేపూ మీరు అంటున్న మాటలేవీ మీ ఆయన చెవిన పడకూడదు—పొరపాటునైనా సరే!

తమిళ సినిమా పాటల్లో గాయకుల కంఠాన్ని మించి ఉండే ఆర్కెస్ట్రాలా మీ కంఠాన్ని మరుగుపరచేంత గట్టిగా పాత్రలతో శబ్దం చెయ్యాలి మీరు ఆ చప్పుడులో మీరు యేదో గొణుక్కుంటున్నట్టు పక్కగదిలో ఉన్న శ్రీవారికి అర్థమవుతుంది కాని మీరు యేమంటున్నదీ స్పష్టంగా మాత్రం తెలియదు

ఇలా చెయ్యటంవల్ల మీ వారికి మీ గొణుగుడుకి ప్రతిగా సమాధానమిచ్చి తద్వారా యుద్ధాన్ని డిక్లేర్‌చేసే అవకాశం పోతుంది ఇటు మీ కోపం కూడా చల్లారుతుంది ఇలా ఆ గదిలో ఆయన యీ గదిలో మీరు ఒకరి మాటలు ఒకరికి వినపడకుండానే కసితీరా అనదల్చుకున్న ముక్కలేవో అనేస్తే యిద్దరి కోపం కూడా యిట్టే చల్లారిపోతుంది తరువాత భోజనాల దగ్గరో, పడక గదిలోనో మెల్లగా సంధి పత్రం మీద యిద్దరూ సంతకాలు చెయ్యొచ్చు

భర్త మిమ్మల్ని కోప్పడినపుడు మీ కోపాన్ని ప్రదర్శించటానికి పైన చెప్పిన మార్గం చాలా సులువైనదీ, శక్తివంతమైనదీ కూడాను. ఐతే యిదికాక ఇంకా



ఒకటి రెండు మార్గాలు కూడా లేకపోలేదు

పైగా యీ మొదటి మార్గంవల్ల కొన్ని నష్టాలు కూడా ఉన్నాయ్ ఉదాహరణకి, స్టీలు పాత్రలు సొట్టలుపడటం, గాజు సామాన్లు పగలటం, పల్చని గిన్నెలు చిల్లులు పడటం మొదలైనవి

కనుక అలాటప్పుడు వస్తునష్టమేమీ లేకుండానే మీ కోపాన్ని చల్లార్చుకునే మార్గంకోసం చూడాలి. మీ ఆయన కోప్పడటం మొదలెట్టగానే మొదట మీరు ప్రయన తెచిరావాలని చెప్పేను కదూ? అలా లేచి సరాసరి వంట యింట్లోకి వెళ్లేరా? వెళ్లగానే స్టౌ మీది అన్నం ఓసారి కలియబెట్టి గొణుక్కుంటూ బయటకు రావాలి

అప్పుడు స్టోర్ రూములోకి వెళ్లి క్రిందిపప్పు డబ్బా తెరిచి, కాస్త గిన్నెలో వేసుకుని దభీమని మూతపెట్టేస్తూ ఆ చప్పుడులో నాలుగు మాటలు వదలాలి. స్టోర్ రూము తలుపులు భళ్ళున వేస్తూ యింకా నాలుగు మాటలని గబ గబ వంటింట్లోకి పోవాలి

అక్కడ కొంతసేపు గొణుక్కుంటూ పనిచేసి పచ్చిమెరపకాయలకోసమో, పోపు గింజలకోసమో యివతలకు రావాలి ఆయన సమీపంలో ఉన్నంతసేపూ మౌనంగా ఉండి మళ్లీ లోపలికి వెళ్లబోతుండగా అనదల్చుకున్న నాలుగుముక్కలూ బడ బడ అనేసి వెంటనే వెళ్లిపోవాలి ఇలా నడుస్తూ, యింటి పనులు చక్కబెట్టుకుంటూనే అనవలసిన నాలుగూ జాడించి అనేస్తే మీ కోపం చల్లారుతుంది మీ ఆయనకీ మీ మాటల అర్థం అంతుబట్టదు

మీకు చిన్నపిల్లలు కనుక ఉంటే మీ ఆయనమీది కోపం వాళ్లద్వారా తీర్చుకోవచ్చు ఎలాగంటే...

అక్కడాయన సాధింపు మొదలెట్టగానే యివతలకు వచ్చి మీ బాబిగాడు బుద్ధిమంతుడిలా కూర్చున్నా సరే 'ఏమిటిరా వెధవా ఎందుకలా యిరవైనాలుగుగంటలూ ఆ వస్తువు, యీ వస్తువూ తీసి పారేస్తుంటావు? ఛీఛీ! ఏం కొంపో! ఎంత సర్దినా యిల్లు యిల్లులా ఉండదు కదా? పెట్టిన వస్తువు పెట్టినచోట ఉంచవు

కదా!' అని గట్టిగా వాడిమీద విసుక్కుంటూ వాడి వీపుమీద అవసరమైతే ఓ దెబ్బ కూడా (చిన్నగానే సుమా!) వెయ్యాలి. మీ ధాటికి దడుచుకుని గట్టిగా ఏడుపు మొదలెడ్తాడు బాబిగాడు. ఆ ఏడుపు మాటున యింక మీరెన్ని మాటలన్నా మీ ఆయనకు వినిపించదు. ఇలా చెయ్యటంవల్ల మీరు మీ కోపాన్ని చల్లార్చుకోవచ్చు, యుద్ధాన్ని నివారించవచ్చు. పైగా మీ క్కూడా ఆయనన్న మాటలకు కోపం వచ్చినట్లు మీ వారికి అస్పష్టంగా తెలియజేయవచ్చును.



మీరు యీ పద్ధతుల నవలంబించటం మర్చిపోయి గభాల్న నోరు జారేరనుకోండి. తరువాత యేం జరుగుతుందో అనుభవంగల మీకు బాగానే తెలుసు. నేను చెప్పనక్కర్లేదు. ఐతే ఒక్క సలహా మాత్రం యిస్తాను. ఏమంటే మీ ఆయనతో మీరు పోట్లాడుతున్న సమయంలో పొరపాటున కూడా 'చచ్చిపోతాను' అని అనకండి. 'నేను చచ్చిపోతాన్రో మొర్రో!' అని మొత్తుకునేవాడిమీద ఎవరికీ సానుభూతి ఉండదు. ఎందుకంటే 'చచ్చేవాళ్లెప్పుడూ చెప్పి చావర'నే దృఢమైన అభిప్రాయం చాలామందికుంటుంది. అలాగే చస్తానన్న వాళ్లు ఎన్నడూ చావరన్న విషయంకూడా నూటికి నూరుపాళ్లు నిజం అంటారు.

కాబట్టి 'చస్తాను' అని ఎవరైనా కోపావేశంలోగాని, దుఃఖంలోగాని అంటే వాళ్లను చులకనగా చూస్తారు. అందునా అలాగనే భార్యయెడల ఏ మగాడూ సానుభూతి చూపడు కాబట్టి పొరపాటునకూడా మీరు పోట్లాడే సమయంలో ఆ పొరపాటును చెయ్యకండేం ?

(పైవారం: భర్తచేత వంట చేయించడం ఎలా?)

ప్రశ్నావళి ?

కె. రామలక్ష్మి

ఎస్. వి. ఆర్, కోరాపుట్

మానవుడు పొగడ్తలకి లొంగిపోతా డెందుకండీ ?

దేవుడే లొంగగా లేంది మానవుడో లెక్కా మిత్రమా?

వి. జి. టి. వి, ఎల్, తుని

కొంతమంది తమతప్పులను తెలుసుకో కుండా ఇతరుల తప్పులను ఎంచుతా రెందుకు?... ఇంగ్లీషులో పేరురాస్తే వేయరని తెలుగులో రాస్తున్నాము

తమ తప్పులు కప్పుకోవడం, ఎదుటి తప్పుల వెలితీయడం మానవనైజం. కార్డుపై చిరునామా తెలుగ లోనే వ్రాయాలని కాదు సంపాదకుల ఉద్దేశ్యం. ప్రశ్నల్లో, ఉత్తరాలలో ఆంగ్ల లిపి వాడితే వాటిని తిరగరాయవలసిన అవసరం వస్తుంది— అచ్చువని ప్రారంభించడానికి ముందు. పని సౌలభ్యం కోసం అలా మేటరులో ఆంగ్ల లిపి వాడ కూడదని కోరుతారు. అంతే.

ఎ. వి ఆర్, మెలుపాక

మీా జన్మనక్షత్రం చెప్పండి. జాతకము చెప్తాను.

నా జాతకం మీారు చెప్పేదేముంది స్వామీా, తెలుస్తూనే ఉంది...

శతభిషం విజయనగరం

ఏమండీ కె రా గారూ, భార్య భర్తని మీరు అని పిలుస్తుంది. గాని భర్త భార్యని 'మీరు' అని పిలవడం వినలేదు. అందు క్కారణం ఏమిటంటారు! లోకానికి భయ పడంటారా. లేక హిందూ సాంప్రదాయం యింతేనంటారా!

భార్యాభర్తలు ఒకరినొకరెలా పిల్చుకుంటారన్నది పూర్తిగా వ్యక్తిగత విషయం. 'మీారూ' అంటూ 'మీా ముఖం యీాడ్చ' అన్నట్టు ధ్వనించే వారూ ఉంటారు! 'నువ్వు' అంటూనే భర్తపై గౌర వాన్ని ప్రేమని అన్నిటిని ఆ పిలుపులో ధ్వనింప చేసే భార్యలూ ఉంటారు. అంచేత సున్నితమైన భార్యాభర్తల సంబంధ బాంధవ్యాలలో యీా 'మీరు — నువ్వు' శబ్ద చర్చ శుద్ధ దండుగ. ముస్లిములూ, క్షత్రియులూ భార్యలని 'మీారే' అంటారు! గమనించ లేదా?

ఎస్. ఎస్. కె పి. ఆర్, చిట్వేలి

అక్కయ్యా పావన దానికి పరీక్ష లెందుకు?

మతి భ్రమించినవారికి దక్కిరదారి 'పెళ్ళి' అనా పి ఉద్దేశ్యం అమ్మాయీా ?

అభ్యుదయ సాహిత్యోద్యమంలో కవ యిత్రులున్నారా?

[illegible] ఉన్నారనే అనుకుంటున్నాను పి. విజయ లక్ష్మి కవిత చూస్తే [illegible] మగాళ్ళే!

కె ఆర్, మద్రాసు

ఇటీవల ఒక పాఠకుడు చింతాకుపొడిని గురించి అడిగితే మీరిచ్చిన జవాబు చూశాను. నువ్వులతోనే కాక వేరుసెనగ పప్పుతోకూడా పొడి తయారు చెయ్యవచ్చు. చింతాకుకాడలు లేకుండా ఏరి, పొడి బాణలిలో వేయించాలి. ఎక్కువగావేగితే మాడి పోతుంది. లేతవేపు చాలు. తగినన్ని ఎండు మిరపకాయలుకూడా వేయించు కోవాలి. ఈ వేయించిన చింతాకు, మిరపకాయలు; వేయించి పొట్టుతీసిన వేరుసెనగ గింజలు. తగినంత ఉప్పువేసి మెత్తగా దంచుకోవాలి. ఇష్టమైనవాళ్ళు వెల్లుల్లికూడా వేసుకో వచ్చును కమ్మని వాసనలు వెదజల్లుతూ అన్నంలోకి, దోసె, ఇడ్లీ వగైరాలలోకి ఇది చాలా రుచిగా ఉంటుంది.

థ్యాంక్స్ రాజ్యలక్ష్మి గారూ, మీారన్నట్టు చాలా రుచిగానే ఉంది—ఈ పొడి.

కె. ఎస్. ఎమ్, కోడవలం

ఆత్మకు చావున్నదా ?

మనిషికే చావు రాకుండా చూడాలని ప్రయ త్నాలు చేస్తున్నారు ప్రస్తుతం. ఇంకా ఆత్మ సంగతి అంతగా పట్టించుకోడంలేదు శాస్త్రవేత్తలు. ఒక మహానుభావుడు తన ఆత్మశాంతి కోసమో ఏమో తన ఆస్తినంతా 'ఆత్మకు చావులేదన్న విధానానికే' అంటూ దాన వదిలాడట. కోర్టులో ఉందా ఆస్తి యిప్పుడు. చాలామంది నిరూపిస్తా మంటూ ముందు కొస్తూనే ఉన్నారని అమెరికా వార్త.

వి. ఎస్, వరంగల్లు

మీకు కోడలువస్తే మీరూ కోడంట్రికం పెడతారా ? లేక కోడలిని కూతురిలాగా చూసుకుంటారా ?

అబ్బే ఆనవాయితి తప్పించడం నా కిష్టంలేదు చదువుకున్న అత్తగార్నవుతాను కనుక 'వాతలు వేస్తున్నది రామలక్ష్మి' అని ఎనౌన్సు చేసి మరీ వేస్తాను!.. రానివ్వండా కొడలు పిల్లని..

సి హెచ్. ఎల్. ఆర్, భువనేశ్వర్

ఇండియాలో సోమరిపోతులు బిక్ష గాళ్ళు ఎక్కువ అయిపోతున్నారు. ప్రభు త్వం వారిపై ఎంతవరకు చర్య తీసు కొంటుంది ?

సరిసరి. ప్రభుత్వం సోమరి పోతులని పోషిస్తూంది. రెడ్ టేపుకి అర్థం పోయిందని! ఇక భిక్షాటన మన జన్మహక్కు కాదా! నిషేధిస్తే.. రిట్ వడేస్తారు.

ఎడ్యుకేషన్, సినిమాలు ఆడవాళ్లను తప్పుడుదారిలో నడిపించేస్తున్నాయి. ఎంత వరకు నిజం ?

పోనీ ఆడాళ్ళకి చదువు చెప్పించొద్దు. సిని మాలు చూపించొద్దు. మొట్టు ప్రవంచాన్నే చేద్దాం?.. డోన్ట్ బి సిల్లీ!

ఎస్. ఎమ్ జి, పోరుమామిళ్ల

ఏమండీ, నేను రచయితను కావాలని కోరుకొంటున్నాను. నాలో మొదలిన ఊహ లను రూప కల్పనలుచేసి కథను పాత్రల స్వభావాన్ని ఆ కథకుతగిన సన్నివేశాలని నా మనస్సులో ఊహించుకుంటాను. కాని పెన్ పెట్టి పేపరుమీద రచించలేను. కారణం ఏమిటంటారు ?

కారణం ఏమైనా.. పోనీ ఏవరికేనా చెప్పేరాయిం చుకొండి.. చివర సంతకం పెట్టి పంపించేయొచ్చు!

కె. జి. ఆర్, మిచ్ కుంట

రామలక్ష్మిగారూ దేశంలో విప్లవ్వాద్యు లనేవా రెవరైనా ఉన్నారా ?


[illegible] ఉన్నారు [illegible], అదే ఆశ్చర్యంగా ఉంది.

పి. జి. ఎల్, చుండూరు

అక్కయ్యా స్త్రీలు ఆర్మీ లో చేర డానికి అవకాశా లున్నాయా ? ఉంటే ఏం అర్హతలు కావాలి ? ఎలా చేరాలి ? తెలియచేస్తారా ?

ఆర్మీలో ఎలాంటి అవకాశాలుంటాయో పూర్తి వివరాలు తెలియవు గాని ఏ ఏరియా రిక్రూటింగ్ ఆఫీసరుకైనా వ్రాస్తే మీారు కోరిన వివరాలని తెలియవచ్చును.

●



ఒక్క వారంలో నా ముఖం ఎంతో స్వచ్ఛంగా, మృదువుగా అందంగా అయింది

పాండ్స్ 7-రోజుల చారుచర్య

అమోఘంగా మార్చింది నా ఛాయను

వాడిపోయి కాంతిహీనంగావుండే నా ముఖాన్ని చూసుకొని నాకే విసువుపుట్టింది ఎన్ని ప్రయత్నాలు చేసినా లాభంలేదనిపించింది-సునిల్ నాకిచ్చే విందుకు 8 రోజులే గడువు నిరాశచేసుకున్నాను! ఇంతలో పాండ్స్ 7 రోజుల చారుచర్య ఎంత అమోఘంగా పనిచేసిందో అనిసునిత చెపతూవచ్చేవిషయం అకస్మాత్తుగా జ్ఞాపకంవచ్చింది— ఒకసారి వాడిచూద్దామని నిశ్చయించుకున్నాను

చారుచర్య-దాని ప్రత్యేకత

ఒక్క వారంరోజులపాటు, ప్రతీరోజూ రాత్రిపూట నా ముఖానికి పాండ్స్ కోల్డ్‌క్రీమ్ రెండేసిసార్లు పట్టించాను, మొదటిసారి ముఖంమీద చేరిన దుమ్ము మేక్-అప్‌ను తొలగించడానికి పట్టించాను

రెండవసారి పట్టించడంలోనే ఉంది సౌందర్య రహస్యము

నా ముఖానికి రెండవసారి క్రీము పట్టించాను—ఇదే సౌందర్యానికి కిటుకు! క్రీము చర్మములోకి లోతుగా ప్రవేశించి సబ్బు నీరు శుభ్రపరచలేని మరుగుపడివున్న మురికిని తొలిగిస్తుంది నా ముఖంలాగే నీదీ అతి సుకుమారంగా మృదువుగా జీవకళ ఉట్టిపడుతూవుంటుంది!

నిజంగా ఆనాటి ప్రత్యేకవిందు దిగ్విజయమే నా ముఖం అంతకళగా అందంగా ఎప్పుడూ చూడలేదని సునిల్ అంది! నాటినుంచి ప్రతీరోజూ రాత్రిపూట పాండ్స్ కోల్డ్‌క్రీమ్ రెండుసార్లు రాసుకోటం అభ్యాసం చేసుకున్నాను ఈ రాత్రే మొదలుపెట్టండి పాండ్స్ 7-రోజుల చారుచర్య మీ ముఖం కూడా మృదువుగా అందంగా అవుతుంది!





పాండ్స్ కోల్డ్‌క్రీమ్ -ప్రపంచంలో బాగా అమ్ముడుపోతూన్న చర్మాన్ని శుభ్రపరచే క్రీమ్

P-4958

చీసబ్రో-పాంఢ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమిత దాధ్యతలతో యు.ఎస్ ఎలో స్థాపితము)

స్వీట్ సిక్స్‌టీన్

మల్లాది వెంకటకృష్ణమూర్తి



'స్వీట్ సిక్స్‌టీన్ సార్' రైల్వే వీక్‌కాబోలు టూ టయర్ కండక్టరు అతి మర్యాదగా చెప్పాడు

అర్ధరాత్రి. నిద్ర ముంచుకొస్తోంది. చలి బాధ పెడుతోంది. ఇలాటి పరిస్థితుల్లో కిరీటికి విట్టు నచ్చలేదు.

'మీ మొహం లాగుందండీ విట్టు' అనాలనిపించింది. కాని అన్లేకపోయాడు.

కిరీటి మర్యాదకోసం నవ్వు తెచ్చుకున్నాడు. అది నవ్వో లేక ఏడుపుకు నాందో అర్థం చేసుకోవడం కష్టం.

'స్వీటో. హాటో .ఏదో ఒకటి సీటిచ్చారు. థాంక్స్' అన్నాడు కిరీటి బిజినెస్‌లైక్‌గా పదహారోనంబరు సీటుకోసం వెదకడం ప్రారంభించాడు. పెట్టంతా చిందర వందరగా వుంది, రావణాసురిడి పడగ్గదిలా. కొద్ది రోజుల్కితమే చదివిన సుందరాకాండ గుర్తు కొచ్చింది కిరీటికి

హనుమంతుడు రావణుని పడకగదిలో ప్రవేశించి ఆ దృశ్యాన్నిలా వర్ణించాడు.

'కొందరు వుత్తమాంగనలు పెట్టుకున్న ముత్యాలహారాలు చంద్ర కిరణాల వలె తేజరిల్లుతూ వారి స్థనాలమధ్య హంసలు పడుకున్నట్లుగా వుంది. కొందరి హేమసూత్రాలు వారి స్థనాలమధ్య చక్రవాకపక్షులవలె వున్నవి. అట్లా పడుకుని వున్న ఆ స్త్రీల జఘనాలు పెద్ద పెద్ద పెద్ద యిసుక తిన్నెలవలెనూ, వారి దేహ కాంతులు గట్లవలెనూ, వారు శోభాయమానమైన నదులవలెనూ కనిపించారు. కొందరు స్త్రీలు తమకు దగ్గరలోవున్న వారి రొమ్ములమీద తలపెట్టుకొని నిద్దిస్తున్నారు. అక్కడ నిద్రపోతున్న స్త్రీలు పెట్టుకున్న ఆభరణాలు కానీ, వారు వేసుకున్న పూలదండలు కానీ, వారు కట్టుకున్న చీరలుగానీ అన్నిటికీ మించి వారి అవయవాలుగానీ 'యివి వీరివి' అని నిర్ణయించడము అశక్యము'

ఇంత శృంగారం చూసి కూడా హనుమంతుడు బ్రహ్మచర్యం ఎలా నిలబెట్టుకో గలిగాడా అని కిరీటి అనుమానం.

మొత్తంమీద పదహారో నెంబరు సీటు దొరికింది కిరీటికి. చేతిసంచి మెల్లగా క్రిందబెట్టి కూర్చునేలోగా కిరీటికి వొళ్లు మండింది. తనప్రక్క మూడు సీట్లనూ సొంతం చేసుకుని ఒక వ్యక్తి

హాయిగా నిద్రపోతున్నాడు. పడుకుంటే పడుకున్నాడు 'ఆ దర్జా ఏమిటి? బోడి దర్జా' అనుకున్నాడు కిరీటి. లేపి సున్నితంగా 'ఏంబాబూ! ఈ రైలు మీతాత వేయించాడా?' అందామనుకున్నాడు. ఒకవేళ తెలుగువాడు కాకపోతే?

'ఈజ్ దిస్ యువర్ గ్రాండ్‌ఫాదర్స్ డబ్బ' అనొచ్చు కిరీటి యింగ్లీషులో కొంచెం పూర్‌లెండి

ముసుగుతన్ని నిద్రిస్తున్న వ్యక్తి బద్ధకంగా వొళ్ళు విరుచుకుని మూల్గడం వినిపించింది.

కిరీటి క్షణంసేపు వస్మాయించి విన్నాడు

పురుష కంఠంలా లేదు కోకిల స్వరంలా, మృదువుగా, మధురంగా వినిపించింది. ముసుగులోనుంచి చెయ్యి కొద్దిగా బైట పడింది తమలపాకులాటి చేతికి — ఒకే ఒక్క బంగారుగాజు — నాజూగ్గా వుంది

'అర్జునా! ఫల్గుణా! కిరీటీ' అనుకున్నాడు కిరీటి.

'ఇంకొంచెం వుంటే అఘాయిత్యం చేద్దునే? జబ్బపట్టుకుని కూర్చోపెట్టి వుందును' అనుకున్నాడు.

'ఇప్పుడేమిటి కర్తవ్యం? కూర్చోవడమే?' కిరీటి ఆలోచనలో పడ్డాడు. ముక్కూ, ముఖం తెలీని పూబోడి ప్రక్కన అర్ధరాత్రి సమయంలో — రైల్లోనే అనుకో — అందులో నిద్ర ముంచుకొస్తున్న సమయంలో ఏమంత శ్రేయస్కరం?'

'టుబీ — ఆర్ నాట్ టుబీ' హేమ్లెట్ డైలమాలో పడ్డాడు కిరీటి.

అసలు పదహారో నెంబరు కిరీటికెప్పుడూ అశుభమే.

కిరీటి ప్రణయంలో మొట్టమొదటి అనుభవం పదహారోయేట జరిగింది

'సక్కూ! వందరూపాయల చెక్కూ' అన్నాడు. సక్కుబాయి సన్నగా వెళ్ళి హెడ్మాష్టరుకి రిపోర్టివ్వడం.. నానా రభసా జరగడం — క్షమాపణ చెప్పకోడం. కిరీటికి గుర్తొచ్చినవి. ఆసర్వ్‌లో కిరీటి నంబరు పదహారు అందుకే పరీక్ష చెట్టెక్కిందని కిరీటి నమ్మకం. ఇలా చెప్పుకుపోతే లెక్కలేనన్ని ఏకరువు పెట్టగలడు కిరీటి.

అందుకే పదహారోనెంబరంటే చచ్చే భయం కిరీటికి

'అలా నిలబడిపోయారేం సార్?' కండక్టరు నవ్వుతూ పలుకరించడంతో కిరీటి డైలమానుండి బైటపడ్డాడు.

'అలా అర్థం పర్థం లేకండా అలా నవ్వుతాడేమిటి ముండావాడు' కిరీటి మనసులో అనుకున్నాడు.

'వన్‌మే స్మయిల్ అండ్ స్మయిల్ అండ్‌బియె విలన్' హామ్లెట్ మాటలు గుర్తుకొచ్చినవి.

'రైల్లో మొగమోటపడితే లాభంలేదు సుమండీ?' కండక్టరు హెచ్చరించాడు. ఆ హెచ్చరింపు కిరీటికి ఎత్తిపొడుపులా వుంది.

'అలా దేభ్యంలా నిలబడి పొయ్యావేమయ్యా? కూచోక?' అనలేక మర్యాదగా పైమాటలు వడ్డించినట్లుంది కిరీటికి.

కిరీటి పదహారోనంబరు సీట్లో కొంచెం హొత్తిగిలి కూర్చున్నాడు. స్వతహాగా కిరీటి. మొహమోటస్తుడు.

'ఇంకానయం' అనుకున్నాడు కిరీటి ఆవిడ తనవైపు తలపెట్టుకుని పడుకుంది. కాళ్ళు తనవైపునున్నా చచ్చినట్లు తను కూర్చోవలసిందే నిద్రమత్తులో ఆవిడ సాచి తన్నినా భరించి వూరుకోవలసిందే ప్రస్తుతానికి ఆ ప్రమాదం తప్పినందుకు కిరీటి కొంచెం సంతోషించాడు

చీకట్లను చీల్చుకుంటూ రైలు దూసుకుపోతోంది. కిరీటికి నిద్రమత్తు వొదిలిపోయింది. కిరీటి ఆలోచన ప్రేమ వ్యవహారాల్లోకి మళ్ళింది.

'ప్రేమ వ్యవహారాల్లో కిరీటి వొట్టి వాజెమ్మ' ఇది మిత్రబృందం ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం. అలాగని వూరుకోరు

'బెండకాయలు ముదరకూడదు
బ్రహ్మచారులు ముదరకూడదు;
ఒంటరితనం అడవిలోపల
యవ్వనం వెన్నెలలా వేష్టుకాకూడదు.'

అరుద్రపద్యం బిగ్గరగా కిరీటికి వినిపించేలా పాడతారు. ప్రతి అంట్ల వెధవకీ తన గొడవే. ప్రతివాడికీ తమ లోకువే! తనకు ముప్ఫైయేళ్ళు దాటి వుండొచ్చు. వేరే కారణాలవల్ల ఇంతవరకూ కళ్యాణ సుధియ తొంగిచూడక పోవచ్చు. అంత మాత్రాన యింత దద్దమ్మను చెయ్యడం కిరీటికి గొప్ప అవమానంగా వుంటోంది. ఒక్కొక్కప్పుడు తల తీసేసినట్లుంటుంది. తలను నేలకేసి బాదుకోవాలనిపిస్తుంటుంది వీళ్ళందర్నీ సాదరంగా భోజనానికి పిలిచి సాచి లెంపకాయ కొట్టాలనిపిస్తుంది. అప్పుడప్పుడూ కిరీటి తర్కిస్తుంటాడు

'అవును! పెళ్ళికాకపోతే పోయె. కనీసం తానొక్క లౌవఫెయిర్‌కీ నోచుకోలేదా? ఖర్మం కాకపోతే!' వాపోతుంటాడు.

'హైస్కూల్లో, కాలేజిలో తరువాత జీవితంలో ఒక్క ఆడదీ తనకు తటస్థపడలేదు. సినిమాల్లో చూపించే ప్రేమ సీన్లు, కథల్లో రకరకాల రాతలూ అంతా వొట్టిది. ప్రేమించడమంటే మజాకా కాదు.' అని వుసూరుమంటాడు.

'ఏరీ? ఆడవాళ్ళు? ఒక్కరూ కనిపించరే?' అని విసుక్కుంటాడు.

బిట్రగుంట దాటిపోయింది. పెట్టెలో అంతా హాయిగా నిద్రపోతున్నారు. అక్కడక్కడా బ్రహ్మాండమయిన గురకలు వినిపిస్తున్నవి

'అదృష్టవంతులు' అనుకున్నాడు కిరీటి

'వాళ్లెవరో టిక్కెట్టు లేనివాళ్ళయినా అయుండాలి లేకుంటే అందినకాడికి అప్పుచేసి అయివేపెట్టిన వాళ్ళయినా అయుండాలి'

తీర్మానించాడు కిరీటి

కిరీటి ప్రతి విషయాన్నీ పరిశీలనగా చూస్తాడు.

ప్రక్కన (ప్రక్కసీట్లలో) పడుకున్న లలనామణిని చూడాలనిపించింది కిరీటికి. లైటు మసగ్గా వుంది. ముఖం సరిగ్గా కనిపించడం లేదు. మొత్తానికి నాజూగ్గా, అందమైన అమ్మాయిని వూహించుకున్నాడు.

పడుకున్న పడుచు 'ఊ' అంటూ దీర్ఘంగా మూలిగి ముసుగుదీసుకు పడుకుంది.

'ఏ బాధలో మూల్గిందో చెప్మా' అనుకున్నాడు కిరీటి

'ఏడుపుకీ, నవ్వుకూ, మూల్గుకూ భాషేమిటి నా బొంద. భగవంతుడి భాష' సర్ది చెప్పుకున్నాడు.

ఆ సుందరి సైకాలజీ ఎనలైజ్ చేయ

డాని కువి క్రమించాడు. ఈ మధ్య సైన్సు ప్రతికొకటి చదివాడు కిరీటి. నిర్దిస్తున్న తీరునిబట్టి మనిషి మనస్తత్వం చెప్పడం.

ఆమె అతి సుకుమారంగా ముడుచుకుని పడుకుంది. కాబట్టి ఆత్మవిశ్వాసం లేని మనిషయి వుండాలి. మనిషి పుట్టకముందు తల్లిగర్భంలో యిలాగే ముడుచుకుని వుంటాడు. అంటే చీకూ చింతా లేకుండా, బరువు బాధ్యతలు లేకుండా, హాయిగా, పసిపాపలా వుండాలనుకునే తత్వం. ఇలాటి వ్యక్తికి బలమైన—అంటే కాయ బలంకాదు—వ్యక్తిత్వబలంకల లైఫ్ పార్ట్నర్ కావాలి. ఈ వ్యక్తి ఎప్పుడూ నాయకుణ్ణి అనుసరిస్తుండేగాని నాయకత్వం వహించదు.'

కిరీటికి ఆ యువతిపైన విపరీతమైన జాలి పుట్టుకొచ్చింది. జాలే క్షణంలో గౌరవంగా మారింది.

'అసలు పెళ్ళయే యోగమే వుంటే యిలాటి లక్షణాలున్న పడచుతోనే కావాలి!' అనుకున్నాడు కిరీటి. ఇంతగా లతలా పెనవేసుకుపోయే భార్యను పొందిన భర్త అదృష్టం దేనితో కొలవడం?

ఆసలీమధ్య కార్టూనిస్టుల కొక అంటురోగం పట్టుకుంది. ఎంతసేపూ మొగుణ్ణి ఒక్క వాజెమ్మలా చిత్రించే బొమ్మలూ, భర్తతో వంట చేయించే చిత్రాలూ — యిలాటివి. ఈ ధోరణి ఇంగ్లీషు పత్రికల్నుండి మనకు సంక్రమించింది. ఇంగ్లీషువాళ్ళలో హెన్ పెక్డు హస్బెండ్స్ ఎక్కువని ఎక్కడో చదివాడు కిరీటి అందుకని వాళ్ళ కార్టూన్లలో ఆ ధోరణెక్కువ. మన వాళ్ళు వాటిని కాపీ కొడుతున్నారు.

అలాటి కార్టూన్లు చూసినప్పుడల్లా కిరీటి వొళ్ళు మండుతుంది. ఈ అన్యాయపు ధోరణికి కిరీటి అడపాదడపా సంపాదకులకు ఘాటుగా వుత్తరాలు వ్రాయడం కూడా కద్దు.

రైలు రొద పెట్టుకుంటూ పోతోంది. చక్రాలు లయ తప్పకుండా ధ్వని చేస్తున్నవి.

అతివచెయ్యి కిరీటికి ఆరంగుళం దూరానికి జరిగింది.

కిరీటి జాగ్రత్తగా పరిశీలించి చూశాడు.

'అది బఫర్ జోన్... కాదు నోమాన్స్ లాండ్' అనుకున్నాడు కిరీటి.

'అతిక్రమణలు ప్రమాదానికి దారి తీయొచ్చు. అందుకె వుభయుల మధ్యా వొప్పందం కుదరాలి. కాని ఆవిడది ఏక పక్ష నిర్ణయం. చైనా వాడిలాగా 'లైన్ ఆఫ్ యాక్చుయల్ కంట్రోల్' అంటూ మన భూభాగంమీద విరుచుకు పడితే ?'

'ఛ...ఛ...' అనుకున్నాడు కిరీటి. ఈ అమ్మాయిని చైనావాడితో పోల్చడం అన్యాయం అనిపించింది. అసలు చైనాలో యిలాటి అమ్మాయిలుంటారా? ఇదివరల్లో వుండేవారుట. కాని మావో ప్రభుత్వంలో అమ్మాయిలుకూడా అబ్బాయిల్లాగే వుంటారుట.

అనుకున్నంతా అయింది. చైనా దురాక్రమణ జరిపింది.

ఆమెచెయ్యి కిరీటి తొడమీద విసురుగా పడింది

'పోనీ పొరపాటున పడిందండీ! తీసెయ్యెచ్చుగా ?' అనుకున్నాడు కిరీటి.


'అబ్బ! ఎందుకు తీస్తుంది? స్వాతంత్ర్యం నా జన్మహక్కు అన్నట్లుగా ఖడేరావులాగ అలాగే వుండిపోతోందే? ఏవిటిగతి ?' కిరీటికి గొప్ప పరీక్షా సమయం అనిపించింది. ఎవరైనా చూస్తే? కిరీటి మెదడు బ్రహ్మాండమైన చురుగ్గా పనిచేసింది. జేబుగుడ్డ వొత్తు పెట్టుకుని (స్త్రీ శరీరం తాకకుండావుండే నిమిత్తం) మెల్లగా ఆమె చెయ్యితీసి ప్రక్కన వుంచాడు.

న్యూటన్ మూడవ సిద్ధాంతం గుర్తు చేస్తున్నట్లు రపీమని ఆమె చెయ్యి స్వస్థానం చేరుకుంది. కిరీటి శరీరం జలదరించింది. విద్యుత్తు ప్రవహిస్తున్నట్లుగా వుంది. ముచ్చెమటలు పోస్తున్నవి.

'ఏమిటి చెప్మా కర్తవ్యం ?' అనుకున్నాడు తియ్యటిబాధ సరం యింజక్షను లాగా కిరీటి దేహమంతా ప్రాకిపోయింది.

ఆ యువతి అతిగారాబంగా మూలిగి కిరీటి చెయ్యి పట్టుకుని తనవైపు లాక్కుంది. కిరీటి బుర్ర పనిచెయ్యడం మానేసింది. తల మరోవైపుకు త్రిప్పి భగవంతుడిమీద భారం వేశాడు. పాపం! కిరీటి మొహమాటస్తుడు.

చెయ్యి మెల్లగా ప్రయాణం చేసింది. చేసి...చేసి...ఆమె కప్పుకున్న రగ్గులో ప్రవేశించిందని కిరీటికి నిజంగా తెలి



యుడు. నిమ్నోన్నతాల్ని సర్వే చేస్తున్న సంగతి కిరీటికి తరువాత తెలిసింది.

ఎక్కడో గంధర్వలోకంలో విహరిస్తున్నట్లుగావుంది కిరీటికి

శరీరం గాలిలో తేలిపోతున్నట్లనిపించింది.

కాలం స్తంభించి పోయింది.

'ఏయ్ ? ఏయ్ ?' అంటూ ప్రైబెర్తు మీద పడుకున్న మరో యువతి ఒక్క దూకు దూకింది.

కిరీటి చటుక్కున్న చెయ్యి లాక్కున్నాడు

పడుకున్న యువతి వులిక్కిపడి లేచి కూర్చుంది

'ఏమిటే ఆ కంగారూ ?' బద్ధకంగా అంది ఇంగ్లీషులో.

'ఏమిటే ? అనడానికి ఇంగ్లీషులో ఏమంటారు' అని అడగొద్దు.

'వీడు...వీడు...రాస్కెల్...డర్టీస్వయిన్...' దూకినమ్మాయి వుద్రేకంతో చెప్పుతూ వాక్యం పూర్తి చెయ్యలేకపోయింది.

'ఏమిటి నీ ఆయాసం ?'

'నీ మీద చెయ్యివేశాడే'

'పోనిస్తూ నిద్ర మత్తులో ఏదో జరిగుంటుంది.'

కిరీటికి తెలివొచ్చింది,

'మహాతల్లి రక్షించావు. ఆపదనుండి కాపాడి నా పరువు దక్కించావు' కిరీటి మనసులో కృతజ్ఞత చెప్పుకున్నాడు.

'వెరీ సారీ మిస్టర్' క్షమాపణ చెప్పుకుంది కోకిల. కిరీటికిది రెండో షాక్. ఇంకా మొదటి షాక్నుండి పూర్తిగా కోలుకోనేలేదు.

'హబ్బె!...ఫరవాలేదు... ఫరవాలేదు...' అనేశాడు అచ్చ తెలుగులో. తరువాత తట్టింది 'నెవర్‌మైండ్' అనన్నా ఇంగ్లీషులో అనలేకపోయానే అని.

'అదేమిటే ? మధ్యన నువ్వు సారీ అంటావు. అఘాయిత్యం చేసింది వాడు. బుద్ధి చెప్పడంపోయి ఈ బెంబే లేమిటి?' దూకుడమ్మాయి దూకుడుగా

'ఇందులో అతని తప్పు పాలెంతో నేను నిర్ణయించలేను. నా వొంతు మాత్రం ఎక్కువే. మాంఛి భయంకరమైన కల్లో వున్నాను. సముద్రంలో ఎక్కడికో వెడు

స్వీట్ సిక్స్టీన్

తున్నాను. ఓడ పెనుతుఫానులో చిక్కుకుంది. వుయ్యాలలా వూగిపోతోంది. గట్టిగా యితని చెయ్యి పట్టుకున్నాను గాబోలు. ఎలా ఈ విధంగా జరిగిందో వివరించలేను' అంది. కిరీటి పూర్తిగా కుదుటపడ్డాడు.

'ఒరే కిరీటీ ?.. ఆడపిల్ల ... అంత చక్కగా, విశ్పష్టంగా జరిగిన పొరపాటు చెబుతోంటే నీవేమీ ఎరగనట్లు ఏమిటా వెధవ ముఖం. నువ్వేనూ ?' అని ఎవరో నిలదీస్తున్నట్లనిపించింది కిరీటికి. ధైర్యం తెచ్చుకున్నాడు.

'ఏదో లెండి! యిందులో నా పొరపాటు కూడా కొంత లేకపోలేదు' అన్నాడు కిరీటి తెగించి.

'నెవర్ మైండ్ మిష్టర్' అందా యువతి చిలిపిగా నవ్వుతూ.

ద్రూకుడమ్మాయి మాత్రం కిరీటివంక కొరకొరా చూస్తూనే వుంది.

కిరీటికి మాప్ స్టోరీ కటి గుర్తుకొచ్చింది. ఒకణ్ణో ఒక యువతి గాఢంగా ప్రేమిస్తుంది కారణాంతరాలవల్ల ప్రియుడు మరో దేశంలో కొన్నాళ్ళు గడపాల్సొచ్చింది. రోజూ ప్రియుడి దగ్గరనుండి వుత్తరం కోసం ఎదురు చూడటం అలవాటయింది. రానురాను ప్రియుడి వుత్తరంకన్నా పోస్ట్ మాన్ రాకకోసం ఎదురు చూడటం ఎక్కువయింది. చివరికి పోస్ట్‌మాన్‌ని పెళ్ళాడేసింది.

కిరీటి ఈ కథని తనకి అన్వయించుకున్నాడు. ఆమె కలలో తన చేతిని ఆదరాగా తీసుకుంది. జీవితంలో కూడా తీసుకుంటే?

విజయవాడ స్టేషన్లో బండి ఆగింది. కిరీటి దిగిపోవాలి. మనసు చివుక్కుమంది.

'మీరెందాకా వెడతారు ?' అడిగాడు ధైర్యంచేసి.

'కలకత్తా' అందామె నవ్వుతూ. తిరిగి ఆమే —

'మీరు దిగిపోతున్నారా ?' అడిగింది. నిరుత్సాహం కొట్టొచ్చినట్లుగా కనబడింది కిరీటికి

'తప్పదు!'

'ఛీర్ యూ!'

కిరీటి దిగులుగా దిగిపోయాడు ■

టూత్ పేస్టులు, టూత్ బ్రష్‌లు

పళ్ళు ఆరోగ్యంగా వుంచుకోడానికి తీసుకోవలసిన జాగ్రత్తలని గురించి మనం టూత్ పేస్టులు, టూత్ బ్రష్‌ల ఎడ్వర్టయిజుమెంట్లలో చదువుతో వుంటాం. వీటిలో ఎంత నిజం వుంది అని తెలుసుకోడం అవసరం.

పళ్ళు పాడవడానికి అనేక కారణాలుంటాయి కనక వాటిని సంరక్షించుకోవడానికి అనేకపద్ధతులు అవలంబించాలి.

పళ్ళు ఆరోగ్యంగావుండాలంటే ఆహారం విషయంలో జాగ్రత్తగా వుండాలి. పోషణ సరిగా లేకపోతే పళ్ళు బలహీనం అయిపోతాయి. ముఖ్యంగా మనం తినే ఆహారంలో కాల్షియం, ఫాస్ఫరసు తగుపాళ్ళలో వుండాలి.

మననోట్లో అనేక మిలియన్ల బాక్టీరియా వుంటాయి. ఇవి ఆసిడ్లని ఎక్కువగ ఉత్పత్తిచేస్తాయి. ఈ ఆసిడ్లు పళ్ళమీదవుండే పింగాణీ పొరను తినేస్తాయి. మనం ఎంత మంచి టూత్ బ్రష్‌లు వాడినా పళ్ళసందుల్లో ఇరుక్కుని వుండే బాక్టీరియాని పూర్తిగా తీసెయ్యలేం. అమ్మోనియా కలిపిన టూత్ పేస్టులు వాడితే, ఆసిడ్లవల్ల కలిగే దుష్ఫలితాన్ని కొంతవరకు తగ్గించవచ్చు. పంచదార ఎక్కువగా వాడడం పళ్ళకి మంచిది కాదు. పళ్ళమధ్య ఇరుక్కున్న చక్కెర, చక్కెరకలిసిన తినుబండారాలమీద బాక్టీరియా చర్యలవల్ల ఆసిడ్ల ఉత్పత్తి మరీ ఎక్కువవుతుంది.


మొక్కల ఆకుల్లోవుండే ఆకుపచ్చని క్లోరోఫిల్‌ని టూత్ పేస్టులలోను, సబ్బుల్లోను యిప్పుడు ఎక్కువగా కలుపుతున్నారు. క్లోరోఫిల్‌కి దుర్వాసనల్ని పోగొట్టే శక్తి కొంచెం వుంది. ఈ సంగతి మనవాళ్ళకి ఇదివరకే తెలుసు. ఎందుకంటే మామిడాకుతో పళ్ళుతోముకునే అలవాటు ఇప్పటికీ కొంతంమందికి వుంది.

మనం తాగే నీటిలో మిలియను వంతులకి ఒకవంతు ఫ్లోరిను వున్నట్లయితే మనపళ్ళు, పాడవకుండా, ఆరోగ్యంగా వుంటాయి. కాని సాధారణంగా మంచినీటిలో ఫ్లోరైడుపాలు యింతకన్నా చాలా తక్కువ. అందుకని కొన్నిచోట్ల నీటిలో ఫ్లోరైడు కలిపే ఆచారం వుంది. లేకపోతే చిన్నపిల్లల (3—10 సం. మధ్య వయస్సు) పళ్ళకి 2% సోడియం ఫ్లోరైడు ద్రావకం రాస్తే పళ్ళు గట్టిపడితాయి. ఇది దంతవైద్యుడిచేత చేయించుకోవాలి. ఇలా వరసగా నాలుగు వారాలపాటు చేయించాలి. కొన్ని టూత్ పేస్టులలో ఫ్లోరైడు ఉంటుంది. అవి వాడడం మంచిది.

టూత్ బ్రష్‌ల వాడకం గురించి చివరగా ఒకమాట. కొన్ని ఇళ్ళలో అందరి టూత్ బ్రష్‌లు కలిపి ఒకచోట పెట్టే అలవాటుంది. అది మంచిది కాదు. అలా చేయడంవల్ల, ఆ తడి బ్రష్‌లలోవుండే సూక్ష్మజీవులు తేలిగ్గా ఒక బ్రష్‌నుంచి యింకోదానిమీదకి వ్యాపించి, కొన్ని రకాల వ్యాధులకి దారితీయచ్చు. బ్రష్‌లు ఎడం, ఎడంగా వ్రేళ్ళాడతీయడం మంచిది. అలా చేస్తే అవి తొందరగా ఎండిపోయి, సూక్ష్మజీవులు తగ్గిపోతాయి.

ఎడ్వర్టయిజుమెంట్లలో చెప్పినవన్నీ అబద్ధాలనడానికి వీల్లేదు. కాని వాటిని సరిగ్గా అర్థంచేసుకుని, ఏది ఎక్కువ శ్రేష్ఠమయిందో నిర్ణయించుకోవాలి.

—డా॥ ఆర్. ఎల్. ఎన్. శాస్త్రి



వెలుగు నీడలు

యలమంచిలి ఝాన్సీలక్ష్మి

సీరియల్



జరిగిన కథ

రాజశేఖరంగారి ఒకే ఒక కూతురు అనుపమ ఆయన మిత్రుని కుమారుడైన మధుని ఆదుకుని తన యింట్లోనే ఆశ్రయం యిస్తారు. మధుమూర్తి అనుపమ అభిమానాన్ని పొందుతాడు. రాధా మాధవీయం నృత్యనాటికతో వారి అనుబంధం మరింత దృఢం అవుతుంది. విదేశాలనించి వచ్చిన అనుపమ బావ విజయకుమార్ వీరి అభిమానాన్ని సహించలేడు. మధుమూర్తి ఊరికి వెళ్ళిన అనుపమ అక్కడ మాధవిని చూసి అపార్థం చేసుకుంటుంది. జరిగింది వివరిస్తాడు మధు. విజయకుమార్ బారి నుండి అనుపమ శీలాన్ని రక్షిస్తాడు మధుమూర్తి. అనుపమ మధుల అనుబంధం విడదీయరానిదిగా రూపొందుతుంది. రాజశేఖరంగారు విజయకుమార్‌ని సమర్థించడం అనుపమకి బాధ కలిగిస్తుంది. కుమార్ మధుని అవమాన పరచాలని చూస్తుంటాడు. అనుపమకి కుమార్ మీది ద్వేషం అధికమవుతూ వుంటుంది. మతి చలించిన స్థితిలో ఉన్న మాధవి ఇంటినుంచి వెళ్ళిపోతుంది. మద్రాసు వెళ్ళిన మధుమూర్తిగురించి విజయకుమార్ చెప్పిన సంగతి విన్న అనుపమ ఊహలు తలక్రిందులవుతాయి.

12

ఉదయాన లేవగానే తండ్రి కూతురి ముఖం చూసి ఆమె రాత్రంతా ఏదో ఆలోచిస్తుందని గ్రహించారు. కానీ ఆ ఆలోచన మధుమూర్తిని గురించేనని ఆయనకు తట్టనేలేదు. అనుపమ మనస్సు ఆ యువకునిపై ఏ పరిస్థితుల్లోనూ నిలిచిపోదని ఆయన దృఢమైన విశ్వాసం. వాళ్ళిరువురిదీ స్నేహమేనని ఆయన విశాలమైన భావన.

అందుకే ఆందోళన నిండిన స్వరంతో అడిగారు—

'ఏమ్మా! రాత్రంతా నిద్ర పట్టనే లేదా?' అని

'ఏదో చదువుతూ చాలా ప్రొద్దుపోయే వరకు మేల్కొనే వున్నాను నాన్నా!' అన్నదామె యదార్థాన్ని చెప్పినా లాభంలేదని.

మధ్యాహ్నం భోజనానికి నాడు యింటికే వచ్చారాయన. తండ్రీ కూతుళ్ళిద్దరూ వడ్డించుకున్నారు

మజ్జిగ వంచుకుంటూ అన్నారు —

'నిజమేనటమ్మా! మన మధుమూర్తి వివాహం చేసికోబోతున్నాడట! మా ఆఫీసులో అతని స్నేహితుడొకడు చెప్పాడు. ఆ అమ్మాయి వాడా చక్కనిదట! పోనీలే పాపం! ఓ విధంగా సుఖపడలాడికనైనా?'

ఆయన చెప్పుకుపోతూనే వున్నారు

కానీ వింటూన్న వ్యక్తికావార్త కాలకూట విషంలా గొంతు దిగక తన్నుకుంటున్నదని ఆయనకు తెలియదు.

తింటూన్న అన్నంలో చేయి కడుక్కొని లేచి నిల్చుంది.

'అరే! ఇదేమిటమ్మా! అన్నంలో నీళ్ళు వంచేశావేమిటి?' అన్నారాయన తెల్లబోయి.

'ఎందుకో కళ్ళు తిరిగిపోతున్నాయి నాన్నా! అన్నం చేదుగా వుంది! కాసేపు పడుకోనివ్వండి నన్ను!' అంటూ తండ్రి వంకైనా చూడకుండా గబగబా తన గదిలోకి వెళ్ళిపోయింది.

ఈ ఆకస్మిక అస్వస్థత ఎలా వచ్చిందో ఆయన కర్థంగాక అలాగే కూర్చుండిపోయాడు.

తరువాత వెళ్ళి చూశాడు. అనుపమ బోర్లా పడుకునివుంది. కదలడం లేదు, మెదలడం లేదు.

'ఏమ్మా? డాక్టరికి ఫోను చేయనా? ఎలావుందిప్పుడు?' అన్నారాయన ఆతురతలో కుమార్తె తలపై చేయివేసి.

'ఎందుకు నాన్నా ఈమాత్రానికే! అదే తగ్గిపోతుంది' అన్నదామె ప్రక్కకైనా ఒత్తిగిలకుండా, మొహం పైకెత్తకుండా.

ఆయన ఫాన్ ఆన్ చేసి వెళ్ళిపోయారు. తిరిగి వో అరగంటకు ఫోన్ చేశారు. 'తగ్గిపోయింది! గాభరా పడకండి!' అన్నదామె.

యథార్థాన్ని కప్పిపుచ్చుతూ:

విజయ్ అబద్ధాల్ని సృష్టించాడేమో అనుకొన్నది మొదట. అందుకే సంశయాత్మకంగా వుండిపోయింది క్రితం రోజంతా.

కానీ తండ్రి నిజం తెలియనిదే యేనాడూ, యేమాటా చెప్పడు. అందుకే ఆ అనురాగమయి హృదయాన్నెవరో చీల్చివేస్తున్నట్లయిపోయింది.

అగ్నికి ఆజ్యం తోడన్నట్లు విజయకుమార్ మరో మాటల మూట మోసికొని వచ్చాడు.

ఆమె మనస్సు మరింత వ్యాకులపడసాగింది.

ఒక్కొక్కటే మూటలోంచి విప్పినట్లు విప్పుతున్నాడా డాక్టరు.

ఎవరినుద్దేశించి అంత శ్రద్ధగా చెబుతున్నాడో, ఆ హృదయానికెంత బాధ కలుగుతుందోగానీ, ఆమె మాత్రం విగ్రహంలా కూర్చుని వుంది.

'నిన్నంతా ఫోటో స్టూడియోల వెంట తిరిగారట వాళ్లిద్దరు—ఏం ఫోటోలని! చక్కని రంగుల్లో చూడముచ్చటగా వున్నారనుకో!'

మధుమూర్తికెంత కళాతృష్ణ వుందనుకోలేదింతవరకూ. శశిరేఖ, మంచి అందమైన అమ్మాయే! చూశానుగా నిన్న సాయంత్రం! కలివిడిగా వుండే మనస్తత్వం ఆమెది.

కంఠంకూడా కోమలంగానూ, శ్రావ్యంగానూ వుంటుంది. ఈ నెలలోనే చేసుకుంటారట!'

చీకటిలో ఆమె సజల నేత్రాలను చూడలేని ఆ కఠినుడు యింకా చెబుతూనే వున్నాడు ధారాళంగా.

ఎదుటినుంచి సందేహాలు రావడం లేదు. ప్రశ్నలు కురవడం లేదు. కానీ వింటున్నట్లు మాత్రం రూఢిగా తెలుస్తోంది. అందుకే అతడు హుషారుగా వర్ణిస్తున్నాడు.

ఎంతటి శిలావిగ్రహమైనా ఆ వర్ణనకు, ఆ విచిత్ర ప్రణయ గాధను విని పగిలిపోకుండా వుండదు.

మనస్సున మనస్సుగా మలచుకున్న వ్యక్తి క్షణంలోనే యుగాలనించి ప్రవహింపుతోన్న అనురాగాన్ని నేల గలిపి మరో మలుపు నల్లుకుంటున్నాడు. ఆ బాధ ఎంతటి అగ్నిగుండాన్ని ఎంత ఉజ్వలంగా మండింపజేస్తోందో ఆ అనురాగ పూర్ణ హృదయానికే తెలుసు.


రాజశేఖరంగారు వచ్చేవరకూ అతని కథనం పూర్తవనేలేదు. ఇద్దరూ కూర్చుని ముచ్చటలాడుకుంటున్నారనుకున్నారాయన. ఆశ్చర్యంతో, సంతోషంతో నిండిపోయిందాయన హృదయం.

'వీళ్లిద్దరూ కలకాలం యిలాగే ఆనందంగా వుండేట్లు ఆశీర్వదించు తండ్రీ!' అనుకున్నారాయన లోలోన భగవానునికి నమస్కృతు లర్పించుతూ.

రెండవనాడు మేనత్త వచ్చింది. అనుపమను చూసి నివ్వెరపోయింది.

'ఇదేమిటమ్మా?! అనుపమా! ఏమైనా సుస్తీ జేసిందా? ఏమిటి! ఇంతగా చిక్కిపోయావ్? మరి కళ్లల్లో వూపిరి వుందేమిటి?'

శుష్క మందహాసం చేస్తూ అన్నది అనుపమ -



'పరీక్షలు దగ్గర పడుతున్నాయి! అందుకే విశ్రాంతి దొరకటంలేదత్తయ్యా. చదవడం మూలాన నీరసంగా వుంది'

ఆమెరాక ఏ మాత్రమూ ఆనందాన్ని కలిగించలేదు సరిగదా, విసుగుదలనుకూడా తెచ్చిపెట్టింది.

ఎంత సేపూ 'విజయ్' గుణగణాల్నీ అతని దాతృత్వాన్నీ వేనోళ్లతో పొగడడమె పరిపాఠం దామెకు—

రాజశేఖరంగారు రాగానే లేచివెళ్లింది. అనుపమ వూపిరి పీల్చుకుంది. మేనత్త ఎందుకు వచ్చిందో, అంతసేపు ఎందుకు వుండి పోయిందో ఆమె ఆలోచించనేలేదు. తన గదిలోనే వుండిపోయింది.

తండ్రి పిలుపుకి లేవక తప్పలేదు —

'ఏంతల్లీ ? అత్తయ్య ఏమంటున్నదో విన్నావా ? బావకు సంబంధాలొస్తున్నాయట. కానీ నిన్నుతప్ప మరొకర్ని వివాహ మాడనని పట్టుబట్టి కూర్చున్నాడట. ఏం చెప్పమంటావ్ మరి ?' మృదువుగా అడిగ రాయన.

అనుపమ స్తంభించిపోయింది. ఎంత సేపటికీ వంచిన తల ఎత్తలేకపోయింది.

'చెప్పమ్మా ! నీ యిష్టాన్ని కాదన లేను గదా ?'

అప్పటికీ జవాబు కాస్తగదా కించిత్ శబ్దంకూడా వెలువడనేలేదు.

వెలుగునీడలు

'సిగ్గుపడుతోందన్నయ్యా ? అయినా మన అనుపమ నీమాట కాదంటుందా?' మేనత్త సమర్థించింది.

'ఏమోనమ్మా ? వాళ్ల అమ్మవుంటే యీ ముసలితండ్రికీ బాధ తప్పేది ! ఎంత కష్టపెడుతున్నాదో నా చిట్టితల్లి మనస్సు' అంటూ కూతురి తలపై చేతితో ఆప్యాయంగా నిమరసాగాడు.

'అరే! అనూ? ఏమైందమ్మా!' అనుపమ తండ్రి ఒడిలోకి వాలిపోయింది.

కదలికలేదెంతసేపటికీ. మేనత్త కంగారుపడుతూ లేచి వెళ్లి నీళ్లు తెచ్చి ముఖాన జల్లింది. అప్పటికీ చలనం లేదు.

రాజశేఖరంగారు ఆతురతతో, ఆందోళనతో డాక్టర్‌కి ఫోన్ చేశారు వెంటనే రమ్మని.

డాక్టరు వచ్చి నాడీ చూసి 'నీరసం తప్ప మరే వ్యాధీ లేదు. గాభరా పడకండి' అని ఓ యింజక్షనిచ్చి 'టానిక్' వ్రాసి యిచ్చి సెలవు దీసికొన్నాడు.

అరగంట కామె స్మృతిలోకి వచ్చింది. కనులు విప్పగానే ఆందోళన నింపుకుని చేతుల్లో ముఖం వుంచుకుని కూర్చున్నాడు తండ్రి.

అంతటి వ్యధలోనూ, తండ్రిని ఆ స్థితిలో చూడగానే అనుపమ మనస్సు నీరై పోయింది. కనులలో గిర్రున నీళ్లు తిరిగాయి.

'ఏమ్మా! ఎలావుందిపుడు ? ఆతురతగా మీదికి వంగి ప్రశ్నించారాయన.

'మీరు వూరికే భయపడకండి నాన్నా ! నీరసంగా వుంది ! అంతే ! అంతకన్నా మరేమీ లేదు అత్తయ్యేది ?'

'మాట్లాడకు ! వెళ్లిపోయిందిలే—బావ ఫోను చేశాడని!' అన్నా రాయన కొంత ధైర్యాన్ని తెచ్చుకొన్న స్వరంతో.

నాలుగయిదు రోజులవరకూ అనుపమ మనిషి గాలేకపోయింది. ఏం మాట్లాడబోయినా కనుల నిండుగా అశ్రుబిందువులు నిండుకొచ్చేవి. కంఠం వణికిపోయేది.

తల ఎత్తి మాట్లాడలేకపోతోంది.

కానీ ఆ కనులలో ఏదో నిశ్చలమైన భావమొకటి తళుక్కుమంటోంది.

ఆ కంఠస్వరం కోమలతను కోల్పోయి కఠినత్వాన్ని సంతరించుకుంది. ఆ కాఠిన్యతలో గంభీరత కలిసి వుండడంచేత ఓ విధమయిన స్థిరత్వం స్ఫుటంగా విన్పిస్తోందా స్వరాన.

ఆనాడు రాజశేఖరంగారు కుమార్తెను కదిలించారు

'నీ మనస్సును కష్టపెట్ట లేనమ్మా! కానీ ఇక యీ నీ నాన్నలో అంత ఓపిక లేదు ముసలివాడినై పోతున్నాను బాధ్యత తల్లి మోయలేక పోతున్నాను. వీటన్నిటికీ దూరంగా జరిగిపోవాలని వుందమ్మా ? బావ మనస్తత్వం మంచిదే.

నిన్ను ప్రేమించిన వాళ్లతో జీవితం ముడిపడితే ఆనందం లభిస్తుంది! చదువూ, సంస్కారం వున్నాయి. కాకపోతే, కొంచెం తొందరపాటూ, అసూయా వున్నాయి.

ఏ లోపమూలేని మనిషి వుండడు.


ఈ సాయంత్రమే వస్తానన్నాడు !'

అనుపమ పుస్తకంలోంచి తల ఎత్తకుండా వినసాగింది.

'మదుమూర్తి చూడు ! జీవితాన్ని ఓ మార్గాన నడుపుకుంటున్నాడు !'

'మీ యిష్టమే కానివ్వండి నాన్నా ! ఎవరిసంగతో మనకెందుకు ?' అన్నదామె కోపంగా మధుమూర్తి ప్రసక్తి రాగానే.

అంతలోనే మధుమూర్తీ, విజయ్




లిప్టన్ రూబీ డస్ట్ టీ
చక్కని రంగు, మంచి రుచి, కమ్మదనము వీటన్నిటితో నిండినది అతి త్వరలో తయారగును
మంచి టీని మెచ్చేవారికి లిప్టన్స్ రూబీ డస్ట్. పైగా రూబీ డస్ట్ ప్రతి పొట్లానికి ఎన్నో కప్పులు ఎక్కువ టీని ఇస్తుంది. బలమైన పానీయ లక్షణంగల టీ. ఘీక్కలి రుచి. హాయి గొల్పించే సువాసన. రూబీ డస్ట్ టీని త్రాగడం ఆహ్లాదకరం, ఎక్కువ పొదుపు కూడ యిచ్చును.
RUBY DUST
లిప్టన్స్ అంటే మంచి టీ
LIPTON
LRDC-1-TEL

కుమార్ లిరువురూ ఒకేసారి వచ్చారు.

అనుపమ కూర్చున్న చోటునుంచి లేవనే లేదు. కనీసం ఎవరు వచ్చారనికూడా కను లెత్తి చూడలేదు.

పుస్తకంలోకి వంగిపోయింది మరింతగా.

విజయ్‌కుమార్ చనువుగావచ్చి అనుపమ ప్రక్కనే సోఫాలో కూర్చున్నాడు. అనుపమ ఇదివరకటిలా 'విజయ్'ను చూడగానే ఆ సంతుష్టతతో లేచిపోలేదు.

'మాధు. బావా! ఈ యాక్వేషన్ కాస్త విడమరిచి చెప్పు! అర్థమవడం లేదు' అన్నది విజయ్‌కి యింకా దగ్గరగా జరిగి.

మధుమూర్తి చూస్తూండి పోయాడా దృశ్యాన్ని.

ఇదివరకటిలా అతడు రాగానే ఆనందంతో తనను తాను మరిచిపోలేదు సరిగదా, నిర్లక్ష్యంగా అతనివైపుకూడా చూడలేదామె.

అతడు ఆశ్చర్యంలోనుంచి తేరుకోక ముందే రాజశేఖరంగారు అన్నారు.

'అనుపమ వివాహం నిశ్చయమైంది! మధూ! మన విజయ్‌కుమార్‌తో!'

అతడు క్షణమాత్రం నివ్వెరపోయాడు. అనుపమ వంక చూశాడు. కానీ ఆ వైపు నుంచి ఏ కదలికా లేదు.

వాళ్ళిద్దరూ ఈ లోకాన్నే మరిచి పుస్తకంలోని విషయాన్ని చర్చించుకుంటున్నారు ఏకాగ్రతతో.

'మంచిదే. శుభవార్త చెప్పారు!' అన్నాడతడు ఎంతో సేపటికి.

'ముహూర్తాలింకా నిర్ణయించలేదోయ్! ఈ పెళ్ళి నీ అజమాయిషీలోనే జరిగిపోవాలని నా కోరిక. మా అనుపమకు మాష్టారివి గదా! నీ ఆశీస్సులతో ఆ శుభకార్యం జయప్రదంగా జరిగిపోవాలి!'

అతడు తన చేతులవంక చూస్తూ అన్నాడు—

'అలాగే! అప్పటికి నే నిక్కడ వుంటే తప్పక వస్తాను.'

'ఏం పనులున్నాయిని? ఏమైనా సరే— నువ్వా నాలుగు నాళ్ళు మా యింట్లో వుండి పోవాల్సిందేనోయ్! ముందు మా అనుపమ వూరుకోదుసుమా! నువ్వు రాకపోతే పెళ్ళి చేసుకోనంటుంది' అన్నారాయన మందహాసం చేస్తూ.

ముఖాన నవ్వు పులుముకున్నాడు మధుమూర్తి.

'మీ అభిమానానికి నా కృతజ్ఞతలు. అలాగే కానివ్వండి. వస్తాను! ఆఫీసు పని మిగిలిపోయిందండీ!' అంటూ లేచి నిల్చున్నాడు.

'మరి నీ పెళ్ళెప్పుడోయ్?' ప్రశ్నించారు రాజశేఖరంగారు.

'ఆ ప్రసక్తే లేదండీ యిక!' ముక్తసరిగా వుంది జవాబు.

'అరే! అదేమిటోయ్! ఈ నెలలోనే నువ్వుకూడా ఓ యింటివాడివి అవుతున్నావని విన్నానే!' ఆశ్చర్యం ప్రకటించారు.

'అబ్బే! లేదండీ! అంతా అబద్ధం!' అని వెంటనే సెలవు తీసికొని వెళ్ళిపోయాడతడు ఎవరివంకా చూడకుండా.

'పాపం — కుదరలేదేమో ఏ సంబంధమూ!' సానుభూతి ప్రకటించారాయన.

* * *

మధుమూర్తి నివ్వెరపోయాడు అనుపమను చూడగానే.

'శశీ! చాప తీసుకురా! అనుపమ వచ్చింది' అని కేక వేశాడు. వంటగదిలోనుంచి ఓ యిరవైయేళ్ళ యువతి చాపతో వచ్చింది.

'కూర్చో! అనుపమా? నాన్నగారు బాగున్నారా?'

ఆమె కూర్చోడానికి ప్రయత్నమే చేయలేదు.

'మీ ట్యూషన్ ఫీజు యివ్వనని ఎప్పుడైనా అన్నానా?' కోపం దూసుకు వచ్చింది.

'ముందు కూర్చో అనూ! తీరిగ్గా పోట్లాడవచ్చు! ఆ! ఏమన్నావ్? ఫీజు సంగతా? ఇవ్వలేదనిగానీ, ఇవ్వమనిగానీ ఎప్పుడడిగాను?' సౌమ్యంగా వుందతని స్వరం.

'ఎందరితోనో అనే బదులు నన్నడిగితే పోదూ! ఇవిగోండి!' అంటూ అయిదు వంద రూపాయిల నోట్లను మంచంమీద వుంచింది. చిన్నగా నవ్వాడు మధుమూర్తి ఆ నోట్లవంక చూస్తూ.

'మాష్టర్ని యింత మూర్ఖుడిగా భావించుతావని కలలోకూడ అనుకోలేదు అనుపమా! పోనివ్వు! నీమనస్సుకు తోచిందే న్యాయమనుకున్నావు, నిజమని నమ్మావు.'

'జీవితాలతో చెలగాటాలాడే వాళ్ళను నమ్మటం నాకు చేతగానిపని' కర్కశంగా వుందామె వ్యంగ్యోక్తి.

'నీ జీవితంతో నేనేమీ ఆటలాడుకోలేదు అనూ! లోతుగా ఆలోచించుకో మన్నాను' పరుషంగా చెప్పాడతడు.

ఏ మాత్రం ఉద్రేకమూ ధ్వనించలేదు.

'ఎందుకింకా ఆలోచించడం? నేను శశికళను గాదు? ఊబిలో దిగిపోడానికి' క్రోధస్వరంతో అన్నదామె.

'అయినా యిలా ఎందర్ని మోసంచేయ దల్చుకున్నారు?! ఇది మీవంటి సంస్కారస్వరూపులు చేయదగిన పనేనా? మా బావను విముఖుణ్ణి చేసి? మహా నిగర్వ సంపన్నులు!' వ్యంగ్యం స్ఫురింపించింది.

కించిత్తయినా క్రోధం ధ్వనించని కంఠస్వరంతో అన్నాడు.

'ఎవరిని ఎవరు మోసం చేసిందీ, చేయదలచుకున్నదీ కొన్నాళ్ళలో తేలిపోతుంది.'

అతని స్వరం గంభీరమైంది.

'నిజమే! మీ బావకు చదువూ, సంస్కారం, హోదా, చక్కని వుద్యోగం— అన్నీ వున్నాయి అతనితో నీ జీవితం సంతోషమయం అవుతుంది. మీ నాన్నగారి ఆశలన్నీ నెరవేరాయి.

అందుకే [illegible] హితంగా, ఎప్పుడూ దూరంగానే వుండిపోయాను. ఏ ఆధారమూ లేని శశికళకు నేను తోడుగా నిలిచిపోతానని మాట యిచ్చాను. తప్పక పెళ్ళిచేస్తాను కూడాను.

ఎవరినుంచీ ఏమీ ఆశించలేడు మధుమూర్తి.'

'నా మనస్సు నీదని మీరనలేరా ఎప్పుడూ?' వ్యథాభరితమైన స్వరం అతనిని కదిల్చివేసింది.

'ఇప్పటికే నీదే అది! నాటకం అని అరవకు దయచేసి— మనసులతో, మమతలతో గాలిమేడలు కట్టుకోవడం నాకిష్టం లేని పని. ఎవరెంత కోల్పోయినాగానీ మీ మాష్టారు మాత్రం మళ్ళీ మళ్ళీ ఆశ కూడా పెంచుకోనంతగా నష్టపోయారు.'

క్షణమాత్రం ఆగి కంఠాన్ని సవరించుకుని అన్నాడు తిరిగి—

'మీ జీవితాన నవ్వులు నిరంతరాలనే ప్రార్థిస్తున్నా! ఒక్కమాట అనుపమా! అనురాగాన ఆవేశం వుండకూడదు. అపోహలకు, అనుమానాలకూ దారితీస్తుంటుంది.'

అనుపమ ఆ పైన పెదవి కదపలేక పోయింది. ఎంతో కోల్పోయినా తిరిగి

శపించకుండా శుభాన్నాకాంక్షించుతూన్న ఆ మధుర హృదయానికి ఏమని నమస్కరించాలో తెలియకుండా పోయింది.

ఎవరు యీ గ్రంథాన్ని నడుపుతున్నారో అర్థమవ్వడం లేదుగానీ అతడు మాత్రం మహా సుగాత్రుడని స్పష్టమైపోయింది.

పరౌనంగా సెలవుదీసికొని వెళ్ళిపోయిందామె బారమైన మనస్సుతో. తానంతగా నిర్లక్ష్యం చేసినా, సాటి మనిషిముందు అవమానించినా రవ్వంతైనా ప్రతీకారేచ్ఛలేని ఆ మధుమూర్తిని తలచుకున్న కొలదీ ఆశ్చర్యం పెరిగిపోసాగింది.

ఆనాటి సాయంత్రాన నౌకరు ఓ కవరు తెచ్చి 'మధుమూర్తిగారు పంపించారంటమ్మ గోరూ!' అని అనుపమ చేతిలో వుంచి వెళ్ళాడు.

ఆమె హృదయాన ఆతురతా, కుతూహలమూ కెరటాలై పరుగులుపెట్ట సాగాయి.

జాబు విప్పగానే లయిదుపందల రూపాయల నోట్లు జారి ఒడిలో రాలాయి.

అనుపమ ఆగ్రహంతో విపశురాలైంది —అక్షరాలు ముత్యాల్లావున్నా చదవడానికి మనస్కరించలేదెంతసేపటికీ.

కానీ మనసున దాగిన అనురాగం తలవంచింది.

'స్నేహమయీ! అనుపమా!

సంబోధనకి ఆశ్చర్యపడతావని తెలుసు. కానీ మరోవిధంగా పిలుచుకోగల అదృష్టాన్ని కోల్పోయాడీ మధుమూర్తి.

స్నేహం తప్ప మరో బంధం లేదిక మన మధ్య.

బ్రతుకున ఆశల్ని నింపావు, అనురాగామృతాన్ని అందించావు. అందుకోలేక పోయాను నేనే! కానీ వంచనా చెయలేక పోయాను.

నీకు తగదీ మధుమూర్తి. నీ అనురాగాన్నందుకోడానికి అర్హత లేదీ మాష్టారికి.

నీ జీవితాన బంగారుకలల్ని సృజించే తాహతులేదు నాకు. అన్నివిధాలా యోగ్యుడు డాక్టర్ విజయ్‌కుమార్!

ఈర్ష్యతో, ద్వేషంతో అనడం లేదు. హేళన చేయడం లేదు. నిజాన్ని ఒప్పుకుంటున్నాను అంతే.

ఏనాడూ నీకు ఎదురై నీ కనులలోకి చూడలేనిక. నావలన అవగింజంతైనా అపకారం కలగదు. నాగుండెల్లో మంటలు మండుతున్నా నీ శుభాన్నే కోరుతున్నాను.

కొందరిచుట్టూరా సమస్యలు వలనల్లుతాయి—అదే జరిగింది నావిషయంలోనూ.

నీనుంచి నేనే నాడూ ఏమీ ఆశించలేదు, ఒక్క స్నేహం తప్ప.

అదీ సాధ్యంగాదిక.

మరో జీవితంలోనికి దీపంలా ప్రవేశించబోతున్నావు. ఆతని ఆశయాలకు, నీ ఆశయానందాలకు మనస్నేహం అడ్డురావచ్చు.

వివాహితయైన స్త్రీజీవితాన ఈ రకమైన స్నేహం నిలువలేదు.

ఈ డబ్బు పంపించినందుకు అన్యథా భావించకు. అంతటి విలువైన స్నేహాను రాగాల్ని యీ అర్థరహితమైన ప్రయోజనంకోసం పోగొట్టుకోలేను.

శరీకభగురించి నీకు విపులంగా చెబుదామనుకున్నాను. కానీ తగినంత వ్యవధి లేకుండా పోయింది. అంతలోనే ఓ నిర్ణయానికి వచ్చావు నువ్వు.

ఆ నిర్ణయం నీ జీవితాన వెలుగు రేఖల్ని ప్రసరింపజేయగలిగితేఅదేచాలునాకు.

నాగురించిమాత్రం అపోహ పడ్డావనే చెబుతున్నాను.

నువ్వు నాకు దూరమైపోయావని బాధపడినా, ప్రతీకారేచ్ఛమాత్రంరాదు. రానీయను.

కొన్ని జీవితాల్లో కాంతిరేఖలు ప్రసరించవు ఎన్నియుగాలకైనా. అది శాపమో మరి భగవంతుడికి కలిగిన ఆగ్రహమో! చెప్పలేం.

మధుర స్నేహాన్నందించావు. కానీ అందుకు ప్రతిగా నేనేమీ యివ్వలేక పోయాను. అదే నాబాధ.

ఏ మలుపున ఏ జీవితనౌక ఆనంద తీరాన్ని చేరుతుందో వూహించలేం. కానీ ఆ తీరం చేరేవరకూ ప్రయాణం కొనసాగించవలసిందే.

జీవితాన ఆశలు లేవు నాకు. కానీ కొందరికోసం ఓడిపోయినా మనిషిగా బ్రతకాలనుకుంటున్నాను.

నీభావి బంగారుమయం కావాలనే ఆశిస్తూ—

నవ్వులు పండాలి, వెలుగులు నిండాలని ఆశీర్వదిస్తూ—

దూరంగా తరలిపోతూన్న—

మధుమూర్తి.'


! ఆవేదన పెల్లుబికింది కంఠాన. క్రోధంతో వణికిపోయింది. ఆలోచనలు ప్రతిద్వంద్వుల్లా పోరాడసాగాయి.

ఒకవైపున అశ్రుకణాలు తళుక్కుమంటున్నాయి మరోవైపున ఆగ్రహం తారాజువ్వలా మండిపోతోంది.

'నిజమే! మాష్టారిక తనవారుగారు! మరోవ్యక్తితో స్థిరపడిపోయిందా నాజీవితం అపుడే!!? భగవాన్! వూహూ! ఆవూహే భరించలేను.

నాన్నగారితో చెప్పేస్తానిపుడే! నేనసలు వివాహమే చేసికోనని మాష్టారికి తప్ప మరొకరికి అంకితం కానీయ నీ అనురాగ దీపాన్ని! నాసర్వస్వం ఆయనే! నామనసున మధురానురాగమూర్తి! మాష్టారు! నా





సముద్రంలోను, సరస్సుల్లోను ఘోర విష సర్పాలున్నట్టు కథల్లో, గాథల్లో పురాణాల్లో విన్నాం. సముద్రంలోని సర్పాలు విషంలో భయంకరమైనవే అయితే పెద్దవి కావు. మహా అయితే రెండుమూడు అడుగుల పొడవు ఉంటాయి. తోక వెడల్పుగా తెడ్డులాగా ఉంటుంది. రూళ్లకర్రలా మామూలు పాములకు మల్లే ఉండదు. తెడ్డులాంటి ఈ తోక ఈదడానికి అనువుగా ఉంటుంది.

ఈ సర్పాలు ఈలు చేపల్లా ఉంటాయి, కాని మొప్పలు ఉండవు కాబట్టి, ఊపిరి పీల్చుడానికి ఉండీ ఉండీ పైకి రావలసిందే. అదృష్టం కొద్దీ వీటికోరలు పొట్టివి. పైగా పాము స్వతహాగా కుట్టడానికి అంత దుడుకుగా ముందుకు రాదు. దాన్ని మనం తొక్కడం (లోతు లేని సముద్ర నీటిలో) లాంటిది జరిగితే, గట్టిగా కరిచివేస్తుంది. విషం చాలా తీవ్రమయింది. నాగుపాము విషంలాగే మెదడు, దాని సంబంధమైన ఇతర భాగాలమీద పనిచేసి చావు తెచ్చిపెడుతుంది.

మంచినీటిలో ఉండే పాములు సాధారణంగా విష సర్పాలు కాదు. అలవాటు లేకపోయినా కొన్ని విష సర్పాలు నీటిలో అప్పుడప్పుడు ఉంటాయి. అంతో ఇంతో మంచి నీటిలోనే నివసించే 'మొకాసిన్' అనే సర్పం అమెరికాలో ఉంది. ఇది విషసర్పం. తెరిస్తే దీనినోటి లోపలి చర్మం తెల్లగా కనబడుతుంది. అందుకని 'దూదినోరు' పాము అంటారు వాళ్లు!

—జమ్మి కోనేటిరావు.

వెలుగు నీడలు

ఊహలూ, తలపులూ, కలలూ అన్నీ ఆ ప్రణయమూర్తి కోసమే! అణువణువూ ఆ మధురమూర్తితో నిండిపోయిన నాలో మరొకరికి స్థానం లేదిక! ఉండబోదసలు.

ఎలా? మీ ఇష్టమేనని నాన్నతో అన్నానుగా?! మాష్టారెదుట అంత కఠినంగా శిలలా ఎలా ఉండగలిగాను? నోరు మాటపోయా? ఏం చేయను?!

ఎవరా శశికళ?! నిజంగా మాష్టారామెతో బావ అన్నట్టు ఫోటోలు కూడా దిగారా?! ఏమో?! ఎందుకు కూడదు?

అయినప్పుడీ బాధ నాకెందుకు? మాష్టా[illegible]గానప్పుడు ఎవరైనా ఏమీ నష్టముండదు! విరిగిన ఈ మనస్సు నాన్నకోసం ముక్కలు వేయించుకుంటోంది? ఎవరిది పాపం?!

ఛా! ఈ అనురాగమంతా బూటకం! యౌవ్వనంలో అదొక విచిత్రమైన కల.

ఏం? మాష్టారికే మనస్సున్న దెనప్పుడు, మరొకరితో జీవితాన్ని పంచుకుంటున్నప్పుడు, నేనెందుకు మనసును చంపుకోవాలి? ఎందుకు నిత్యవిధవ చేయాలి?!'

కష్టంతో, ద్వేషంతో, అనురాగంతో ఆ స్నేహమయి హృదయం నలిగిపోతోంది.

వెన్నెల వెలుగులు విరిసిన ఆ కనులలో జీవమే లేదు. మందహాస కాంతులతో అరుణిమ సంతరించుకొన్న ఆ పెదవులు పాలిపోయాయి.

అంతటి అనురాగపూర్ణ హృదయం రాతి బండై పోయింది. ముహూర్తాలు నిర్ణయించబడ్డాయి. వివాహానికింకా నెలరోజుల వ్యవధి వుంది.

ఆనాడు తండ్రితో చెప్పింది నిర్వికారంగా.

'కాలేజికి వెళ్ళాలనిపించడంలేదు నాన్నా!' అని.

'అదేమిటమ్మా! పరీక్షలు దగ్గర పడుతున్నాయిగా! వ్రాసెయ్యరాదూ?' ఆశ్చర్యం దోబూచులాడింది ఆయన కంఠంలో.

'లేదు నాన్నా!' అన్నది నిరాసక్త స్వరంతో.

ఆ నిరుత్సాహాన్ని గమనించి ఆపైన ప్రశ్నించలేదాయన. తిరిగి ఆ ప్రసక్తి జోలికే పోలేదా తండ్రీ కూతుళ్ళిద్దరూ.

(ఇంకావుంది)

బులుసు వేంకటరమణయ్య



తులసిమహిమ

వైదిక మతంపైని ఆదరంగల భారతీయులందరికినీ తులసి ప్రధానమైనది. వారు ఇళ్ళలో తులసికోటను కట్టి అంగులో తులసిమొక్కను నాటి పూజ చెయ్యడం, నియమంతో నీళ్ళు పొయ్యడం పరిపాటి. తులసి విష్ణువుకు మిక్కిలి ప్రీతికరమైనది. తులసీ దళాలతో మాలలనుకట్టి విష్ణువు కంఠసీమను అలంకరిస్తారు భక్తులకు తులసీతీర్థం భగవత్ప్రసాదంగా ఇస్తారు.

వైద్య శాస్త్రాన్నిబట్టికూడా తులసికి ప్రాధాన్యం ఉన్నది. అనేకరోగాల చికిత్సలో తులసి బాగుగా పనిచేస్తుంది. దీర్ఘకాలిక రోగాలుకూడా దీనిమూలంగా నయమవుతాయని తెలుస్తున్నది.

దీని మహాత్మ్యమనుగూర్చిన కథ తెలుసుకోదగినది!

శ్రీ కృష్ణుని అష్టమహిషులలోనూ అతనికి తనయందే ఎక్కువ ప్రేమ అని సత్యభామ అభిప్రాయం. శ్రీ కృష్ణుడు ఆమె కోరిన కోరికలను కాదనకుండా నెరవేరుస్తూ ఉండడంకూడా దీనికి కారణం కావచ్చు.

ఒకప్పుడు నారదమహాముని, సత్యభామ దగ్గరకువచ్చి భర్త యితోధికంగా చెప్పుచేతలలో ఉండడానికి, సిరి సంపదలతో తులతూగుతూ వుండడానికీ పుణ్యక వ్రతం అనే ఒక వ్రతం చెయ్యాలని తెలియజేశాడు. వ్రతం ముగిసినప్పుడు భర్తను ఉత్తమ బ్రాహ్మణుడికి దానం యివ్వాలనీ, ప్రతిగ్రహీత కోరినవాటిని యిచ్చి తిరిగీ తన భర్తను గ్రహించవచ్చునని కూడా చెప్పాడు.

సత్యభామ యీ వ్రతాన్ని ఆచరించడానికి నిశ్చయించుకొన్నది. దీనికి శ్రీకృష్ణుని అనుమతికూడా లభించింది.


ఆమె తలుచుకుంటే జరగనిది ఉంటుందా? వ్రతం మహావైభవంగా జరిగిపోయింది. చివరిఘట్టం భర్తను దానమివ్వడం! సత్యభామ ఉత్తమద్విజుడైన నారదునికే శ్రీ కృష్ణుణ్ణిదానం యిచ్చింది. దానితో వ్రతం పూర్తిఅయింది.

ఇక—నారదుడి నుండి శ్రీ కృష్ణుణ్ణి తీసుకోవలసి ఉన్నది. తన భర్తను తిరిగి యిచ్చివెయ్యడానికి, ఏమికావాలో చెప్పవలెనని ఆమె మహామునిని అడిగింది. 'నాకు మరేమీవద్దు ఆయనయెత్తు అలంకారాలు ఇస్తే చాలును; నీభర్తను నీవు గ్రహించవచ్చును' అని నారదుడన్నాడు.

సత్యభామ; తులలో ఒక ప్రక్క శ్రీ కృష్ణుణ్ణి కూర్చోపెట్టించి రెండో ప్రక్క తన నగలను ఉంచింది. ఎన్ని నగలుపెట్టినా సరితూగలేదు. ఆమెకు ఎంతో దిగులు కలిగింది. సవతులందరికి యీ సంగతిచెప్పి, వారి నగలుకూడా తెప్పించి పెట్టినా సరితూగలేదు. రుక్మిణీదేవిపైని సత్యభామకు అసూయాద్వేషాలు వుండడంవల్ల — మొదట్లో ఆమెను నగలను ఇమ్మని కోరలేదు. కాని పరిస్థితి విషమించినందువల్ల — విధిలేక ఆమెను ప్రార్థించవలసి వచ్చింది.

రుక్మిణీదేవి వచ్చింది. త్రాసులోని నగలను అన్నింటినీ తీసివేయించింది. ఒక్క తులసీదళం మాత్రం చేతిలో గ్రహించి, భర్తను మనస్సులోనే ధ్యానించుకుని సత్యభామతో 'చెల్లీ! నారదులవారికి ఆభరణంకదా కావలెను. ఇదిగో, ఈతులసీ దళమే గొప్ప ఆభరణం! ఎన్ని ఆభరణాలయినా దీనికి సాటిరావు' అని చెప్పుతూ ఆ తులసీదళాన్ని త్రాసులో ఉంచింది.

శ్రీ కృష్ణుడు ఒక్క తులసీదళంతో తులతూగాడు. ఆ దళాన్ని నారదునికి సమర్పించి, ఆమె భర్తను ఆ మహాముని నుంచి గ్రహించినది! ●





నా పెళ్ళి

పెద్దింటి రామమూర్తి

లక్ష్మణ్

చదువురాని మొద్దు కదలలేని ఎద్దు అంటారే. అదిగో సరిగ్గా ఆకోవలోకి చెందిన వాడిని నేను అలాగని బొత్తిగా చదవటం రాయటం రాదనుకొనేరు. రాకపోతే నా ఈ కథ మీాకెలా చెప్ప కలుగుతున్నాను?

అవి నన్ను పెళ్ళిచేసుకోమని మా బామ్మ పోరే రోజులు. కాని నేను మటుకు ఎన్ని సంబంధాలు తీసుకొచ్చినా, తిరగకొట్టేయ సాగాను. నా ప్రవర్తన అర్థం కాకుండా ఓరోజు మా బాబాయి (వరసకులెండి) ఒకడు నామీాదపడి భోరుమని ఏడిచి బోరు కొట్టించేసాడు. ఏం ఇంగ్లీషుపదాలు కూడా వేస్తున్నాడే అనుకొంటున్నారా?

మా బామ్మకీ వచ్చు ఇంగ్లీషు. పని వాళ్లను పాలేర్లను పట్టుకొని—

'ఇడీ్ల ఇట్టు' అని తిట్టేస్తుంది. ఆమె ఉద్దేశ్యంలో అది ఇడియట్.

మా బాబాయి అసలు నా పెళ్ళిపైన ంత శ్రద్ధ తీసుకోడానికి కారణం వుంది. నాకివ్వబోయే యాభై వేల రూపాయల కట్నంలో...నోరుజారాను, కట్నం అంటే పట్టుకుంటారు నాబోటి — ఇదే భార్యపోషణార్థమ్మై ఇచ్చే డబ్బులో ఆయనకో ఐదు రూపాయలు కావు వేలు వస్తుందిట. అది ఎలానో ఆ రాజకీయాలేమిటో తెలియదు. ఇంక ఆయన ఏడుపు ఆపకపోతే ఇద్దరం ఆ కన్నీటి వరదలో కొట్టుకుపోయేలావున్నామని నా మనసులోని మాట కాస్తా చెప్పేసాను.

నేను పెళ్ళంటూ చేసుకుంటే కాలేజీలో చదివిన అమ్మాయినే చేసుకుంటాను. లేకపోతే పెళ్ళే వద్దు. ఆజన్మ బ్రహ్మచారిగానే వుండిపోతాను అన్నా. మొన్న రేడియోలో విన్న నాటకం సంభాషణ గుర్తు చేసుకుంటూ.

ఈమాట విని కొంచెం ఆశ్చర్య పోయాడు. వెంటనే సర్దుకొని నవ్వేసి 'దానికేం భాగ్యంరా' అన్నాడు.

అదే అక్కడే సరిగ్గా నాకు కోపం. నేను చెప్పే విషయాన్ని ఎవరైనా అంత త్వరగా ఒప్పుకుంటే నాకెందుకో సరిపడదు. అలాగని ఆలస్యం చేస్తే వూర్కోలేను.

'కాలేజీలో చదివితేనే చాలదు, డిగ్రీ కూడా వుండాలి' కొంచెం బింకంగానే అన్నాను.

దీనికీ సరే అన్నాడు.

ఈసారి ఆశ్చర్యంపోవటం నావంతయింది. అయినా త్వరగా లొంగిపోకూడదు.

అలా అని ఏ కోతినిచ్చివేస్తారేమో! అదేం కుదర్దు. చక్కగా కుందనపు బొమ్మలా వుండాలి, అన్నా. మొన్న ఉమెన్సుకాలేజీలో చూసిన అమ్మాయిని తలపుకు తెచ్చుకుంటూ.

ఇలాగాని నే చెప్పకపోతే—చదువుల సరస్వతినిచెప్పి తిరుపతి కొయ్యబొమ్మరంగులో వున్న అమ్మాయిని చేసేయగలడు.

'సరేరా నీకు కాలేజీలో చదివిన అమ్మాయిని,డిగ్రీ పుచ్చుకున్న అమ్మాయిని, అందమైన అమ్మాయిని ఇచ్చి పెళ్లిచేస్తాగా' వన్నాడు.

ముగ్గురెందుకులే ఒక్కరు చాలన్నాను ఆయన చెప్పేమాటను సరిగా అర్థం చేసికోకుండా.

అసలు కాలేజీ అమ్మాయిపై ఇంత మోజు ఎందుకంటారా. మోజు కాదండీ శపథం. అసలేం జరిగిందంటే—

పోయిన వేసవికాలం నేను 'అమ్మ' బామ్మ తిరుపతికెళ్లి బస్తీ చూద్దామని వచ్చేటప్పుడు మా బాబాయి ఇంట్లో రెండ్రోజులాగాము. నాకు దైవ భక్తి ఎక్కువ.

అందుచేత ఎలా వచ్చుంటానో మీరీపాటికి ఊహించే వుంటారు.

ఆవేళ నేను వూరు చూద్దామని వెళుతూంటే మా బామ్మ పిలిచి. 'ఒరేయ్! పిచ్చినన్నాసి. ఎండలో అలా వెడితే బుర్రవాడి పోద్రా' అని ఆముదం గుండుకు పట్టించింది.

అంతకుముందరే చల్లగా వుంటుంది కదాని నేను గుండుకు గంధం పట్టించాను. తెల్ల ప్యాంటు కాళ్లదగ్గర ఇరవై అయిదు ఇంచీల వెడల్పుది తొడుక్కున్నాను. అసలీ ప్యాంటు ఇంతకుముందు ముప్పై వుండేది. నేనే పట్నం చూడటానికి వస్తున్నానని ఐదించీలు తగ్గించేసాను. ఓ గళ్ల షర్టు తొడుక్కున్నాను. కాలరు మాసిపోకుండా రుమాలు అదీ గళ్లదే పెట్టాను. బూటు కూడా తొడిగి కొత్తగా కొన్న మేజోళ్లు కనబడాలని ప్యాంటు పైకి మడిచాను. మీరే చెప్పండి ఇందులో ఏం తప్పుందో.

నేలా ముస్తాబయి బయటకు నడిచానో లేదో బామ్మ వెనక్కు పిలచి 'ఎండగా వుంది ఈ చలువ జోళ్లు పెట్టుకోరా పిచ్చిదిలే ఫర్వాలేదు' అని నల్ల కళ్లద్దాలందించింది.

అచ్చం పెళ్లికొడుకులా వున్నావురా అని మురిసిపోయింది. నాకు సిగ్గేసి 'ఫో బామ్మా' అన్నాను

సిగ్గుపడకుండా వుండటానికి నేనేకాలం నాటి కాలేజీ అమ్మాయినా. నీ పెళ్లిచూసి ఏకంగా పైకి పోతాన్రా అంది బామ్మ.

అలా నేను తిరుగుతూంటే ఒకచోట గుడారాలు కన్పించాయి. అక్కడందరూ రంగు రంగుల చీరలతో పెదవులకు రంగులు మొహాలకు రంగు పౌడర్లు పులిమి కొందరు కూర్చున్నారు. కొందరు మగవాళ్లు కంగారుగా తిరుగుతున్నారు.

ఏదయినా సినిమా తీస్తున్నారేమో అనుకున్నా.

పక్క నొకాయనను అడిగితే చెప్పాడు.

సినిమా తీయటంలేదు డ్రామావేయటం లేదు. అక్కడుండే వాళ్లు నిరాహారదీక్ష చేస్తున్నారు. సత్యాగ్రహం చేస్తూ ఈ పెదవులకు రంగులు బుగ్గలకు రంగులు ఎందుకో నాకేం అర్థం కాలేదు.

'అయినా ఆహారం లేకుండా సోష పోరుటండీ?' కుతూహలం అణచుకోలేక అడిగేసాను.

'అహ్హహ్హహ్హ' ఆయన నవ్వాడు.

అది రిలే హంగర్స్ట్రైకు నాయనా! దాని కిటుకు నీకింకా తెలియదు.

ఉదాహరణకు నువ్వు నేనూ సత్యాగ్రహం చేస్తున్నామనుకో. నువ్వు మొదట సుష్టుగా భోంచేసి వచ్చి కూర్చోవాలి.

భుక్తాయాసంతో కూర్చున్నా అది అలసట చెందినట్లు భావిస్తారు జనం. అయితే దీనికి 'బొజ్జ' కలవారు పనికిరారు.

ఓ నాలుగు గంటల తర్వాత నేను భోంచేసి వస్తాను. నువ్వులేచి తిండి తినటానికి పోవాలి. ఇదీ వరస.'

నాకు చాలా నచ్చింది. ఎలాగైనా ఈ బస్తీవాళ్లు తెలివి గలోళ్లు. అయితే ఇవెందుకు చేస్తున్నట్టు?

'పిచ్చివాడా' నవ్వాడాయన. ఎందుకు చేస్తున్నారో వాళ్లనే అడిగిచూడు ఎవ్వరికీ తెలియదు.

'మరి లాభం?' ప్రశ్నించాము.

'రేపు పొద్దున నీపేరు పేపర్లో పెడుతుంది. తర్వాత ముందు ముందు మంత్రి పదవులకు అదో క్వాలిఫికేషన్'

అలా నడుస్తూ వెళుతున్నాను.

ఓ చోట భూతంలాటి కట్టడం కన్పించింది.

కొంచెం పరకాయించి చూసాను. అదో ఆసుపత్రి. అన్నట్టు ఆసుపత్రి అంటే గుర్తు కొచ్చింది.

కొంతకాలం క్రిందట బామ్మ విపరీతంగా నీరసపడిపోయింది. డాక్టరుకు చూపించాము.

రక్తం చాలదు. ఆసుపత్రిలో చేరుస్తే రక్తం ఎక్కిస్తామన్నారు.

మా బామ్మ మాట వినగానే కలవరపడిపోయింది. రక్తం ఎక్కిస్తామన్నందుకు కాదు ఏ తక్కువ కులంవాడి రక్తం ఎక్కిస్తారోనని. శుద్ధంగా మడికట్టుకున్న బ్రాహ్మడి రక్తం ఎక్కిస్తారని చెప్పి ఒప్పించడానికి బ్రహ్మప్రళయం అయింది.

ఆసుపత్రిలో చేర్చి రక్తం ఎక్కించారు. అదే ప్రారబ్ధమో ఎన్నిసార్లు రక్తం ఎక్కించినా చాలటంలేదు.

డాక్టరు కంగారుపడిపోయాడు. మా విషయం సరేసరి.

డాక్టరు ఒక్కక్షణం స్థిమితంగా ఆలోచించి మా బామ్మను లెమ్మన్నాడు. మాకేం అర్థం కాలేదు. ఏంచేస్తాడో అని వూపిరి బిగపెట్టి చూడసాగాం.

గబగబ పక్క దులిపాడు. నల్లులు.

అవునండీ అచ్చు తప్పుకాదు. పక్కనిండా అటూ ఇటూ పరిగెడుతూ నల్లులు.

అప్పటినుంచి మా అందరికి ఆసుపత్రి అంటే తగని భయం!

అలా అలా తిరిగి ఇంటికి వస్తున్నాను.

దారిలో సత్యాగ్రహం చేసే పిల్లలను చూద్దామని అటువైపుగా వచ్చాను. ఎదురుగా ఒక అమ్మాయివస్తూ నన్ను చూసి కిసుక్కున నవ్వింది. మొదట్లో నన్ను చూసి కాదేమో అనుకున్నాను. కాని నలుగురితో చెప్పి నన్ను చూపించటంతో ఆ నవ్వులు నన్ను గూర్చేనని అర్థమయిపోయింది.

అందరూ కిచకిచమన్నారు కోతుల్లాగ.

నాకు బోల్డు కోపం వచ్చేసింది.

వెంటనే శపించేసాను. వీళ్లందరూ గో

కలుగా మారిపోయి నాచుట్టూ తిరుగుగాక! నేనే అబద్ధం చెప్పనివాడినవుతే నామాటలు నిజమవుగాక.

కొంచెం బిగ్గరగానే అన్నాను.

వాళ్ళింకొంచెం నవ్వారు. కాని నేను శపించినట్లు జరగలేదు. ఓహో జ్ఞాపకం వచ్చింది. నేను రెండుసార్లు అబద్ధం చెప్పాను. ఒకసారి రామిగాడి గోలీలు దాచేసి పోయిందని చెప్పాను. ఇంకోమాటు బాబాయి నీకు లెక్కల్లో మార్కు లెన్నిరా అంటే సున్న అని చెప్తే నామోషి అని రెండు మార్కులని చెప్పాను.

అంతే ఆవేళ పెద్ద శపథం పట్టేసాను.

చేసుకుంటే కాలేజీలో చదివిన అమ్మాయిని చేసుకుంటాను. పోనీ నన్ను చూసి నవ్విన అమ్మాయినే చేసుకుందామనుకుంటే, ఔరా! పెళ్ళి కాకముందే నవ్వినది ఇక పెళ్ళయింతర్వాత ఏం చేస్తుందో!

ఇదీ కారణం!

వారం రోజులకల్లా మా బాబాయి వచ్చాడు. వూర్నుంచి రాలా. సంబంధం కుదుర్చుకొని మరీ వచ్చేసాడు.

'రేపు ఆదివారం పెళ్ళిచూపుల్రా' అన్నాడు.

ఇంతీజీగా ఎలావొప్పుకున్నారబ్బా మనసులో సందేహంగా వుంది.

'అమ్మాయి పేరేమిటి? ఎలా వుంటుంది?'

'ఆగరా ఆగరా వస్తున్నా. పేరు సురేఖ. మనిషికూడ రేఖలాగే సన్నగా పొడుగా అందంగా వుంది. కొంచెం మెల్లకన్నునుకో.'

'మెల్లకన్ను చాలా అదృష్టం' బామ్మ వినకేసుకొచ్చింది. మెల్లకన్నుతో ఎలా అందంగా వుంటుందో వూహించుకోలేకపోయాను.

'ఇక చదువా' బాబాయి అందుకున్నాడు.

'మెట్రిక్కు ఆనర్సు, పి.యు.సి.ఆనర్సు, బియస్సీ ఆనర్సు.'

ఎంత బాగా చదివిందో అన్నిట్లో ఆనర్సులే, సంబరపడ్డాను.

'మరి ఆ అమ్మాయిపేరు పక్కన తోకలాగ అన్ని చదువులు వున్నాయే నాకు లేదని తెలుసా' సందేహం కాస్త బయటపెట్టాను.

'పేరు కెందుకురా. మనిషికుందిగా తోక చాలు' అన్నాడు.

నా పెళ్ళి

నాకు విపరీతమైన కోపం వచ్చేసింది. పోన్లే పెద్దవాడు. పైగా పిల్లను చూసి పెడ్తాడుకదా అని వూరుకున్నాను.

ఓ అరగంట నాకు చెప్పవలసిన మాటలు చెప్పి రెండుకప్పుల కాఫీలు నాలుగుపేకట్ల సిగరెట్లు తాగేసి వూదేసి చక్కాపోయాడు.

రెండురోజులు అతి భారంగా గడిచాయి.

రేపే పెళ్ళిచూపుల కెళ్ళేది.

ఆవేళ రాత్రి పడుకున్నానని మాటేగాని తలనిండా ఒకటే ఆలోచనలు. అకస్మాత్తుగా నాచేయి గడ్డం మీద పడింది. గరుగ్గా తగిలింది.

గడ్డం చేసుకోవాలి.

నాకేదయినా ఆలోచన తట్టిందా ఇక అది అయ్యేదాక నిద్రపట్టదు. లేచి మేడపైనుంచి కిందికి దిగవచ్చాను. టంగుమని పక్కింటి గడియారం కొట్టింది. లైటు వేసుకొని గడ్డం గీయసాగాను. పూర్తయింది. మళ్ళీ పక్కింటి గడియారం టంగుమని గంట కొట్టింది. టైమెంతయిందో తెలియలేదు. ఇందాకకూడా ఒకసారే కొట్టిందికదా. ఇప్పుడు విన్నది ఒంటిగంటదా లేకపోతే ఒంటిగంటన్నరదా? పోనీ ఇంట్లో గడియారం చూద్దామా అంటే అది రోజుకు రెండుగుమాట్లు మటుకే టైము సరిగా చూపిస్తుంది. పోనీనేనైనా ఓ చేతి గడియారం కొందామా అనుకుంటే మా బామ్మ అడ్డు తగిలింది. 'ఎందుకురా అబ్బీ. రేపు మీ అత్తారింటివాళ్ళలాగూ పెడ్తారుకదా' అని ఆశపెట్టి కొన్నీయకుండా చేసింది.

అయినా పెదవాళ్ళకు దూరాలోచన ఎక్కువ సుమండీ!

అది దురాలోచన అని పిల్లను కన్నవాళ్ళభిప్రాయం.

అద్దంలో చూసుకొని బాగుందనిపించిం తర్వాత మేడపైకి వెళ్ళి పడుకున్నాను.

కాని నిద్ర పట్టందే!

నా అంత అందగాడు ఈ లోకంలో వున్నాడాని మీసం దువ్వుకుంటూంటే ఓ అనుమానం పుట్టింది.

మరీ ఇంతింత మీసాలతో రవుడిలా వున్నానా?

మళ్ళీ కిందకు దిగివచ్చి కత్తెర తీసుకొని మీసం జాగ్రత్తగా చేసుకోసాగాను.

ఇంతలో పుసుక్కున కరెంటు పోస్తూ పోయింది.

అరగంట చూసాను. ఎంతకూ రాలేదు. ఇలా కాదని చీకట్లోనే (వెన్నెల వెలుతురు పడుతూవుంది లెండి) చేసుకోసాగాను. ఇంతలో ఓ జంతువు ఎలుకనుకుంటా నాచేతివిరాంచి దూకి పారిపోయింది. ఉలిక్కిపడ్డాను.

చేయి, చేయితోపాటు వేళ్ళు, వేళ్ళతోపాటు కత్తెర వణికాయి. నా మీసం ఒళ్ళో తొణికిపడింది. పని అంతటితో ఆపి పడుకున్నాను.

తెల్లవారి లేచి చూద్దును కదా. హతోస్మి!

ఓ వైపు మీసం వుంది. ఇంకోవైపు లేదు.

కోపం వచ్చి మొత్తం మీసం తీసేసాను. తరువాత అద్దంలో నా మొహం చూసుకోవానికి నాకే సిగ్గేసిందంటే నమ్మండి.

ఆవేళ మా బామ్మే స్వయంగా తలంటు పోసింది.

కొత్తబట్టలు వేసుకోమంది. తొమ్మిది గంటలకంతా మా బాబాయి ప్రత్యక్షం. వచ్చినప్పటినుంచి బయల్దేరాలి అని ఒకటే కంగారు పెట్టేసాడు. భోజనం కూడా సరిగా చేయనివ్వలేదు. సగం మజ్జిగన్నంలో వుండగానే వర్జ్యం వస్తుందంటూ లేపేసాడు. మూడుగంటల పెళ్ళిచూపులకు పది గంటలకే ఇంటినుంచి బయటకు లాక్కొచ్చాడు.

పక్కింటి పిన్నిగారమ్మాయి శకునం వచ్చింది.

కిటికీలోంచి నన్నుచూసి మా బామ్మ అమ్మతో,

'చూడవే వామనవుడు రాజుగారిలా ఆ మీసాలతో ఆ బట్టలతో దర్జాగా ఎలా వెలిగి పోతున్నాడో' అన్న మాటలు నా చెవిన బడ్డాయి. నేనందుకే కొత్త కళ్ళజోళ్ళు పెట్టుకో బామ్మా అంటే వినదు. మా తాతగారిదే పెట్టుకొని కాలం వెళ్ళబుచ్చుతా నంటుంది. పైగా దాంతో అన్నీ స్పష్టంగా కన్పిస్తాయట. అందు

నా పెళ్లి

కనేమో వెనకాలనుంచి నా లేని మీసాలను వర్ణించింది. పిచ్చిబామ్మ!

నేనూ బాబాయి బస్సెక్కి పట్నం వెళ్లాము.

అక్కడనుంచి కాబోయే మా మామ గారింటికి వెళ్లాం. ఇల్లంతా గందర గోళంగా ఆడంగులతో పిల్లల ఏడ్పులతో సంతలా వుంది. మాకు కేటాయించిన కుర్చీలలో కూర్చున్నాము. కాఫీ ఫలహారాలు వచ్చాయి. దానికోసమే చూస్తున్నట్టు బాబాయి అంతా మేసేసాడు.

ఆ తంతు పూర్తయింది. పూర్తయిం దనటం కంటె మా బాబాయి పూర్తి చేసాడనటం సమంజసం. కతికితే అతకదని నన్ను కాఫీ ముట్టుకు అగ నివ్వాడు.

ఇంతలో అక్కడికి సన్నగా పొడుగ్గా వున్నమ్మాయి వచ్చింది. కట్టుబొట్టు బావుంది. మెల్లకన్నులేదు ఏమీలేదు. బాబాయి నన్ను ఏడ్పించటాని కలా అన్నాడు భేష్ అని నా అంగీకారం తెలిపేంతలో ఆ అమ్మాయి చక చక గ్లాసులు పళ్లేలు అవి తీసుకెళ్లటం జరిగింది.

ఏమిటీ! ఈ పిల్ల పనిమనిషా. ఇంకా నయం. తొందరపడి నోరు జారలేదు. అయినా వీళ్లుకూడా ఇంత సోగ్గావుంటా రని నాకేం తెల్సు?

మామగారు ఇంతలో అమ్మాయిని తీసుకు రమ్మనటం, పిలుపుకోసమే కాచుకున్నట్లు అమ్మాయి రావటం జరిగింది. తిన్నగావచ్చి కుర్చీలో కూర్చోవటం చూసి ఈమే పెళ్లి కూతురని నిర్ధారణ చేసుకున్నాను.

కొంచెమేం ఖర్మ బాగానే వుంది మెల్లకన్ను. అదృష్టవంతురాలటకనా! నేతికి ఆరువేళ్లేమో? లేదు. ఉన్న అదృష్టం చాలు.

మా బాబాయి మామగారితో ఏదో చెప్పటం అందరూ బిరబిరమని లోపలికి పోవటం జరిగాయి. నేను కూడా బాబాయి వెంట పోబోయాను. కాని ఆయన 'ఇద్దరూ మీ అభిప్రాయాలు అవి తెలుసుకోండి' అని చక్కాపోయాడు.

అక్కడ మేమిద్దరం మిగిలిపోయాము.

నా గుండెలో రాయి పడింది. అసలే కాలేజీ అమ్మాయి. ఇంతసేపు బాబాయి దగ్గ రున్నాడు కాబట్టి సరిపోయింది. ఇప్పు డెలాగా?

ఎంతసేపటికి మామధ్యమాటలు పెగల లేదు. చివరికి నేనే సాహసించాను.

'మీ పేరు......' అంతకంటె ఇంకెలా ప్రారంభించాలో తెలియలేదు.

ఆ అమ్మాయి నవ్వింది.

ఛ తప్పు పనిచేసాను. పేరు తెలియ కుండా పెళ్లిచూపులకెలా వచ్చాడనుకోదూ. నా స్నేహితుడు రాజారావును వాడి పెళ్లి చూపులరోజున వాడు వాడి శ్రీమతి ఎలా మాటాడుకున్నారో అడగవలసింది.

'సురేఖ' అందామ్మాయి.

'నా పేరు సుబ్బారావు' అడక్కుండానే చెప్పాను.

'మీకు వివాహంపై ఎలాటి అభి ప్రాయాలున్నాయి?' ఆ అమ్మాయి ప్రశ్న.

అన్యాయం! అక్రమం! మోసం! అసలు ఈ ప్రశ్న నేనడుగుదామనుకున్నా. అందుకే జవాబు కూడా సిద్ధం చేసుకోలేదు. ఆక్రోశించింది మనసు.

అయినా బయటపడిపోకూడదు కదండీ!

'నా ఉద్దేశ్యంలో యువకుల్లో నిరుద్యోగ సమస్య పెరుగుతున్న ఈ కాలంలో ఇవా ళ్టాటే లాభసాటి ఉద్యోగం. పైగా దీనికి పూర్వపు అనుభవం ఎంత వుందీ అదీ అడగరు' నోటికొచ్చింది వాగాను. (ఈ మాటలు ఎవరో మాటాడుకుంటూంటే విన్నా) ఇంకేం అడుగుతుందో? భయంగా వుంది.

'మీరు రేడియో కార్యక్రమాలు వింటారా?'

'అమ్మమ్మ ఎంత మాట. అసలు నాకు విజయవాడ హైదరాబాదు స్త్రీల కార్యక్రమం అంటే చాలా ఇష్టం. అసలు నాకే కాదు ప్రతి మగాడికి స్త్రీలకు ప్రత్యేకమనే పత్రికలు, స్త్రీలకు మాత్రమే అనే సినిమాలు తప్పక చూడాలని వుంటుంది.' వూపు వూపేశాను.

'మీకు జేమ్సుబాండు సినిమాలు ఇష్టమా?'

పేరుసుబట్టి అదేదో ఇంగ్లీషు సినిమాని వూహించాను. ఏదో తెలుగు సినిమాలను గురించి అడుగుతుందేమో నని కొన్ని సినిమాల పేర్లు కొందరి హీరో హీరోయిన్ల పేర్లు గుర్తు పెట్టు కున్నాను.

అసలు నాకు సినిమాల గురించి అసలు తెలీదు. చిన్నప్పుడేవో ఒకటి రెండు చూసి నట్టు జ్ఞాపకం. అది కూడా పూర్తిగా చూస్తే కళ్లు చెడిపోతాయని మా బామ్మ నన్ను మధ్యలోనే జోకొట్టేది.

కోరి కోరి ఆపద కొని తెచ్చుకున్నాను. వెయ్యబద్ధాలాడైనా సరే ఓ పెళ్లి చేసుకో మన్నారు కదా! (చెయ్యమన్నారా?)

'ఆమె సినిమాలు నాకు చాలా ఇష్టం. ఆమె పాటలంటే చెవి కోసుకుంటాకూడా'

సురేఖ ఏం మాటాడలేదు. ఏం మాట్లాడుతుంది లెండి.

ఆమె లక్ష అడిగి నేను ఒక్కటీ అడక్కపోతే బాగుండదు.

'మీరు ఏ సినిమాలు ఎక్కువగా చూస్తూంటారు? తెలుగా?'

తెలుగు సినిమాలంటే నేను గుర్తు పెట్టుకున్న హీరోల పేర్లు, సినిమాలవలన లాభాలు అవీ దంచేద్దా మనుకున్నారు.

కాని ఆమె 'నేను బ్లడీ తెలుగు సిని మాలు చూడను. వెధవ సెక్సుమయం. సెక్సు ఈజ్ నాట్ ఓన్లీ సీక్రెట్ బట్ సేక్రెడ్ ఆల్సో' అంది.

ఈ పదాలను జాగ్రత్తగా జ్ఞాపకం పెట్టుకొని రాస్తున్నా. నాకు అర్థం కాలేదు, అయినా అదేదో పెద్దమాటని వూహించాను. నాగుట్టు కాస్త రట్టు బడే ట్టుందని మాట మార్చాను.

'మీరు కథలు రాయగలరా?'

మీరు రచయిత్రులా అని అడిగివుంటే బాగుండేది.

ప్చ్. ఏం చేస్తాం?

రాయనన్నట్టు బుర్ర అడ్డంగా వూపి ఏమన్నట్టు చూసింది.

'నాకు రచయిత్రులంటే మంచి అభి ప్రాయం లేదండి. ఇంట్లో భర్త కొంచెం కోప్పడ్డాడంటె, పేరుమార్చి పత్రికలలో దుమ్మెత్తిపోస్తారు. ఎందుకు రాశారన్నా రనుకోండి. స్త్రీ స్వాతంత్ర్యం, బానిసత్వం అని మొదలెట్టి, సీత, సావిత్రి అని వారం దరిని బయటకీడ్చి వాదించి వాదించి ఆఖరులో చేతకాక ముక్కు చీదేస్తారు...'

ఇంకా చెప్దామనుకుంటూంటే బాబాయి, మామగారు బావగార్లు చాలామంది బిల

ఖిలా వచ్చేసారు.

'వీళ్ల అభిప్రాయలు సరిపోయాయా?' ప్రశ్నించారు మామగారు. 'మీ అమ్మాయినే అడగండి' అంత చాతుర్యంలో ఎలా మాట్లాడానో నాకు ఇప్పటికీ అర్థం కాలేదు.

'ఎలా అయినా ఈ కాలం పిల్లలూ వారి అభిరుచులూ వేరే కదండి' మామ గారు

'అవునవును' బాబాయి వంత పాడాడు.

బాబాయి చాలా సంతోషంగా వున్నాడు. కట్నం అదీ కుదిరిందేమో!

'సాయంత్రం పిచ్చరుకు పోదామా' సురేఖ నుద్దేశించి అడిగాను, నాలో ఇంత ధైర్యం ఎలా వచ్చిందబ్బా.

కాని సినిమాకు సురేఖను పంపటానికి అత్తగారు సుతరామూ ఒప్పుకోలేదు.

నేనేమయినా ఎత్తుకు పోతానని భయమేమో.

నా అత్తగారు మామగారు నా కళ్ల ముందరే కాబోయే అల్లుడనికూడా లేకుండా ఓ అరగంట కీచులాడుకున్న తర్వాత మా బావగారు మావెంట వచ్చేటట్లు ఒప్పందం కుదిరాక సురేఖను పంపటానికి ఒప్పుకున్నారు

తీరా బయలుదేరేముందు ఏ సినిమాకు పోవాలని తర్జన భర్జన. మా అత్తగారు వాళ్లు ఏ సంపూర్ణ రామాయణమో మహాభారతమో వెళ్లమంటారు. బావగారు మటుకు ఏదో అంకెలు చెప్పి పేరు చెప్పి దానికి వెళ్లమంటారు నాకందులో 'లవ్వు' అనేమాట ఒక్కటే అర్థమయింది నేను సరేననటంతో అందరం దానికి ప్రయాణమయ్యాము.

మా బావగారే ముగ్గురికి టికట్లు తీసుకున్నాడు. ముగ్గురం వెనకాలుగా కూర్చున్నాము. నాకేడుపొచ్చినంత పనయింది మా బావగారి పీనాసితనానికి మనసారా తిట్టుకున్నాను. లేకపోతే మీరే చెప్పండి. బావగారు కదా అని కొంచెం మంచి ఖరీదయిన టికట్టుకొని ముందు కూర్చోపెట్టనక్కర లేదూ. పైగా ముందు కూర్చోబోతే వెనక్కు పోదాం అంటాడు. ఒక కుర్చీలో కూర్చుందునుకదా, తుంటికంతా ఏవో గుచ్చుకుంటున్నాయి. ఇంతకంటె మా ఎడ్లబండిలోని చాపలే నయం.

సినిమా మొదలయింది. నాకేం అర్థం కావటంలేదు. మొహాలైనా సరిగా కనబడకుండా అందరి తలలు అడ్డం. కొంచెం పుసే వాళ్ల తలలు ఎలా దువ్వుకున్నారో ఆడవాళ్లు ఏం పూలుపెట్టుకొచ్చారో చూసాను. కొంచెంసేపు పక్క వాళ్ల మొహాల్లోకి చూసి వాళ్లెప్పుడు నవ్వుతున్నారో చూసి నేను అప్పుడు నవ్వసాగాను.

ఇంతకూ తెరమీద ఏం జరుగుతుందో అని మునికాళ్లమీద లేచి చూడసాగాను. కాని సరిగ్గా చూడకుండానే వెనకాలవాళ్లు కూర్చో కూర్చో అని కేకవేయటంతో కూచోక తప్పిందికాదు.

నా బుర్రవంచి ముందున్నవాడి మెడ పక్కనుంచి చూసాను. రామ! రామ! ఆడాళ్లంతా చిన్నచిన్న చెడ్డీలువేసుకొని గెంతుతున్నారు. నాకే సిగ్గనిపించింది. ఒకసారి చుట్టూ కలయచూసాను. మగవాళ్లకు సిగ్గులేదనుకుందాం. కానీ ఆడవాళ్లు కూడా ముందుకు వంగి మరీ చూస్తున్నారు. సురేఖ కూడా ఇందాక సెక్సు, పిక్రెటు పాడు పరదేశం అన్నంది. ఇప్పుడో...నాకు సినిమా చూడ బుద్ధవలా నా కుర్చీకింద గడ్డి పీకుతూ కూర్చున్నాను ఎలా అయితేం సినిమా అయింది.

జనగణమణ పాట మొదలెట్టారు. నాలో దేశభక్తి పెల్లుబికింది. చిన్నప్పుడు మా పిలక శంకరం మాస్టారొకసారి జాతీయగీతం పాడలేదని తొడపాయసం పెట్టాడు. అది తలుచుకుంటూ తొడ రాచుకుంటూ గట్టిగా గొంతెత్తి పాడాను. అందరూ నావైపు చిత్రంగా చూస్తుంటే గర్వంతో ఇంకా గట్టిగా పాడాను. పాట ముగిసేసరికి హాలులో మేముగ్గురం తప్ప ఇంకొక పురుగుంటే ఒట్టు.

తర్వాత వారి దగ్గర నుంచి సెలవు పుచ్చుకొని నేనూ బాబాయి మా వూరి కొచ్చేసాము.

ఇంట్లో అడుగుపెట్టానో లేదో మా బామ్మ పరిగెత్తుకొచ్చి చారెడు ఉప్పుతో దిష్టితీసేసింది ఏవో మంత్రాలు చదువుతూ. తరువాత 'ఉండ్రా అబ్బి బావిలో దీన్ని వేసేసొస్తా' అని వెళ్లింది.


'ఎందుకు బామ్మా బావిలో పారబోయటం? ఆ ఉప్పు చారుల్లోకి పనికి రాదా!' నేనెప్పుడూ పొదుపును గురించి రేడియోలో వింటూంటాను

కాని నామాట బామ్మ ఎప్పుడు వినింది కనుక?

తరువాత ఓ రెండు నెలలికంతా శుభ ముహూర్తాన పెళ్లి జరిగి పోయింది.

ఫెళ్లున జరిగిందని వాళ్లన్నారు. ఏడ్చినట్లు చేసారంది బామ్మ.

మా మామగారు మరీ పీనాసి. పొద్దున ముహూర్తం. సాయంత్రం అప్పగింతలు, ఒక్కపూట భోజనంతో పెళ్లయిందనిపించాడు.



నా పెళ్లి

నా పెళ్లి ఇంతటితో ఆగలేదు. అసలు కథ ముందే వుంది.

ఆ రాత్రే శోభనం కూడా ఏర్పాటు చేసారు. నేను పరుపుమీద మహావిష్ణువు పోజుపెట్టి పడుకున్నాను దర్జాగా. మరి కొంతసేపటికి గదిలోకి సురేఖను పంపి తలుపేసారు అమ్మలక్కలు. ఈమెగారు ఎంతసేపూ తలుపు దగ్గర నిల్చుంటూ నంటుందేగాని ముందుకొక అడుగువేయందే. నాకు విసుగొచ్చేసింది. కాని ఇలాటి సమయాల్లో విసుగు చూపించకూడదట. మగ మహారాజును నేనే చొరవ చూపించాలి.

మగాళ్లకు మాత్రమే !

అయినా ఈ ఆడవాళ్లు రేడియోల్లో, పుస్తకాల్లో, ప్రతిదాంట్లో సమాన హక్కు, సమానత్వం కావాలని ఉపన్యాసాలిస్తారుగాని మనతో అన్నిట్లో వాళ్లెం పోటీ చెయ్యగలరు చెప్పండి?

మగవాళ్లకు మాత్రమే అన్నా కాబట్టి ఆడవాళ్లు చదివే వుంటారు. వెంటనే మర్చిపొమ్మని ప్రార్థన.

'కము్మ...కమ్మ...మై డీరు..' ప్రారంభించాను.

రమ్మ రమ్మ అన్నా బాగుంటుంది. అరె! తెలుగు ఇంగ్లీషు ఒకేలా వుందే!

'కమ్ము మై నైపు డార్లింగూ' మళ్లీ అన్నా.

ఏమిటో డార్లింగు. గోంగూరలాగ. సరిగా నోరు తిరగందే! పది రోజులనుంచి కంఠతా పట్టినా సమయానికి ఒక్కటీ గుర్తుకొచ్చి చావటం లేదు.

అయినా ఇంగ్లీషు వచ్చినట్టు నటించొద్దా! తప్పదు మరి,

మె...మె...మా...మే ... మై హార్టు మెల్ట్స్...

అమ్మయ్య మాటాడేశాను.

అయినా ఎంతకూ రాదే. దగ్గరకు వెళ్లి మొహం పైకెత్తాను.

నాది కాదు సురేఖది.

కళ్లనిండా నీళ్లు. కంగారుపడ్డాను. నేనేమీ అనలేదే.

ఇంగ్లీషుకూడా బానే మాటాడానే, తప్పులు పట్టేసిందా ఏమైనా ?

'మోసం జరిగిపోయింది...' వెక్కిళ్ల మధ్యంది.

నా గుండె గుభేలుమంది నా సంగతి తెలిసిపోయిందా ?

ఎవరు చెప్పుంటారప్పుడే. బాబాయి గాడే అయ్యుంటాడు.

'నన్ను మోసంచేసి...' ఆగింది.

పెళ్లి చేసుకున్నావు దుర్మార్గుడా. ఆడపిల్లల జీవితంతో ఆటలాడుతావుటా అంటుందా.

'నన్ను క్షమించు' కిటికీవైపు నడిచాను.

'నన్ను విడిచిపోకండి' అంది ఏడుస్తూ.

నాకేం అర్థం కావటంలేదు. ఇన్నాళ్ళ ఈ రోజు ఎప్పుడొస్తుందా అని కాచుకున్న నేను ఈరోజు త్వరగా గడిచిపోతే బాగుండు నా భగవంతుడా అనుకున్నాను.

పూర్తిగా ఏడ్చినా బాగుండును మధ్య మధ్య ఏడుపులతో అసలర్థం కావటం లేదు.

కొంచెం ధైర్యం చిక్కపట్టుకొని 'అసలేమయిందో చెప్పు' అనునయంగా అన్నాను.

నాకు తెలుసు ఏమని తిడుతుందో. అయినా అడిగాను. 'నేను చదువుకున్న దానినని అబద్ధం చెప్పి మీకిచ్చి పెళ్లి చేసారు. మీరు చ దు వు కు న్న వా రు. సంస్కారం...' ఇంకా ఏదో అంటూంది. కళ్లు తిరిగినట్టయి అమాంతం మంచం మీద కూలబడ్డాను.

బాబోయ్! బచ్చేట్టు
సూది గుచ్చారు – డాక్టర్!!



వారఫలం

11-7-1969 శుక్రవారం మొదలు
17-7-1969 గురువారం వరకు

మేషం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగ మాటాలు తగవు. స్థిరాస్థి వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. మిత్రులకు సహాయం చేయగలరు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిథునం: మీ చాకచక్యమే అన్ని వ్యవహారాల్లోను అభివృద్ధిని సాధించగలదు. వృత్తిలో నూతనావ కాశాలు లభిస్తాయి. సాటివారిలో గౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. నూతన వ్యవహారాలు లాభించగలవు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కర్కాటకం: వారంప్రారంభంలోనే అన్నివ్యవహారాల్లోను చికాకులు యేర్పడి తరువాత సర్దుకొంటాయి. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. అధికవ్యయం జరుగుతుంది. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉండదు. అలంకార వస్తువులు కొంటారు.

సింహం. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారంమధ్యలో ఆకస్మికంగా చికాకులకు గురికాగలరు. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధికవ్యయం జరుగుతుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

కన్య: అన్ని వ్యవహారాల్లోను గౌరవప్రాబల్యాలు బాగా ఉంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి.

స్త్రీలకు—దైవకార్యాలు నెరవేరతాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు.

తుల: వ్యాపారంలో ఆదాయం బాగా ఉంటుంది. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. మిత్రులకు సహాయం చేయగలరు. స్థిరాస్థి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

స్త్రీలకు—సంతోషకరమైన వార్తలను వింటారు సాటివారిలో గౌరవం లభిస్తుంది.

వృశ్చికం: కొన్ని వ్యవహారాల్లో మీరు అనవసరమైన శ్రమకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆందోళన కలుగుతుంది. వారంమధ్యలో వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది.

స్త్రీలకు—అధికవ్యయం జరుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. వారంమధ్యలో అన్ని వ్యవహారాల్లోను చికాకులు యేర్పడతాయి. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ఆందోళన కలుగుతుంది.

మకరం: ఇతరుల నిమిత్తం మీరు శ్రమ పొందవలసి వస్తుంది. వృత్తిలో శ్రమ మీద స్వల్పాభివృద్ధిని సాధించగలరు. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందగలదు.

స్త్రీలకు—ఆరోగ్యం బాగా ఉంటుంది. సాటివారితో మాటపట్టింపులు తగవు.


కుంభం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ప్రయాణాలు కొంచెం శ్రమ మీద ఫలిస్తాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

స్త్రీలకు—నూతన విషయాలను తెల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం: సామాన్యమైన పనులకు కూడా విశేషమైన కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. వారంమధ్యలో సాహసముతో కూడిన వ్యవహారాలు లాభించగలవు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది.

స్త్రీలకు—బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

—మహేష్



సీరియల్



బ్రతుకు బాట

పి. సత్యవతి

జరిగిన కథ

మాధవరావు, విమల, రఘుపతి, సుమిత్ర అన్నపూర్ణమ్మగారి సంతానం. తండ్రి చనిపోవడంతో కుటుంబభారమంతా మాధవరావుమీద పడుతుంది. మాధవరావు భార్య ఇందుమతి. కొడుకు విశ్వనాథం. సంసారాన్ని ఈదుకుంటూనే తమ్ముడు రఘుపతి, చెల్లెలు సుమిత్ర పెళ్ళిళ్ళ చెయ్యాలని సంబంధాలు చూస్తాడు. కాని, దూరంగా వుండి ఉద్యోగం చేసుకుంటున్న రఘుపతి కులాంతర వివాహం చేసుకుంటున్నట్టు రాస్తాడు. దాంతో మాధవరావు కృంగిపోతాడు. మాధవరావు అంగీకారంతో సుమిత్ర కాలేజీలో చేరుతుంది. అక్కడే ఆమెకు కుముదినితో పరిచయమవుతుంది. తల్లి చావు బ్రతుకుల్లో వున్నప్పుడు భార్యతోసహా చూడ్డానికి వచ్చిన రఘుపతిని వెలివేసినట్టు చూస్తారు. అనుకోకుండా మాధవరావుకు సుబ్బలక్ష్మి తటస్థపడుతుంది. ఆమెకు సాయం చేయాలనిపిస్తుంది. ఇందుమతి కూడా అందుకు అంగీకరిస్తుంది. తమ యింట్లో ఒక పోర్షను ఖాళీచేసి ఆమెకిస్తారు.

7

ఎంత ఎండవున్నా సాయంత్రానికల్లా చల్లనిగాలి తిరుగుతుంది హైదరాబాద్‌లో. వాకిట్లో పూల మొక్కలమధ్య కుర్చీలు వేసింది పనిమనిషి.

'హాట్‌డ్రింక్ కావాలా! కూల్‌డ్రింకా!' అని పరిహాసం చేసింది కుముదిని గాజు గ్లాసులు టీపాయ్‌మీద పెట్టి—

'అంతదాకా రాలేదులే నేను — అసలే నెడ్రప్రాంతంనుంచీ వచ్చాను— ఎండాకాలం —కూల్‌డ్రింకే కావాలి — హైదరాబాద్ వచ్చాక హాట్‌డ్రింక్స్ అలవాటైనట్లున్నాయి నీకు!' అన్నది సుమిత్ర.

'ఇంకా లేదులే...' అంటూ గ్లాసులో షర్బత్ పోసింది కుముదిని—

'అవును బావగారొచ్చాక—ఆయన ఫారిన్ నుంచీ వస్తారు కదా! అలవాటయ్యే వుంటుంది—' అన్నది సుమిత్ర హాస్యంగా.

'నాకెందుకో ఆయన్ని చేసుకోవాలని లేదు సుమిత్రా! అతనికక్కడే ఉద్యోగం వచ్చే సూచనలున్నాయని నిరుడు వ్రాశాడు. ఉద్యోగం వచ్చిందని మొన్నీమధ్య వ్రాశాడు. —ఏం వ్రాసినా నేనతనితో సరిపెట్టుకు పోలేనేమో అనిపిస్తోంది—' అన్నది కుముదిని వెంటనే.

'ఎప్పుడు వ్రాసినా గర్ల్‌ఫ్రెండ్స్ గురించీ కాక్‌టైల్ పార్టీలగురించే! నాకు అసూయలేదు సుమిత్రా! కానీ అలాంటి వాళ్ళంటే నాకు గిట్టదు. అమ్మాయిలతో స్నేహం వుండొచ్చు — పార్టీలకు వెళ్ళొచ్చు—కానీ ఇతను కేవలం స్నేహంతో సరిపెట్టుకోగల మనిషికాదు — నేను ఎస్సెల్సీ చదివేటప్పుడే నన్ను రెండు మూడుసార్లు భుజం మీద చెయ్యి వేయబోయాడు — ఇంకా అతనిమీద చాలా రిపోర్ట్సు వినేదాన్ని — అందుకే నాకు అసహ్యం—' అన్నది కుముదిని మళ్ళీ —

'మీనాన్నగారికి ఈవిషయం చెప్పావా?' అనడిగింది సుమిత్ర.

'చెప్పడానికి భయం అనిపిస్తుంది సుమిత్రా! ఆయన బాధపడతారని — పదిహేనువేలదాకా యిచ్చారు బావ చదువుకు గానీ, ఫారిన్ వెళ్ళడానికిగానీ! కానీయ్! ఇప్పుడవన్నీ ఎందుకు! నువ్వేం చెయ్యాలనుకుంటున్నావ్?'

'చదువుకునే అవకాశం యింక లేదు కుముదినీ — ఉద్యోగంకోసం ప్రయత్నం చెయ్యాలి— మీనాన్నగారు నాకేమైనా ఉద్యోగం యిప్పించగలరేమో అడగాలని వుంది—' అన్నది సుమిత్ర వెంటనే.

'నాన్నగారు చెయ్యగలిగితే నీకన్న ఎవరికి సాయం చేస్తారు! తప్పకుండా అడుగుదాం—ఇక్కడే దొరికితే మరీ నయం! మా ఇంట్లో వుండవచ్చును—' అని ఆశగా చూసింది కుముదిని.

దక్షిణంనుంచీ వచ్చే చల్లని గాలిలాగే స్నేహితులమధ్య చక్కనిమాటలు దొర్లిపోయాయి. మూడేళ్ళ ఎడబాటులో తామిద్దరికీ కలిగిన అనుభవాలు, ఎదుర్కొన్న సంఘటనలు, రూపొందించుకున్న భావాలు కలబోసుకున్నారు.

సుమిత్రకి అక్కడవుంటే హాయిగా వుంటుంది. చల్లగా వుంటుంది. కుముదినికి సుమిత్రతో మాట్లాడుతూ వుంటే సుఖంగా వుంటుంది.

పదిరోజుల్లో తిరిగి వెళ్ళాలని వచ్చిన సుమిత్ర రిజల్ట్సు పడే వరకూ అక్కడే వుండి పోయింది.

'అమ్మో! నువ్వెళ్ళద్దు' అని గోలచేసే వాళ్ళు కుముదిని చెల్లెళ్ళు.

సందేహాత్మకంగా పేపర్లు వ్రాసిన వాళ్ళకి రిజల్ట్సుని గురించిన సందేహం వుంటుంది. బాగా వ్రాసిన వాళ్ళకి ప్యాస్ అయి తీరుతామన్న నమ్మకం వుంటుంది. సుమిత్రకి క్లాస్ వచ్చింది.

కుముదిని సెకండ్‌క్లాసులో ప్యాసయింది. ఆరోజున సుమిత్రని తండ్రి దగ్గరికి తీసుకుని వెళ్ళి ఉద్యోగం సంగతి ప్రస్తావించింది కుముదిని.

'మా స్నేహితులది ఆఫీసు ఒకటి వుంది 'టీ' డిస్ట్రిబ్యూషన్ ఆఫీసు. అందులో రెండు మూడు వేకన్సీలున్నాయని మొన్న తెలిసింది. ప్రస్తుతం దాన్లో చేరు తరవాత ఏదైనా మంచి ఫరంలో నెమ్మదిగా

సంపాదిద్దాం—' అన్నారాయన, ఫ్రెండ్‌కి టెలిఫోన్ చేసి.

'అవును చేరిపో! సుమిత్రా! ప్రస్తుతం' అని సలహాయిచ్చింది కుముదిని.

ఉద్యోగంలో చేరేముందు ఒకసారి అన్నయ్యనీ వదినెనూ పిల్లలనూ చూసి రావాలని వున్నది సుమిత్రకి. కానీ ఎలాగ వెళ్ళడం! తెచ్చిన డబ్బు ఖర్చయిపోయింది. వెళ్ళడానికి వుందిగానీ, తిరిగి రావడానికి లేదు. పిల్లలకి ఏమీ తీసుకెళ్ళకుండా రిక్త హస్తాలతో అసలు వెళ్ళలేదు తను.

అందుకే నెలజీతం తీసుకుని వెళ్ళాలనుకుంది.

తనకిక్కడ ఉద్యోగం దొరికినట్లు వ్రాసిన ఉత్తరానికి పెద్దన్న దగ్గరనుంచి వచ్చిన జవాబు యిది.

'నీకు హైదరాబాద్‌లో ఉద్యోగం దొరికినందుకు సంతోషం. తెలివి కలవాళ్ళకి ఎందుకు దొరకవు ఉద్యోగాలు ! విశ్వానికి విశాఖపట్నంలో బి. ఇ. లో సీటు వచ్చింది. హాస్టలు ఖర్చు దండుగ అని బాబాయిగారి ఇంట్లోనే వుంటున్నాడు. ఏది ఏమైనా చాలా ఖర్చు కదా! సావిత్రి పి. యు. సీ. లో చేరింది. నా పని చాలా అవస్తగా వుంది. సావిత్రిని కాలేజిలో చేరవద్దంటే వినలేదు. ఈ ఇద్దర్నీ ఒక్కసారెలా చదివించాలో తెలియడంలేదు. సుబ్బలక్ష్మి కొడుక్కి టైపిస్టు వుద్యోగం దొరికింది. రాత్రి కాలేజిలో చదువుతున్నాడు. మీ వదినె యిప్పుడు అందరికీ బట్టలు కుట్టి డబ్బు వసూలు చేస్తున్నది. అయినా ఈ చదువులెలా వెడతాయో తెలీక అయోమయ అవస్తలో పడిపోయాను—'

ఇక చదవలేక పోయింది సుమిత్ర. కష్టాలను భూతద్దంలోనుంచి చూసి జడుసుకోడం కొందరికి అలవాటు. వున్న కష్టాలను మర్చిపోయి కులాసాగా తిరగడం మరికొందరి అలవాటు. అన్నయ్య వెళ్ళబోసుకున్న బాధ ఎందుకనో సుమిత్ర సానుభూతిని సంపాదించలేక పోయింది.

ఆఫీసు వాతావరణం అంతా కొత్తగా వుంది. ఆఫీసు చాలాదూరం. రెండుబస్సులు మారి వెళ్ళాలి.

అందుకని తొమ్మిదింటికే భోజనం చెయ్యాలి. హాస్టల్‌కి కొంచెందగ్గర ఆఫీసు.

'ఈ నెల ఇక్కడేవుండు సుమిత్రా ! తరవాత హాస్టల్లో చేరవచ్చునులే. మేం పరాయివాళ్ళమూ ఏమిటి!' అని కోప్పడ్డారు కుముదిని తల్లి.

'బస్‌ఛార్జికి ఈ డబ్బు నీదగ్గర వుంచుకో సుమిత్రా! తరవాత ఇద్దుపు



గానిలే-నువ్వేమో ఉద్యోగస్థురాలివి— నేనే ముంది ఆఫ్టరాల్ స్టూడెంట్ — ఇవ్వలేక పోతావా!' అని పదిరూపాయల కాగితాలు కొన్ని సుమిత్ర హ్యాండ్‌బ్యాగ్‌లో వేసింది కుముదిని.

ప్రేమించడం, ప్రేమింపబడడం తప్ప మరో లౌక్యం ఎరగని ఆ కుటుంబం సంస్కారాన్ని ఎన్నోసార్లు అభినందించుకుంది సుమిత్ర.

వాళ్ళకీ తనకీ మధ్య వున్న ఈ ఋణానుబంధం ఎన్ని జన్మలదో!

ఆఫీసు మేనేజరు మధ్య వయస్కుడు. మంచివాడే. ఇద్దరు గుమాస్తాలు, ప్యాకర్, ప్యూన్ వున్నారు. సుమిత్ర మేనేజర్ గారికి ఉత్తరాలు టైప్‌చేసి పెట్టేది. కరస్పాండెన్స్ అంతా ఆవిడే చేసేది. పని తక్కువగానే వుండేది. జీతం రెండొందలు.

జీతం తీసుకోడం, అందులోనూ జీవితంలో మొదటిసారిగా తన కష్టార్జితాన్ని అందుకోడం ఒక విచిత్రమైన అనుభవం. ఆఫీసులోనుంచి బయటపడి హుషారుగా ఇంటికి రాబోతూవుంటే చటుక్కున కుముదిని తనకిచ్చిన డబ్బు జ్ఞాపకం వచ్చింది. తిరిగి తీసుకోదనీ జ్ఞాపకం వచ్చింది. లేత నీలంరంగు ఒరీ చీరె ఒకటి ఆమెకోసం తీసుకుంటూవుంటే కాలేజిలో చేరిన సావిత్రి జ్ఞాపకం వచ్చింది. సావిత్రికొక పరికిణీ, ఓణీ, వదినెకొక పట్టుజాకెట్టూ తీసుకుంటే జీతంలో సగం అయిపోయింది.

బ్రతుకు బాట

ఇక అక్కడికివెళ్ళే ఆలోచన కట్టిపెట్టేసి బట్టలు పోస్టులో పంపేసింది.

'ఇంకో రెండునెలలు మాఇంట్లోవుండు సుమిత్రా! ఇంత సడెన్‌గా నువ్వు వెళ్ళిపోతే మేం వుండలేం!' అని చెయ్యిపట్టుకుంది కుముదిని.

తన ఆర్థికపరిస్థితి అందుకు తగ్గట్టుగానే వుండడంవలన వొప్పుకోక తప్పలేదు సుమిత్రకి.

తను పంపిన బట్టలు అందుకుని మాధవరావు చెల్లెలికి వ్రాసిన వుత్తరంలో—

'సుమిత్రా, మాకు నువ్వేమీ కానుకలు పంపవద్దు. పాపం విశ్వం చాలా అవస్థ పడుతున్నాడు అక్కడ. నీకెప్పుడైనా వుత్తరంవ్రాస్తే వాడికిపాకెట్, యాభయ్యో పంపుతూ వుండు. వాడికి నువ్వంటే చాలా ఆపేక్ష. నీకూ అంతేనని నాకు తెలుసు. అందుకని వ్రాశాను—' అని వున్నది. అది చదివి అలాగే నిలబడిపోయింది సుమిత్ర.

'మీకేం మీరు బాదరబందీలేం లేనివాళ్ళు. వచ్చిన డబ్బు అంతా చీరెలకీ తల పిన్నులకీ ఖర్చుపెట్టుకుంటారు! మాకు ఇంట్లో ఎన్ని బాధ్యతలు?' అని తన కొలీగ్ కృష్ణమూర్తి జీతం తీసుకుంటూ కామెంట్ చెయ్యడం జ్ఞాపకం వచ్చింది సుమిత్రకి.

నిజానికి తనకిప్పుడు బాధ్యతలేమీ లేవు. రెండేళ్ళో, మూడేళ్ళో ఉద్యోగంచేసి డబ్బు కూడబెట్టుకుని ఎం. ఏ చదవాలనేకోరిక ఈమధ్యనే కలిగింది. ఎలా డబ్బుకూడబెట్టగలదు? అలా అనుకునేసరికి ఆమెలో కొంత సంచలనం కలిగింది. చిన్నన్నయ్య కూడా ఇలాగే అనుకుంటే తనకీ చదువూ, ఉద్యోగం వచ్చేవేనా? వెంటనే విశ్వానికి వుత్తరం వ్రాసింది. 'నీకెప్పుడైనా డబ్బు కావాలంటే నాకు వ్రాయి విశ్వం— ఏమి సిగ్గుపడకు!' అని.

తరువాతనుంచీ నెలకి యాభైరూపాయలు పంపడానికి నిర్ణయించుకుంది. ఆ నిర్ణయంతో ఆమె బడ్జెట్‌లో కొట్టవచ్చినట్టు లోటు కనపడింది. ఎన్నాళ్ళని తను కుముదిని ఇంట్లో ఉచితంగా వుండడం! పేయింగ్ గెస్ట్‌గావుంటే తనకీ, వాళ్ళకీ కూడా బాగుంటుంది. హాస్టల్ ఫీజుకన్న వాళ్ళేం ఎక్కువ తీసుకోరుగా!

'వుంటే గెస్ట్‌గావుండు! లేకపోతే వెళ్ళిపో! మాకు పేయింగ్‌గెస్ట్‌లు వద్దు' అని కోపంతో అరిచింది కుముదిని.

'అమ్మాయ్! మా అమ్మాయిల్లో నువ్వొకదానివి-నువ్వు వెళ్ళవద్దు-ఇక్కడే వుండు' అన్నారు వాళ్ళ నాన్నగారు.

చెప్పడానికేమీ మిగలని సుమిత్ర, వాళ్ళ కోసం నెలకి యాభై అరవై రూపాయలు ఖర్చుపెట్టాలని నిశ్చయించుకుంది మనస్సులో.


ఎప్పుడూ ఏదో ఒకటి కొనిపడేస్తూ వుండే సుమిత్రని వారించడం, మానుకున్నారు చివరికి వాళ్ళు.

ఆఫీసునుంచీ వచ్చే దారిలో ఇద్దరు కాన్వెంటు స్టూడెంట్సుకి ట్యూషన్ కుదుర్చుకుంది సుమిత్ర. యాభై రూపాయలకి. నెలకి యాభై బ్యాంకులో వేసుకునేది. అప్పటినుంచీ మనస్సు తేలికపడింది. విశ్వానికి చేసే సాయానికి అన్నయ్య కృతజ్ఞత చెబుతూ వ్రాశాడు.

* * *

ఆఫీసులన్నీ మూసే వేళ సిటీ బస్సుల్లో రద్దీ, త్రోసుకోడాలూ, పరుగెత్తడాలూ, నగరంలో మనుష్యులకి బాగా అలవాటయిన పద్ధతులే.

ఆ రోజు సుమిత్ర బస్‌స్టాప్ దగ్గర అరగంట నిలబడ్డా, ఆరుబస్సులు పోయాయేగానీ ఒకటీ ఆమెకి చోటివ్వలేదు—





అలసటకి ముఖంనిండా చెమట పట్టేసింది. రిక్షాలో వెళ్లా లనిపించలేదు — తనతోపాటు అతనూ నిలబడే వున్నాడు. అతను బ్యాంక్‌లో పనిచేస్తాడని తెలుసు సుమిత్రకి. అతన్ని ఆరునెలలుగా బస్ స్టాప్‌లో చూస్తూనే వుంది. తనని చూసి 'విష్' చేస్తున్నట్లు నవ్వుతూ వుంటుంది అతని వదనం.

చాలా సేపటినుంచీ తనని పలకరించడానికి అతను ప్రయత్నిస్తున్నాడని గ్రహించింది సుమిత్ర.

'నిలబడితే కాళ్ళునెప్పులు పుడతాయి, అలా హోటల్‌కివెళ్లి కాఫీ తీసుకుందాం రండి — ఇంతలో కొంచెం రద్దీ తగ్గుతుంది' అన్నాడతను చివరికి.

సుమిత్ర ఆశ్చర్యపడలేదు. కోపమూ రాలేదు ఆమెకి. అతనెప్పుడో తనని పలకరిస్తాడని ఆమెకి తెలుసు.

'పదండి వెడదాం' అన్నది ధైర్యంగానే.

'థాంక్స్' అన్నాడు బసవరాజు. ఐస్‌క్రీంకి ఆర్డరిస్తూ అతను అన్నాడు;

'మీపేరు సుమిత్రకదూ? టీ ఆఫీసులో ఉద్యోగం — వుండడం స్నేహితురాలి యింట్లో! ఆవిడ ఎం. ఏ. స్టూడెంట్— అని.

'మరే! మీకు తెలీందేం వుంది!' వెక్కిరింపుగా అన్నది సుమిత్ర.

'కొందరిని గురించి తెలుసుకోడం ఇష్టంగా వుంటుంది.'

'ఎందుకనో!'

'ఫలానా అందుకని చెప్పే శక్తి నాకు లేదు సుమిత్రాదేవీ! మిమ్మల్ని పలకరించాలని ఎప్పటినుంచో కోరిక!'

'అందుకని ఐస్‌క్రీం పెట్టిస్తున్నారా! మీ రొక్కరేవెళ్లి తింటే బావుండేది!!'

'కంపెనీ లేనిదే నేనెక్కడికీ వెళ్లను— సరేగాని నన్ను గురించిన వివరాలు అడగరేం? నేను స్టేట్‌బ్యాంక్‌లో పనిచేస్తున్నాను. నాలుగొందలు జీతం వస్తోంది. ఇంకా పెళ్లికాలేదు—మా వూరు కృష్ణా జిల్లాలో వుంది. వెజిటేరియన్‌ని—'

'ఆపండి బాబూ! నేను మిమ్మల్ని ఇంటర్వ్యూ చెయ్యడానికి రాలేదు — గబగబా ఐస్‌క్రీం తినండి పోదాం — నాకు పనుంది—' అన్నది సుమిత్ర అతన్ని మధ్యలో ఆపేసి.

బ్రతుకు బాట

'మిమ్మల్ని ఆరునెలలనుంచి చూస్తున్నాను—అప్పటినుంచీ మీతో మాట్లాడాలని—అప్పటికన్న ఇప్పుడు బావున్నారు — ఈ నూరునీళ్లకి చాయవచ్చింది. కొంచెం పళ్ళా వచ్చింది —' అతను మాట్లాడడం ఆపే ప్రయత్నం చేయడంలేదు—

'మాదేవూరేమిటి!' అని వెక్కిరించింది సుమిత్ర.

'బెజవాడ—' అన్నాడు బసవరాజు తకీమని. మరి కొంచెం సేపు ఆగి, 'యిష్టమున్న వ్యక్తిని గురించిన వివరాలు కనుక్కోడం ఏమీ కష్టం కాదు—వాటంతటవే తెలిసిపోతాయి— మా ఇల్లు చిక్కడపల్లిలో — ఓ ఆదివారం రాకూడదూ! భయం అయితే కుముదినిగారిని తీసుకు రండి. పోస్టాఫీసు దగ్గరే—' కళ్లల్లో మర్యాద కురిపిస్తూ అడిగాడు.

తల వంచుకుని కూర్చుంది సుమిత్ర.

ఆరడుగుల చామన చాయ విగ్రహం. ప్రబంధ నాయకులకీ సినిమా హీరోలకీ వుండవలసిన లక్షణాలు లేకపోయినా, చూడగానే స్నేహితుడనే నమ్మకం కుదిరే చిరునవ్వు, తీవీ వున్నాయతడికి. అమాయకత్వం, నిజాయతీ అతని కళ్ళల్లో కనపడతాయి. అతన్ని చూస్తూ వుంటే, సుమిత్రకి కుముదినితో మాట్లాడినట్లే అనిపించింది కానీ మరో భావం కలుగలేదు.

'ప్లీజ్— ఆదివారం రండి—నేనొక్కడినే వుండను— కుముదినిగారూ, మీరూ రండి—' అతను మళ్లీ అన్నాడు. ఆ కంఠంలో ఆహ్వానం వుంది కానీ అర్థింపు లేదు.

ఆదివారం మా ఫ్రెండ్ చెల్లెలి బర్త్ డే—అందుకని మేము రాలేం. మరోసారి వస్తాం లెండి థాంక్స్' అన్నది సుమిత్ర లేస్తూ.

'అలా కాదు— స్నేహం సాప్తపదీనం అన్నారు. మనిద్దరం ఏడడుగులేమిటి డెబ్భయి అడుగులు కలిసి నడిచాం—కనుక మీరు నా మాట కాదనకూడదు—'

అబిడ్స్ సెంటర్‌లో సుమిత్రని బస్సెక్కిస్తూ 'నన్ను జ్ఞాపకం వుంచుకోండి' అన్నాడు బసవరాజు. అతని కంఠంలో ఆర్ద్రతకి ఆశ్చర్య పడింది సుమిత్ర.

ఇలాటివి తనూ చూస్తూనే వుంది ఎప్పటినుంచో. నగరాల్లో సిటీ బస్సుల్లో రోజూ తారసపడే వాళ్ళు అనేకమంది. ఒక ప్రేమకి రావడం వలన అనేక మంది ఇలా బస్సుల్లో కలుస్తూనే వుంటారు. కానీ ఈ బసవరాజు చాలా విచిత్రమైన వ్యక్తిలా వున్నాడు. అతని ప్రవర్తన తన జీవితంలో కలిగే సంచలనాన్ని గురించి ఆలోచించింది సుమిత్ర. బస్సు [illegible] స్సులో కూర్చుని క్రింద నడిచే మనుష్యులని చూస్తూ.

'ఇవాళ చాలా హుషారుగా వున్నావే! ఏమిటి కథ?' అని అడిగింది కుముదిని సాయంత్రం.

'ఏమీలేదు...' అనేసింది సుమిత్ర. అలా అన్నప్పుడు ఆమె కళ్ళ ఎదుట బసవరాజు విగ్రహం క్షణం సేపు కదిలి అదృశ్యమైపోయింది.

'ఏమీ రొమాన్స్?' అంది మళ్ళీ కుముదిని.

'రొమాన్సూ లేదు ఏమీలేదు. పద — కాసేపు క్యారమ్స్ ఆడుకుందాం' అని వరండాలోకి దారి తీసింది.

'సుమిత్రక్కా మధ్యాహ్నం నీకు రెండు ఉత్తరాలొచ్చాయి—' అని గబగబ పరిగెత్తుకుంటూ వచ్చింది రాగిణి.

ఉత్తరాలు అందుకొంటూ వుంటే జ్ఞాపకం వచ్చింది. తను కాలేజి నుంచి రాగానే ఇలాగే ఉత్తరాలు ఇచ్చేది చిట్టి. ఎన్నాళ్ళయిందో వాళ్ళని చూసి.

ఒక ఉత్తరం మీద ఎడ్రసు చిన్న పిల్లలు వ్రాసినట్లు గజిబిజిగా వుంటే రెండోది విశ్వం దగ్గర నుంచి.

'అమ్మ పోయాక అందరూ స్వతంత్రులై పోయారు. ఎవరి యిష్టాలు వారివై పోయాయి. మీరందరూ చదువుకున్న వాళ్ళు, తెలివిగలవాళ్ళు కనుక మీ జీవితాలు చక్కగా జరిగిపోతున్నాయి. నా అనేవాళ్ళెవరూ అసహాయతలో ఆదుకునేందుకు లేక నేను ఎన్ని అవస్థలు పడుతున్నానో నీకు తెలీదు సుమిత్రా! నువ్వు ఉద్యోగస్తురాలివయ్యావు— అందుకు చాలా సంతోషం. ఒక్కసారి మా వూరు వచ్చి మమ్మల్నిచూసి పో! ఈ మధ్యనే రఘుపతి ఓ వందరూపాయలు పంపించ

పట్టుచీరె కొనుక్కోమని వ్రాశాను. డబ్బేం పాపం చేసిందని తీసుకున్నాను—' ఇలా సాగింది మొదటి ఉత్తరం. విమల తన ఎడ్రెస్ కనుక్కుని ఇన్నాళ్ళకి ఒక జాబు వ్రాయగలిగింది.

'ఈ నెలలో నాన్నగారు నాకు డబ్బు చాలా తక్కువగా పంపారు. అది చాలదు. ఇంతదూరంవచ్చి చదువులో చేరిన తరువాత యిప్పుడు డబ్బుకు వెనుకాడ్డం ఎంత అవివేకమో నీకు తెలుసు. నాకిప్పుడు రెండొందలు అర్జంటుగా కావాలి. బాబాయిని అడగాలనిలేదు. అడగడానికి ధైర్యం చాలదు. నువ్వెలాగైనా పర్దాలి చిన్నత్తా! ఆ నమ్మకంతోనే ఈ ఉత్తరం వ్రాస్తున్నాను—'

రెండు ఉత్తరాలూ చదవగానే ఉత్సాహమంతా నీరు కారిపోయింది.

జీవితంలో ఆడవాళ్ళు చాలా రకాలైన అవస్థలు అనుభవించాలి కాబోలు.

ఒక వయస్సులో పెళ్ళిచేసుకుని అత్తవారింటికి వెళ్ళిపోయిన స్త్రీ ధనాన్ని ఎవరూ అపేక్షించరు. కాని, అదే ఉద్యోగిని అయిన స్త్రీ ధనాన్ని తమకు హక్కున్నట్లు అనుభవించాలని చూస్తారు. ఆ స్త్రీకి ఇంక పెళ్ళిసంసారం, సుఖ జీవనం ఏమీ అవసరం వుండవనీ, యంత్రంలాగా సంపాదించి, చుట్టూవున్న వాళ్ళకి పెట్టడమే వాళ్ళ జీవనమార్గమనీ అనుకుంటారు కాబోలు! పెద్దవాడు, వివేకి, అయిన మాధవన్నయ్య విశ్వంచేత తనకి లాంటి జాబులు వ్రాయించడం సహించలేక పోయింది సుమిత్ర.

పగలంతా ఆఫీసులోవుండి, సాయంత్రం ట్యూషన్లు చెప్పిడబ్బు దాచుకుని ఎం. ఏకి వెడదామనుకుంటే ఇలాంటి ఉత్తరాలొకటి మధ్యలో!

విమలక్క వ్రాసిన ఉత్తరంలో అంతరార్థం గ్రహించలేకపోలేదు తను.

'ఏం మనుష్యులు!' అనుకుంది విరక్తిగా. అలాగని ఎక్కువసేపు అనుకోలేదు ఆమె. జాలిగా తనని 'చిన్నత్తా' అని పిలిచే విశ్వం వదనాన్ని తలా మర్చిపోగలదు.

నాలుగేళ్ళు కళ్ళు మూసుకుంటే విశ్వం చదువైపోతుంది. అప్పుడు చదవకూడదా ఎం. ఏ!

'అవును—అప్పుడతను ఇంజినీరై నీకు డబ్బు పంపుతాడు. యూనివర్సిటీలో చేరుదూగాని!' అని కసిగా వెక్కిరించింది కుముదిని.

'ఇంకేం నువ్వు లెక్చెరరూ, వాడు ఇంజినీరూ! ఇగ్గదరూ కలిసి నన్ను చదివించండి' అంటూ నవ్వేసింది సుమిత్ర. మర్నాడే బ్యాంకులో రెండొందలు డ్రాచేసి అతనికి పంపించింది. మరో యాభై రూపాయలు విమలకి పంపుతూ మరో రెండు నెలలకి వస్తానని ఉత్తరం వ్రాసింది.

పోస్టాఫీసులో నుంచి బయటికి వస్తూవుంటే బసవరాజు కనిపించాడు.

'హలో—మీరు ఈ టైములో ఇలా—' అన్నాడు నవ్వుతూ—

'ఎందుకు దయచేశారనా?' అని ఎదురు ప్రశ్నవేసింది సుమిత్ర.

'ఎందుకువచ్చారని ఎలా అంటాను—రండి తాజ్ మహల్‌కి పోయి మాట్లాడుకుందాం—'

'డ్రా చేసిన డబ్బంతా మనీ ఆర్డర్లుచేశాను. గెస్టులకి కాఫీలిప్పించడానికి ప్రస్తుతం నా పర్సుకి శక్తిలేదు—' అంది సుమిత్ర బస్‌స్టాప్ దిక్కుగా నడుస్తూ—

'ప్లీజ్—ఇవాళ నేనిప్పిస్తాను రండి—' అన్నాడు బసవరాజు.

'మీకిప్పుడు డ్యూటీ లేదా?' అనడిగింది.

'శనివారం హాఫ్‌డేకదా!' అన్నాడు బసవరాజు హుషారుగా—

అప్పుడు టైంచూస్తే రెండుదాటింది. వాచి చూడగానే బసవరాజు ముఖంలోకి చూసింది సుమిత్ర.

అతను భోజనం చేసినట్లులేదు.

'సారీ—మీరు భోజనంచెయ్యండి—నేను వెళ్ళిపోతాను— లేకపోతే మీకు తోడు కూర్చుంటాను—' అన్నది.

హోటల్‌లో భోజనంచేస్తే ఇంటిదగ్గర తన్నులు తినాలి—ప్రస్తుతం కాఫీయే కర్తవ్యం—'


'మిమ్మల్ని ఆకలితో మాడ్చడం నాకు బావుండలేదు—అదీగాక నేను పర్మిషన్ తీసుకుని వచ్చాను. నేనువెళ్ళాలి. ఏమీ అనుకోకండి' నడుస్తూనే చెప్పింది సుమిత్ర.

'అలాగైతే వెళ్ళండి—' అన్నాడు బసవరాజు స్పోర్టింగ్‌గానే.

తను ఆఫీసునుంచి పర్మిషన్ తీసుకుని వచ్చినమాటైతే నిజమేగానీ, మరీ అంత త్వరగా వెళ్ళాలనే నిబంధన ఏదీలేదు. ఎందుకో అతనితో అబద్ధం చెప్పాలనిపించింది. చెప్పాక 'అయ్యో' అనిపించింది.

ఇంటికి వెళ్ళేటప్పుడు దారిలో పుట్టినరోజు బహుమానం కొనాలని గుర్తొచ్చింది. తనకి భర్తా, పిల్లలూ సంసారం అంటూ ఏదీలేదు. ఒక్కతి. కానీ దేనికీ డబ్బు చాలడం లేదు. ప్రతి నెలలోనూ

"స్పేరు కాదు" గురూ!!



బ్రతుకు బాట

యిచ్చిందీ చివరి రోజుల్లో. ఉద్యోగం చేసే వాళ్ళకి శుభ్రమైన నలగని బట్టలుండాలి. బస్సు ఖర్చులకీ, ఎప్పుడైనా స్నేహితులని సినిమాలకీ, కాఫీకి పిలవడానికీ డబ్బుండాలి. వీటన్నిటికీ తను చాలా పొదుపుగా ఖర్చు చేస్తున్నా వచ్చే జీతమూ, పైన ట్యూషను మీద వచ్చే డబ్బూ కూడా చాలడం లేదు.

మొన్న దీపావళికి కుముదిని లేత గులాబి రంగు సిల్కుచీరె కొనుక్కుంది పంద రూపాయలు పెట్టి. అంత చక్కని చీరె కొనుక్కోవాలని మనస్సు ఊగిసలాడింది. కానీ తెగించలేక పోయింది తను.

ఆలోచనలతో రోజులు మందంగా దొర్లిపోతున్నాయి. తను ఇల్లు కదిలి ఎన్నో రోజులైంది. ఒక్కసారి అన్నయ్యా, వదినెలనీ పిల్లలనీ చూడాలని కోరుతోంది హృదయం. మళ్ళీ వేసవి కూడా రాబోతుంది.

అలా ఆలోచించుకుంటూ అగర్వాల్‌గార మ్మాయిలకి ట్యూషన్ చెప్పేసి బస్సు కోసం వస్తూంటే బసవరాజు ఎదురయ్యాడు నవ్వుకుంటూ—

'హల్లో — నాతో మా ఇంటికి రాకూడదూ ఇవ్వాళ' అన్నాడు గభాలున.

'ఇంత సడెన్‌గా ఆహ్వానిస్తే ఎలా?' అన్నది సుమిత్ర.

'ఎప్పటి నుంచో పిలుస్తున్నాను — వస్తేగా మీరు— ఇవాళ రండి – గుడివాడ నుంచి మా చెల్లెలొచ్చింది — మా అన్నయ్యా వదినే కూడా వచ్చారు. చాలా సందడిగా వుంది. మంచి కంపెనీ—' అన్నాడు,

'నాకు తల నొప్పిగా వుంది — ఇంకో రోజు వస్తాను-సారీ—ఏమీ అనుకోవద్దు—'

'పోనీ నాతో కాఫీ తీసుకోకూడదూ?' నొచ్చుకుంటూ అడిగాడు బసవరాజు.

'బృందావన్‌కి వెడదాం రండి' అన్నాడు చనువుగా కొంచెం ఆగి—

'అలాగే పదండి—' అంది సుమిత్ర.

'మీరేమిటో దిగులుగా వున్నట్టు కనిపిస్తున్నారు —' అన్నాడు హోటల్లో కూర్చున్నాక.

'ఏమీలేదు — మావూరు వెళ్ళిరావాలని అనుకుంటున్నాను వెళ్ళడానికి పదిరోజులు లీవ్ యివ్వనన్నాడు మేనేజరు—ఈ ఉద్యోగం బోర్ కొడుతోంది' అన్నది సుమిత్ర, కిటికీలోనుంచి బయటికి చూస్తూ.

'అన్నట్టు, మీతో ఓ విషయం చెప్పాలనుకున్నాను—మా బ్యాంక్‌లో ఈ మధ్య ఏవో వేకన్సీలొచ్చాయని తెలిసింది. ఇవాళ పేపర్‌లో పడిందట. అప్లై చెయ్యండి. మీకు తప్పకుండా రావచ్చు — రికమెండేషనుందిగా!'

'నొద్దులెండి — మీతోపాటు కాఫీలు త్రాగలేక నా దుంప తెగిపోతుంది—'

'పోని విస్కీ త్రాగకూడదూ!'

'ఇంకా నా స్టేటస్ అంతకి పెరగలేదు గని—వ్యర్థమైన మాటలు మానేసి బుద్ధిగా కాఫీత్రాగి ఇంటికెళ్ళి, చెల్లెలితో క్యారమ్స్ ఆడుకోండి.'

'నిజంగా మీరు అప్లై చెయ్యండి సుమిత్రా! తప్పకుండా రావచ్చు — మంచి స్టార్టింగ్—మీకామాత్రం సలహా యివ్వ తగనా?' అన్నాడు బసవరాజు సీరియస్‌గా—

'మీతో ఆమాత్రం హాస్యం మాట్లాడ తగనా?' అన్నది సుమిత్ర, బిల్లుమీద డబ్బులు పెట్టి.

'మీకు చాలా ఋణపడ్డాను—' అన్నాడు బసవరాజు, ఆ డబ్బులుతీసి సుమిత్ర హ్యాండ్ బ్యాగ్‌లో వేసేసి.

సుమిత్ర ఏమీ అనలేదు—

'నిజంగా మా ఇంటి కెప్పుడొస్తారు!' కళ్ళల్లోకి సూటిగా చూస్తూ అడిగాడు—

'ఎప్పుడో ఒకరోజున—తప్పకుండా !'

'మీతో నింపాదిగా ఒక అరగంటైనా మాట్లాడాలని వుంటుంది. అవకాశం యివ్వరు—నా సంస్కారంమీద నమ్మకం లేదుకాబోలు'

'మీ సంస్కారాన్నిగురించి నాకేం అపనమ్మకాలు లేవు బసవరాజు! నాకు టైం వుండదు. అంతే—'

అక్కడనుంచి బయటికివచ్చాక, జేబులోనుంచి చిన్న ప్యాకెట్‌తీసి, 'ఇది మీకివ్వాలనితెచ్చాను—తీసుకోండి—'

చేయి జాపింది సుమిత్ర.

(ఇంకా వుంది)

గడ్డు సమస్య

వీరిని వీధుల్లో చూస్తూనే ఉంటాము. కాని, చూడగానే తప్పుకునిపోయే అలవాటు మన అందరికీ వచ్చేసింది. ఇది భయంవల్లనా? భయంతోపాటు కుతూహలం, జుగుప్స కలిసి ఉంటాయా? ఏమో! అయితే, ఈ ధోరణి మనలో కలగటానికి వారు బాధ్యులా? కారు. మనం హేతువాదంగురించి మాట్లాడుతాము. వీరి విషయంలోమాత్రం హేతువులేకుండా అసహ్యించుకుంటాము. పేడివారినే కొజ్జాలనికూడా కొందరంటారు. వీరికి సమాజంలో సరయిన స్థానమే లేదు.

ఢిల్లీలో వీరిపేట ఒకటి ఉంది. అందులో మొత్తం 200 మంది పేడివారు ఉంటారు. వారిసంగతి ఎవరూ పట్టించుకోరు. వారిపట్ల స్నేహభావం ఎవరూ చూపించరు. వారిది ఒంటరి జీవితం. వారి ఇళ్ళు ఇళ్ళుకావు; శిధిల గృహాలు. వారి జీవనాధారం యాచకవృత్తి ఒకటే. వారిది ఏ ఊరూకాదు. వారికి ఎవరూ లేరు. దొరికినచోట భోజనం, వీలయినచోట నివాసం—ఇదే వారి జీవితం.

వారు మగవారూ కాదు, ఆడవారూ కారు. రెండు వర్గాలవారూ వారిని దగ్గరికి రానివ్వరు. ఒక్కొక్కసారి, కండలు తిరిగి, వంటినిండా జుట్టు ఉండి, బొంగురు గొంతుకతో ఏ సినిమా నాయికపాటనో పాడుతూ చీరకట్టుకున్న వ్యక్తిని చూస్తే జాలి, బాధా కలుగుతాయి.

వీరు జట్లు జట్లుగా తిరుగుతారు. కొందరు కొన్ని సంగీత వాద్యాలతో తిరుగుతారు. మరికొందరు ఉత్తి డప్పుతో తిరుగుతారు. వారుపాడే పాటలు కఠోరంగా, శ్రుతి తప్పి ఉంటాయి. ఇది వారి మనోవేదనని ప్రతిబింబింప చేస్తున్నదా?

స్థానిక ఆసుపత్రులలో పుట్టుకలని గురించి వారు తెలుసుకుంటూ ఉంటారు. ఎక్కడయినా బిడ్డ పుట్టగానే అక్కడికి వెళ్ళి పాటలుపాడి డబ్బులు సంపాదించుకుంటారు. కాని, క్రమక్రమంగా వారికి ధనంఇచ్చే దాతల సంఖ్యకూడా పడిపోతోంది. బెదిరించి గొడవ చేస్తేగాని వారికి డబ్బులు ఇవ్వటంలేదు జనం.

ఉత్తర ప్రదేశంలోని పేడివారు కుటుంబ నియంత్రణకి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారు. ఈ ఉద్యమాన్ని ఆట పాటలద్వారా కొనసాగిస్తున్నారు. ఢిల్లీలో వారు ఒక యూనియన్ నిర్మిద్దామనుకుంటున్నారు. తమకి జీవనోపాధి కలిగించే బాధ్యత సమాజానిదే నని వారు అంటున్నారు.

సమాజం వారిని క్రూరంగా హింసిస్తోంది. పాఠశాలలలో వారికి స్థానాలు లేవు; అంగళ్ళవారు వారిని చులకనగా చూస్తారు; ప్రభుత్వంలో పనులు ఇవ్వరు; బస్సులలో ఎక్కితే అసహ్యించుకునే వారూ, ఎగతాళి చేసేవారూ అధికం.

ఇక డాక్టర్లలో కొందరు వారికి చికిత్స ద్వారా వర్గ భేదం ఏర్పాటు చేద్దామని ప్రయత్నిస్తున్నారు. ఎక్కువ మంది వైద్యులు వారిని గురించి పట్టించుకోనే పట్టించుకోరు.

ఈ వైఖరే వారి మనస్సులని వికలం చేస్తూ ఉంటుంది. వారి అసభ్య ప్రవర్తనకి ఈ అసహ్యమే, అశ్రద్ధే కారణం. సృష్టి కార్యం వారి వల్ల కాదు. అందువల్ల వారు జాలికీ, సానుభూతికీ పాత్రులు; కాని, జనం వారిని చూసి అసహ్యించుకుంటారు. అవిటివాళ్ళ పట్ల చూపే కరుణ కూడా వారిపట్ల చూపరు. అది వారికీ తెలుసు...


పాత ప్రభువుల కాలంలో వారు జనానాలకి రక్షకులుగా ఉండేవారు. కొన్ని సంవత్సరాల క్రితం వారు పడుపుకత్తెల 'రక్షక భటులుగా' పనిచేసేవారు. ప్రస్తుతపు నిర్బంధనల వల్ల ఇదీ కష్టం అవుతోంది.

పేడివారి పట్ల మన ధోరణి మారాలి. సమాజంలో వారికీ స్థానం ఉందని అందరూ గుర్తించాలి. వీలయినంత త్వరలో తగిన సౌకర్యాలు ఏర్పరచాలి.

—ఉమా బెనర్జీ.



చీర కట్టుకుని సినిమాపాటలు పాడుతూ జీవితం గడుపుతుంటున్న వ్యక్తి.



కోమలి కోరిక

వై. రాంబాబు
శాయి

గార్డు పచ్చజెండా ఊపాడు. ప్లాటు ఫారం మీద పచార్లు చేస్తున్న పోగాళ్లందరూ పెట్టెల్లోకి దూకారు. అంతకు ముందే ఎక్కేసి కూచున్న వాళ్లు తాపీగా సిగరెట్లు వెలిగించారు. బండి కూతేసి బయలు దేరింది.

హనుమంతరావు చేతిలో సిగరెట్టు పక్కని బయటికి విసిరేసి, ట్రావెలింగ్ బేగ్ని కాళ్లతో వెనక్కు తన్ని, గార్డినర్ పుస్తకాన్ని అరవయ్యేడో పేజీలోంచి చదవడం ప్రారంభించాడు.

కోర్టులో వాదన సాగుతోంది.

కోమలి ఒకరు కోటేశు తనయుడ్ని ప్రేమించింది. అతగాడికి ఆ అబలను వివాహమాడేందుకు ధైర్యం చాల్లేదు. అతివ అతి బలవంతం చేసింది. పిచ్చి కోపంతో అతగాడు నే పెళ్లిచేసుకోను పొమ్మన్నాడు. సరిగ్గా ఆ రాత్రే అబ్బాయి యిహలోకాన్ని విడిచి పెట్టేశాడు. అమ్మాయిని పోలీసులు అరెస్టు చేశారు.

హనుమంతరావు డెబ్భై ఒకటవ పేజీలో తొలి అక్షరం ప్రారంభించబోతూ ఆగి, తొడమీద పుస్తకాన్ని జాగ్రత్తగా పడుకోబెట్టి, లాల్చీ జేబులోంచి ఖరీదైన సిగరెట్ తీసి నోట్లో పెట్టుకుని, అగ్గి పుల్లతో నిప్పంటించి ఒక్క గుక్కెడు పొగ పీల్చుకున్నాడు పొగ విడుస్తూ సోయగంగా బెర్తు మీదికి చూచాడు.

త్రీటైర్ స్లీపర్లో ఆ బెర్తు మీద ఒక అందమైన అమ్మాయి సాక్షాత్కరించింది.

హనుమంతరావు కళ్లప్పగించి చూచాడు.

అతగాడు పరీక్షగా చూస్తూ ఉండడం గమనించి సుందరి కూడా చూపు తిప్పింది. ఆ పాప కనుపాపల్లోంచి రెటీనా మీద హనుమంతరావు బొమ్మ పడగానే ఆ బొమ్మ చటుక్కున లేచి కూచుంది. కూచుని, కూలంకషంగా చూచింది.

'హలో!' అని ఎదురుగ్గా కూచున్న అలినీలకుంతల పలకరించినంతట హనుమంతరావుకు మెలకువ వచ్చింది.

'నిజంగా నువ్వేనా?' అన్నాడు కలలో మాట్లాడుతున్నట్లు.

'అదే నేనూ అడగబోతున్నాను. నిజంగా నువ్వేనా?' అని అడిగింది అపరంజిబొమ్మ.

హనుమంతరావు సిగరెట్ బయటికి విసిరేశాడు. గార్డినర్ని పక్కకి తోసేశాడు.

"బాగున్నావా?" అని అడిగాడు.

నాయిక నవ్వింది.

'అతి భయంకరంగా ఉన్నాను. నువ్వు కూడా కులాసాగా ఉన్నావని నీ ముఖవర్చస్సు చెబుతోంది. అది సరే—అయ్యవారేం జేస్తున్నారు? హైదరాబాదులోనే ఉంటున్నారా?'

'హైద్రాబాదులోనే ఫలానా డిపార్టుమెంటులో అసిస్టెంటు డైరెక్టర్‌గా ఉంటున్నాను''

ఒకరి ముఖాలొకరు చూసుకుంటూ కాస్సేపు కూచున్నారు. పెట్టెలో మిగతా జనం పిల్లిద్దరినీ కొంచెం పరీక్షగా పరికించారుగానీ— మళ్లీ ఎవళ్ళ మాటల్లోకి వాళ్ళు జారుకున్నారు.

హనుమంతరావుకు ఆ అమ్మాయి కన్పించగానే ఏదో తెలియని ఆనందం కలిగినట్టుగా అతని ముఖంలో స్పష్టంగా కనిపిస్తోంది. అతను తనమాటల్లో కూడా ఆ అనుభూతినే వ్యక్తం చేశాడు. అతని మాటలకు ఆమె నవ్వింది.

'ఒకసారి నిన్ను చూస్తే బాగుండునని చాలాసార్లు అనిపించింది నాకు. అయినా నువ్వెక్కడున్నావో ఏమో అనుకున్నాను. ఇలా అకస్మాత్తుగా కన్పిస్తావని ఎప్పుడూ అనుకోలేదనుమా!'

'నేనుమాత్రం అనుకున్నానా భారతీ! నిజంగా నాకివ్వాళ చాలా ఆనందంగా ఉంది. అకస్మాత్తుగా తుఫానువట్టి కెంద్రోజాలు సర్వజనాన్నీ గడగడలాడించేసి అంత అకస్మాత్తుగానూ తగ్గిపోయిన తరవాత ఎంత ప్రశాంతంగా ఉంటుందో అంత హాయిగా ఉంది. ఇంత ఆనందాన్ని ఎప్పుడూ ఎరగను' అన్నాడు హనుమంతరావు.

ఆమాట ఏవిధంగా అన్నాడో అతనికే తెలీదు. అనేసిన తరవాత నిజంగా నేనీ మాట అన్నానా అనుకున్నాడు. ఎలా అనగలిగాను అని ఆశ్చర్యపోయాడు.

భారతి ఆమాటకు ఆశ్చర్యపడలేదు. ఏదో ఒకరోజున హనుమంతరావు నోటిమీదుగా అటువంటిమాట వినగలనని ఆమెకు తెలుసు. ఆ అవకాశంకోసమే ... ఎదురుచూస్తూ ఉంది. అనుకోకుండా అటువంటి అవకాశం నేటికి కలిగింది.

'నువ్వు ఒక్కత్తెవే బయలుదేరావేం? ఏం ఆయనకి శలవు దొరకలేదా?' అని అడిగాడతను.

[illegible] ప్రసక్తి రాగానే ఆమె కొంచెం బాధపడుతుందని అనుకున్నాడతను. కాని భారతిముఖంలో అటువంటి ఛాయలేవీ కనిపించకపోవడమే గాకుండా చిరునవ్వు ఆమె అందమైన ముఖంమీద వెలుగుతూండడం గమనించి అతను చాలా బాధపడ్డాడు.

'నేను మా స్నేహితురాలి పెళ్ళికి వైజాగ్ వెడుతున్నాను. ఆయన పెళ్ళికి రానన్నారు. అందుకని ఒంటరిగానే ప్రయాణమయ్యాను'

ఆయన పెళ్ళికి రానన్నారట! అంటే యిద్దరికీ అభిప్రాయ భేదాలున్నాయన్న మాట! లేకపోతే యిద్దరూ వెడితే ఖర్చు ఎక్కువగా అవుతుందని కాబోలు అతగాడు ప్రయాణం మానుకున్నాడు అని ఆలోచించసాగాడు హనుమంతరావు.

'మీకు పిల్లలా?' అని అడిగింది భారతి.

భారతి ప్రశ్నకి అతనేం మాట్లాడలేదు. అతని పరధ్యానానికి ఏ విధంగా భాష్యం చెప్పుకోవాలో భారతికి అర్థం కాలేదు.

ఆమె ఆవిధంగా ప్రశ్నించగానే హనుమంతరావుకు అతని భార్య జ్ఞాపకంవచ్చింది. ఆమె రోగిష్టిమనిషి. ఎప్పుడూ ముక్కుతూ మూలుగుతూ ఉంటుంది. మందు తీసుకోకుండా ఆమెకు రోజు గడవదు. ఎప్పుడూ ఏదో జబ్బుతో బాధపడే భార్యఅంటే హనుమంతరావుకు కొంచెంకూడా విసుగులేదు. ఆమెఎడల అతనికి ఎనలేనిజాలి. ఎప్పుడూ అతనామెతో ఎంతో నెమ్మదిగా మాట్లాడుతూంటాడు. అయినా ఆమెకు భర్తఅంటే చాలాకోపం. ఎప్పుడూ భర్తను కసురుకుంటూ ఉంటుంది. మీ గురించే నా ఆరోగ్యం ఇలా పాడైందని విసుక్కుంటూ ఉంటుంది. ఆమె అలా తిట్టినప్పుడల్లా హనుమంతరావు వెర్రిగా నవ్వుతాడు తప్ప ఏమీ అనడు. అతనిభార్యకు హనుమంతరావు మీద అనుమానం లేకపోలేదు. అతడు తనని ఆస్తికోసం రాజకీయ ప్రాబల్యంకోసం మాత్రమే పెళ్ళిచేసుకున్నాడని ఆమె నమ్మింది. భారతీ హనుమంతరావుల ప్రణయవృత్తాంతం ఆమెకెలాగు తెలిసిందో తెలిసిపోయింది. ఆవిషయం తెలిసినప్పటి నుంచి ఆమె అతని ఎదుట భారతిని ఎన్నో సార్లు ఎన్నోవిధాల తిట్టిపోసింది. ఇప్పటికీ హనుమంతరావు ఆమెదగ్గరకు వెళుతున్నాడని ఆమె అనుమానం. ఎప్పుడైనా రాత్రి ఆఫీసునుంచి యింటికి ఆలస్యంగా వచ్చినరోజున ఆమె అతన్ని నిలదీసి అడుగుతుంది. ఆ జీవుడు నవ్వి ఊరుకుంటాడు.

పిల్లల విషయమై అడిగితే హనుమంతరావు ఇంత ఆలోచిస్తాడని ఆమె అనుకోలేదు. ఎంతకూ అతను మాట్లాడకపోడం చూచి ఆమె కొక అనుమానం వచ్చింది. హనుమంతరావుగారి శ్రీమతికి ఒకరిద్దరు చిరంజీవులు పుట్టిపోతే అతనావిధంగా అమిత విచారంతో మునిగిపోయి ఉండవచ్చునని ఆమె అనుమానించింది.

రైలుబండి సికింద్రాబాదులో ఆగింది. జనం కోలాహలంగా పెట్టె దగ్గర [illegible] చూస్తూ కూచుంది భారతి. హనుమంతరావు ఆమె ప్రశ్నకు ఏవిధమైన సమాధానాన్ని ఇవ్వకుండానే ఆలోచిస్తున్నాడు.

రాజమండ్రిలో హనుమంతరావూ, భారతి కలిసి చదువుకున్నారు. ట్రైనింగ్ కాలేజీ వెనక లేన్‌లో ఆ రెండు కుటుంబాలూ ఉంటుండేవి. రెండు అద్దెయిళ్ళూ అరఫర్లాంగు దూరమున్నా — వాళ్ళిద్దరూ మాత్రం పరిచయమైన కొద్దిరోజుల్లో అతి సన్నిహితులైపోయారు.

హనుమంతరావుకు గతం జ్ఞాపకం వచ్చి మరికొంచెం బాధ కలిగింది.

'అటువంటి స్వర్ణయుగం మళ్ళీరాదు' అనుకున్నాడతను.

ఈ విధమైన ఆలోచనలతో హనుమంతరావు బాధపడుతూ ఉండగా భారతి బయటికిచూస్తూ కూర్చుండిపోయింది. ఆమెకు గతం గురించి బాధగాని వర్తమానంలో వ్యధగాని లేవు. ఆమె చేజేతులా ఏదీ కావాలని అంది పుచ్చుకోలేదు. జీవితం ఎలా నడిచినా అదే ఆనందం అనుకోడం సహజంకాదు. అందరూ ఆ మాదిరి మామూలు జీవితంనుంచి సంతోషాన్ని పొందలేరు.

హనుమంతరావు తన ఆలోచనలనుంచి తేరుకొని, 'మీ ఆయన ఏంచేస్తున్నాడో చెప్పావుకాదు' అన్నాడు.

ఆమాటకు అరవిందదళాయతాక్షి అ[illegible]కగా నవ్వింది.

'నువ్వడిగితే నేను చెప్పకుండా ఉండలేను. వారు ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లో యుడీసీగా పనిచేస్తున్నారు. ఆయనపేరు త్రివిక్రమరావు, అప్పుడప్పుడు నాటకాల్లో వేస్తూంటారు.'

త్రివిక్రమరావు అనగానే హనుమంతరావుకు రవీంద్రభారతిలో చూసిన ఒకానొక నాటకం కళ్లముందు కదలాడింది. చేయెత్తుపాడవు, అందమైన ముఖం, చెప్పుకోదగ్గ నటనాకౌశలంగల త్రివిక్రమరావు జ్ఞాపకాన మెదలగానే హనుమంతరావుకు ఈర్ష్య కలిగింది.

'భారతీ! నీకు నిజం చెప్పకపోవడమేం! మాకు పిల్లల్లేరు' అని చాలా జాలిగా చెప్పాడతను.

అతి మెల్లగా అతను చెబుతూంటే ఆమె విని, మెదలకుండా కూచుంది.

'నువ్వు బియెడ్ అయ్యావుకదా!' అని హనుమంతరావే నిశ్శబ్దాన్ని భంగపరిచాడు.

'అదిప్పుడు బాగానే ఉపయోగిస్తోంది. రోజ్‌లో టీచర్‌గా పనిజేస్తున్నాను. అన్నట్టు మాకూ పిల్లల్లేరు' అని చెప్పిందామె.

ఈవిధంగా సంభాషణ విస్తారంగా మారిపోడంతో విసుగేసి రైలుబండి బయలుదేరింది.

కోలాహలం అణిగిందిగాని, పెట్టెలో జనం సంభాషణ అణగలేదు.

ఇంతసేపూ బెర్తుమీద కూచున్న భారతి కాళ్లు చాపుకు నిపడుకుంది. హనుమంతరావు ఆమెవంకే చూస్తున్నాడు.

కోమలి కోరిక

భారతి నాన్నగారిపేరు నారాయణరావు. ఆయన స్కూలు టీచరుగా పనిజేస్తుండేవారు. భారతి, పద్మ యిద్దరే కూతుళ్లాయనకు. ఒకరోజు సాయంకాలంవేళ హనుమంతరావు యింటికి తిరిగొచ్చేవేళకు నారాయణరావుగారూ, హనుమంతరావు నాన్నగారూ వాలుకుర్చీల్లో కూచుని ఏదో విషయమై మాట్లాడుకుంటున్నారు. హనుమంతరావు పక్కగదిలోంచి ఆ సంభాషణ వినాలని ప్రయత్నించాడు.

'సరేనండి బావగారూ! మీరంతగా పట్టుబట్టి కూచుంటే నేనేమీ చెప్పలేను. ఇక మీయిష్టం' అని చెప్పేసి నారాయణరావుగారు వెళ్లిపోయారు.

సంగతేమిటో హనుమంతరావుకు అంతుపట్టలేదు. ఆమరునాడు భారతి విషయమంతా విశదీకరించింది. పదిహేనువేల రూపాయలకు ఒక్కపైసా తక్కువైనా భారతీ హనుమంతరావుల వివాహం జరగబోదట!

హనుమంతరావు గుండెల్లో రాయిపడింది ఆరోజునుంచి అతను భారతిని కలుసుకోడానికి భయపడ్డాడు. తండ్రికి ఎదురు చెప్పలేదు. చేజేతులా భారతిని వదులుకోలేదు.

ఓ అర్ధరాత్రి అతిప్రశాంతంగా ఆలోచిస్తే హనుమంతరావుకు తండ్రిమాటల్లో పరమార్థం బోధపడింది. ధనం యిరుసుగా ఈ విశ్వప్రపంచమూ నడుస్తున్న వేళ, ప్రేమ అనీ అనురాగమనీ, ఆదర్శమనీ ఏదో వ్యామోహంలో పడిపోయి అవలీలగా సంపాదించగల వేలరూపాయిల్ని మట్టిపాలు చేసుకుని పెళ్లిచేసుకోడంకన్న అవివేకం మరొకటిలేదనిపించిందతనికి. రాజకీయంగా పేరు ప్రఖ్యాతులున్న ఏ పెద్దమనిషి కూతురునైనా పెళ్లిచేసుకుంటే బంగారపుకోడివంటి ఉద్యోగమూ, వేలల్లో కరెన్సీనోట్లూ, ఎక్కితిరగడానికో పెట్రోలు తాగే వాహనమూ సొంతవౌతాయి. అప్పుడు బతుకు అతిసుందరంగా తయారౌతుంది.

ఈ ఆలోచనతో హనుమంతరావు మనస్సు కొత్తరూపం పొందింది.

అదృష్టమో దురదృష్టమో— అతన్ని అల్లుడుగా చేసుకోడానికి ఒక యమ్మెల్యే గారు వర్తమానం పంపించారు. పదిహేను వేల కరుక్కులు హనుమంతరావు తండ్రిగారి చేతిలోపడ్డాయి.

రేపు రాత్రి తొమ్మిదిగంటలకు పెళ్లి అనగా భారతి, హనుమంతరావును ఏకాంతంగా అతని గదిలో పలకరించింది.

'కంగ్రాచ్యులేషన్స్ మిస్టర్ హనుమంతరావ్' అన్న సన్నని కంఠస్వరం విని, వెనుదిరిగి, రాయైపోయాడు హనుమంతరావు. అతనికి నోటమాటలేదు. చెమటపట్టింది.

ఏం అనలేక —'కూచో' అన్నాడు.

'కూచోను. వెళ్లిపోతాను' అంది భారతి.

తలూపాడు హనుమంతరావు.

భారతి మరి కోపం పట్టలేకపోయింది.


'నీకసలు హృదయం ఉందని నాకు నమ్మకం లేదు.' అంది.

హనుమంతరావు నిలువుగుడ్లేసి చూశాడు.

'ఇప్పటికైనా మించిపోయింది లేదు. భారతీ నేనూ ప్రేమించుకున్నామని మీ నాన్నతో చెప్పు. మీనాన్నకోసం నీయిష్టాన్నీ, ప్రేమనీ చంపుకోవలసిన పనిలేదు. డబ్బే ప్రధానం అనుకుంటే, నేను ఉద్యోగంచేసి కూడబెట్టి పదివేలిస్తాన్నీకు.'

అయినా హనుమంతరావేం మాట్లాడ్లేదు.

'ప్రేమించానన్నావు. అంటేఅర్ధమేమిటో తెలుసా నీకు. నమ్మినట్లు నిలువునా ముంచివేయడమే నీ ప్రేమకు లక్ష్యమైతే నేను ఆనందంగా వెళ్లిపోతాను. నీ నోరారా ఆ



మామూలు జలుబు కొంతమంది జనులకు త్వరగా వస్తుంది. కొందరికి రాదు. ఎందువలన?



జలుబుచేయడానికి, ఆకలి లేకపోవడము, అలసట, చర్మము మరియు పళ్ళ జబ్బులు మొదలైన అస్వస్థతలకు విటమినులు మరియు లోహ ధాతువులు లేకపోవడము కారణము కావచ్చును. మీకు విటమినులు మరియు లోహ ధాతువులు క్రమంగా లభించుటకు ప్రతిరోజు ఒక విమ్‌గ్రాన్‌ను వేసుకోండి. విమ్‌గ్రాన్‌లో 11 ముఖ్యమైన విటమినులు మరియు 8 ముఖ్యమైన లోహ ధాతువులు ఉన్నాయి. కనుక దానితో ఆరోగ్యము, బలము, శక్తి మరియు బలమైన రోగనిరోధక శక్తి కలుగుతాయి.

విమ్‌గ్రాన్®

మల్టిపుల్ విటమిన్స్-మినరల్స్ టేబ్లెట్లు

SQUIBB SARABHAI CHEMICALS





ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది.

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నము. దీని లైసెన్స్‌డు ఉపయోగదారులు సారాభాయ్ కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్.

Shilpi SC 4A/69 Tel.

కూడా చెప్పు. భారతీ! ఇదొక కొత్తరకం ప్రేమ అని చెప్పు. అమాంతే లోకానికి చాటుతాను' అని ఆవేశంగా అరుస్తున్న భారతిని అతి బలవంతంగా గదిలోంచి బయటికి లాక్కువచ్చారు హనుమంతరావు నాన్నగారు.

జరిగిందంతా తలచుకున్నపుడు హనుమంతరావు ఎన్నోసార్లు పశ్చాత్తాపంతో కుమిలిపోయాడు. తన తప్పేమిటో అతనికి కమల మనస్సుని చూసినప్పుడుగాని తెలియలేదు.

మావగారిచ్చిన పదిహేను వేలుగాని, గజిటెడ్ ఆఫీసరు పోస్టుగాని హనుమంతరావుకు కొంచెమైనా ఆనందాన్ని కలిగించలేదన్నమాట ఎంత సత్యమో అటువంటి జీవితాన్నుంచి తప్పుకోడానికి అతను ఎంతమాత్రమూ ప్రయత్నించకపోడం కూడా అంతే నిజం. మొదటిసారి మధుపానం మహాచేదుగా ఉంటుంది. రెండోసారీ అలాగే ఉంటుంది. నాలుగైదుసార్లు తర్వాత పానీయం, పానగ్లాసులోనే స్వర్గలోక ద్వారాలకు వేసిన తాళం కప్పకు చెవి దొరుకుతుంది. హనుమంతరావు తన అసంతృప్తిలోను, దూషణ తిరస్కారాల్లోనూ చిరునవ్వును ఆయుధంగా చేసుకుని బతకడానికి అలవాటుపడిపోయాడు.

అతని మావగారిప్పుడు అమాత్యవర్యులు. ఫలానా మంత్రిగారి అల్లుడన్నదే హనుమంతరావుకు దక్కిన కితాబు.

కోమలి కోరిక

మంచి నిద్రలో హనుమంతరావు కలవరపడి లేచాడు. కలలో అతని భార్య చనిపోయింది. హనుమంతరావు నిజంగా ఏడిచాడు. మెలకువ వచ్చాక కళ్ళు తుడుచుకున్నాడు. కలలో అనుభూతమైన ఏడుపు అతని హృదయాన్ని యింకా స్పందింపజేస్తోంది.

కళ్ళెత్తి చూశాడు.

భారతి కాళ్ళు ముడుచుకు కూర్చుని తనవంకే చూస్తోంది.

భారతి తనవంకే చూస్తూ ఉండడం గమనించి అతను సిగ్గుపడ్డాడు. గబగబా కన్నీళ్ళు తుడుచుకున్నాడు. మరో గంటలో తెల్లవారిపోతుంది.

'బాగా నిద్రపట్టిందా?' అని అడిగింది భారతి.

'ఒళ్ళు తెలీలేదు. నువ్వసలు నిద్రపోలేదా!' అని అడిగాడు అతను.

భారతి నవ్వింది.

'కలత నిద్ర' అని పొడిగా అంది.

హనుమంతరావు భారతి వంకే చూస్తున్నాడు. అయిదేళ్ల తరవాత కూడా భారతిలో అందం వన్నె తరగలేదు. నిద్రలేకపోడం వల్ల ఎరుపెక్కిన కళ్ళు, చెదిరిన ముంగురులు ఆమెకు మరింత అందాన్ని ఆపాదించి పెడుతున్నాయి.

భారతిని ఆ విధంగా చూడడం తప్పని హనుమంతరావుకు తెలియకపోలేదు. అయినా అతనావిధంగా చూడకుండా ఉండలేకపోతున్నాడు.

భారతిని పెళ్ళిచేసుకుని ఉంటే తన బ్రతుకు ఏవిధంగా ఉండివుండేదో ఊహించడానికి ధైర్యం చాలడంలేదు. ఆవిధమైన ఊహ సాగుతూండగానే అతనా ఊహని నిర్దయగా ఖండించివేశాడు.

హనుమంతరావుకు అకస్మాత్తుగా తాను చదివిన కథొకటి జ్ఞాపకంవచ్చింది.

ఒక అబ్బాయీ అమ్మాయీ రైల్వే స్టేషన్‌లో కలుసుకున్నారు రైలుబండి రావడానికింకా ఆలశ్యం ఉంది. అబ్బాయిని పిల్లలెంతమందని అమ్మాయి అడిగింది. ఇద్దరిని చెప్పాడు. నాకూ యిద్దరే అని అమ్మాయి చెప్పింది. పూర్వాశ్రమంలో వాళ్ళిద్దరూ ప్రేయసీప్రియులు కావడం మూలంగా మనసులు విప్పుకుని యిద్దరూ తమ తమ దాంపత్యాలగురించి ముచ్చటించుకున్నారు. ఈలోగా అబ్బాయి ఎక్కవలసిన రైలుబండి వచ్చింది. అతను అమ్మాయి దగ్గర శలవు తీసుకుని బండి ఎక్కాడు. రైలుబండి కదిలింది. ప్లాటుఫారంమీద అమ్మాయి యిలా అనుకుంది—

'నేను నిజం చెప్పేసినా బావుణ్ణు. ఇంకా నిన్ను నేను ప్రేమిస్తున్నాను—అందికే నేను పెళ్లిచేసుకోలేదు అని చెబితే రామచంద్రమూర్తి నిజంగా బాధపడతాడని అలా అబద్ధం చెప్పాను. తప్పో ఒప్పో తెలీడంలేదు' అని.


రైలుబండిలో అబ్బాయి కూడా ఆవిధంగానే అనుకున్నాడు.

'శారదకు నిజం చెప్పి ఉండవలసింది, ఒకవేళ ఆమె పెళ్లిచేసుకుని ఉంటుందని, ఆమెమీది ప్రేమని మరిచిపోలేక నేను పెళ్లిచేసుకోలేదని చెబితే ఆమె బాధపడుతుందని యిద్దరు పిల్లలని చెప్పాను. పోనీ, ఆమె సుఖంగాఉంటే అంతే చాలు' అని.

ఈకథ జ్ఞాపకంవచ్చి హనుమంతరావు నవ్వుకున్నాడు.

కథలోమాదిరి భారతికికూడా యింకా పెళ్లికాలేదేమో అన్న అనుమానం మెరుపులా మెరిసి అతని ఒళ్ళు జలదరించింది.

ఒకవేళ నిజంగా భారతికి పెళ్లికాకపోయినా, తనకిప్పుడు ఒరిగేదేమీలేదు. తనకు నిజంగానే— పెళ్లి జరిగింది. రోగిష్టి భార్యతో తాను నిజంగానే దాంపత్యసుఖాన్ని



అనుభవించలేక పోతున్నాడు. గొప్పకోసం, పేరుప్రతిష్ఠలకోసం తాను తనని వలచింపు కున్నాడు. తన మనసుకి నచ్చిన, తానంటే మెచ్చిన భారతిని చేజేతులా వొదులు కున్నాడు.

'తమరు రాజమండ్రిలో దిగిపోతారు కాబోలు' అంది భారతి. తలూపాడతను.

'నేను ఓ వారంరోజుల్లో హైదరాబాదు వొస్తాను. ఎప్పుడేనా శ్రీమతిని తీసుకుని మా యింటికి రాకూడదూ!'

'తప్పక వస్తాం' అన్నాడతను.

భారతి బెర్తు దిగి, ఒళ్ళు విరుచుకుని, హనుమంతరావ్ పక్కన కూచుంది.

అప్పటికింకా సరిగా వెలుగు రాలేదు.

పెట్టెలో మరెవ్వరికీ మెలకువ రాలేదు.

అతని భుజంమీద ఆమె అదివరకు మాదిరి చేయివేసింది.

'హనుమంతరావ్! ఒక్క ప్రశ్న అడగనా!' అని మాటిగా, అతని ముఖంలోకి చూచిందామె.

అతనేమి సమాధానం చెప్పలేదు. ఆమె కళ్ళల్లోకే చూస్తున్నాడు. అందమైన ఆమెకళ్ళల్లో తన అనుమానాలకు ఏ విధమైన సమాధానమూ అతనికి కన్పించడంలేదు.

చిరుచీకటి తెరలు క్రమంగా విడివడి పోతున్నాయి. అనాదినుంచీ అవలీలగా మానవుడిని ఆవరించుకున్న ప్రకృతి అనూచానంగా ఋతుచక్ర పరిభ్రమణంలో విన్నో విధాల ఆడిస్తూనే ఉంది. వెలుగు చీకట్ల పడుగూపేకల నీడలో మనిషి నవ్వుతున్నాడు. కన్నీరు విడుస్తున్నాడు.

భారతి హనుమంతరావుకు మరింత దగ్గరగా జరిగింది. అతని చేతిలోవి ఆమె చేయి బిగుసుకుంది.

'నువ్వంటే ఇదివరకు నాకెంత యిష్టమో నీకు తెలుసు. ఎప్పుడూ నీతోనే ఉండాలని తాపత్రయ పడేదాన్ని. నువ్వు కూడా నేనంటే ఎంతో ప్రేమని వ్యక్తం చేసేవాడివి. ఇప్పటికి కూడా నీమీద నా ప్రేమ ఏమీ తరిగి పోలేదని నాకు నమ్మకం ఉంది. నువ్వు నమ్మ గలవా?' అడిగింది భారతి.

అతనేమీ మాట్లాడే స్థితిలో లేడు. ఇటువంటి సంఘటన అతనెప్పుడూ ఊహించని ఉండడం. భారతిని యిచ్చా

కోమలి కోరిక

పూర్వకంగా తాను కోలుతున్నాడు. వివాహానికి ముందురోజు ఆమె తన దగ్గిరికి రావడమూ, ప్రాధేయపడడమూ తానెప్పటికీ మరిచిపోలేదు. సాధారణంగా స్త్రీలు సర్పాల వంటి వారని, వారిని కాలదన్నితే పగపట్టి ఎప్పటికైనా కాలకూట విషాన్ని రక్తకణాల్లోకి ప్రవేశపెట్టగలరని అతనెన్నో కథల్లో చదివాడు. తనతో పెళ్ళి అసంభవం అని తెలియగానే ఆమె తనను ద్వేషిస్తుందనీ, తన వినాశనాన్ని కోరుతుందనీమాత్రమే. అతను ఊహించగలిగాడుగానీ తననింకా భారతి మునుపటి ప్రేమతో చూడగలదని అతను ఊహించలేకపోయాడు.

అందుకే సాశ్చర్యంగా ఆమె ముఖంలోకి చూశాడు.

భారతి అతిలాఘవంగా నవ్వింది. సుతారంగా తన వేళ్ళని అతని జుత్తులోకి పోనిచ్చింది.

'నువ్వు నమ్మలేవని నాకుతెలుసు నేను అందరిలాంటి దాన్నికాదు. ఏ నిమిషంలో నీతో పరిచయమైందో, అప్పట్నించీ నువ్వుతప్ప నాకీ ప్రపంచంలో మరెవ్వరూ లేరన్న భావం నాలో నాటుకుపోయింది. హనుమంతరావ్! నువ్వెప్పుడు మళ్ళీ కనిపిస్తావా అని తహ తహ లాడిపోయాను. మళ్ళీ కనిపిస్తావో లేదో నని కలవర పడ్డాను ఇన్నాళ్ళకు నా అదృష్టం పండింది. ఇక నిన్ను విడిచి ఉండను.'

భారతి అంటున్న ప్రతిమాటా హనుమంతరావు రక్తంలోకి ఎగబాకుతోంది. చటుక్కున అతను ఆ చేతిని ముద్దు పెట్టుకున్నాడు.

'భారతీ! నేను దురదృష్టవంతుడిని అందుకే నిన్ను పెళ్ళిచేసుకోలేక పోయాను' అన్నాడు.

అతనికి తనబాధలోంచి, ఒంటరితనం లోంచి విముక్తి లభిస్తున్నట్టుగా ఉంది. ఇన్నాళ్ళుగా ఏ కృత్రిమప్రతిష్ఠ కోసమైతే అతను తన అభీష్టాన్ని మట్టిపాలు చేసుకొన్నాడో—ఆ ప్రతిష్ఠకన్నా భారతి చాలా విలువైనదన్న భావం అతనికి కలుగుతోంది.

అతను అగ్నిపర్వతం మాదిరి బద్దలయ్యాడు. ఇంతకాలంగా తనలో దాచుకున్న ఆవేదనంతా భారతితో చెప్పుకోవాలనిపించింది.

'భారతీ! నా దురదృష్టమే నిన్ను నాకు దక్కకుండా చేసింది. డబ్బుమీది వ్యామోహంకొద్దీ, పేరు ప్రతిష్ఠలమీది వాంఛకొద్దీ నిన్ను చేజేతులా దూరం చేసుకున్నాను. అందుకు ప్రతిఫలం అనుభవిస్తున్నాను. రోగిష్టిభార్య, రోజూ శిక్షలు పెట్టే జనం, ఏవో పనులకోసం పీడించే మామ...నీళ్ళంతా నా మనశ్శాంతి తిని తింటున్నారు. నాకు సుఖంలేదు. శాంతి లేదు. దైహికంగానూ మానసికంగానూ ఆనందం అంటే ఏమిటో తెలీడంలేదు. అయినా బతుకుతున్నాను ఎందుకు బతుకుతున్నానో ఏమో నాకుతెలీదు.'

అతని ఆవేశాన్నిచూచి భారతి సానుభూతిగా నవ్వింది.

'నన్ను చూస్తే జాలేస్తోందయ్యా! పోనీ—ఒక పనిజేస్తావా?' హనుమంతరావు ప్రశ్నార్థకంగా చూచాడు.

'నేను నా జీవితాన్ని వొదులుకుని వొచ్చేస్తాను మనం ఎక్కడికైనా వెళ్ళిపోదాం. దేశంలో ఒకమూల ఒకరినొకరు విడకుండా హాయిగా ప్రశాంతంగా బతుకుదాం. నువ్వంటే నాకింకేం వొద్దు. నీతోడిదే నాకు సర్వమూ.'

హనుమంతరావు కలలోంచి లేచినవాడి మాదిరి వొణికిపోయాడు. చటుక్కున భారతిచేతిని వొదిలేసి దూరంగా జరిగి కూచున్నాడు.

అతని ప్రవర్తనకు భారతి ఆశ్చర్యపోలేదు. చిరునవ్వు నవ్వింది. మెల్లిగా దగ్గరకు జరిగి, జాలిగా అతనివంక చూసింది.

'భయపడ్డావా?' అని అడిగింది.

హనుమంతరావు పరీక్షగా ఆమె కళ్ళల్లోకి చూసి అన్నాడుగదా—

'ఇప్పుడు నువ్వు నాతో వొచ్చేస్తావా! మించిపోయింది భారతీ! ఇప్పుడు నేను అశక్తుణ్ణి. నా జీవితాన్ని నేను మార్చుకోలేను. కావాలని రూపొందించుకున్న బతుకు రూపాన్ని కావాలన్నప్పుడల్లా మార్చుకోడం సులభంకాదు. నేను దేశంలో ఏమూలనున్నా గాలంవేసి పట్టుకోడానికి చెట్టంత మావగారికి చేతి రాజ్యముంది. బలగం ఉంది. నా ప్రాణానికి పడే ఏడ్

డానికి నాతో ఏడడుగులు నడిచిన రోగిష్టి భార్యఉంది. లాభం లేదు భారతీ! ఈసారీ నిన్ను చేరదీసుకోలేక పోతున్నాను.'

భారతి చాలా వికటంగా నవ్వింది.

'నువ్వు సామాన్యుడివి కాదయ్యా! బతకనేర్చిన వాడివి. ఒక ఆడదానికోసం నువ్వు నీపేరు ప్రతిష్టలనూ, డబ్బునీ వొదులుకోలేవని నాకు తెలుసు. ఇవాళ భారతికోసం నువ్వు చేయిజాపినా ఆ భారతి నీకు అందదు. నువ్వేమైనా మారావో లేదో చూదామని బుద్ధి పుట్టింది. అందుకే యింత ప్రేమ నటించవలసి వచ్చింది.'

హనుమంతరావు ముఖాన రక్తపు చుక్క లేదు. సిగ్గుతో అతను తలదించుకున్నాడు.

భారతి అంతతో అతన్ని వదల్లేదు.

'నాకు డబ్బుమీద వ్యామోహం లేదు. పేరు ప్రతిష్టల కోసం దురాశపడను చరిత్రలో ఎందరో నీలాటివారూ నాలాటివారూ కన్పిస్తారు. ఎవరూ శాశ్వతంగా విలిచిపోలేదు. నాకిప్పుడు వచ్చిన లోటేమీ లేదు. ఆయన నీలాగా పిరికివారు కాదు నీలాగా స్వార్థపరులు కాదు. నేనంటే ప్రాణం యిస్తారు. హాయిగా సుఖంగా రోజులు గడుపుతున్నాం. మా కిద్దరు పిల్లలు కూడా ఉన్నారు. ఆయన ఎడ్యుకేషన్ డైరెక్టరేట్‌లో యుడీసీగా పన్జేయడం లేదు. ఒక ఎలెక్ట్రికల్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నారు. నీ కంటె నాలుగురెట్లు సంపాదిస్తున్నారు. నేనిప్పుడు టీచర్‌గా కూడా చేయడం లేదు.'

భారతి చెప్పడం ఆపి హనుమంతరావు వొంక చూచింది. అతను సిగ్గుతో, అవమానంతో తలదించుకున్నాడు.

'నీమీదుండే ప్రేమంతా యిప్పుడు ద్వేషంగా మారిపోయింది. నువ్వు పిరికివాడివని నాకు తెలుసు. నీ పిరికితనాన్ని మరోసారి రుజువు చేద్దామని చిన్న కోరిక కలిగింది చేవలేని మనిషిని చేసుకోడానికి ఏ ఆడదీ అభిలషించదు. నీ భార్య నిన్ను అందుకే ప్రేమించలేక పోతోంది. అదేరోగం ఆమెకి. నాతో నువ్వు లేచొచ్చి, నలుగురిలోనూ పొందుకున్న నీ కీర్తి ప్రతిష్టల్ని పాడు చేసుకోవొద్దుగాని — నీ భార్యని నీ వెప్పుడు చేతల్లోకి తీసుకుని నీ మీద అనురాగం కలిగేట్టు మాత్రం చూసుకో!'

హనుమంతరావు తలెత్తాడు. అతని కళ్లు వర్షిస్తున్నాయి.


'నువ్వు నా జీవితాన్ని నాశనం చేశావని నేనెప్పుడూ అనుకోను. అలాగే నువ్వు నాకపకారం చేయడానికి ప్రయత్నించావని కూడా ఎప్పుడూ మరిచిపోను. అయినా నువ్వు సుఖంగా వుంటే అంతే చాలు.'

అని భారతి తన సీట్లోకి వెళ్లిపోయింది.

చీకటి వెలుగులోకి కరిగిపోతోంది.

హనుమంతరావు చేతులెత్తి భారతికి నమస్కరించాడు.

రాజమండ్రి చేరుకోడానికి బండి వేగంగా పరుగెడుతోంది.



'భలేరంగడు'లో నాగేశ్వరరావు, వాణిశ్రీ.

పెళ్ళయి ఏడేళ్ళయినా నిత్య నూతనంగా కన్పించే జగ్గయ్య, దేవిక

దేవిక, జగ్గయ్య భార్యాభర్తలు; వారి దాంపత్యం నిత్యనూతనంగా వుంటూ వుంది; పెళ్ళయి ఏడు సంవత్సరా లయినా యిప్పటికీ నూతన దంపతులు లాగానే కన్పడుతున్నారు. ఒకరోజురాత్రి శ్రీ జగ్గయ్య కుర్చీలో కూర్చుని సీరియస్‌గా ఒక పుస్తకాన్ని తిరగేస్తు న్నారు. శ్రీమతి దేవిక పాలగ్లాసుతో అక్కడికివచ్చి తన భర్త పఠనానికి అంత రాయం కలిగించకూడదని మెల్లగా పాల గ్లాసును టేబిలుపై పెట్టి, తిన్నగావెళ్లి పడకపై కూర్చుంటుంది. శ్రీ జగ్గయ్య పాలగ్లాసును చూడగానే దేవిక జాడను పసి గట్టేసారు మెల్లగావెళ్లి దేవికను వాటేసు కున్నారు. ఆమె వదిలించుకునేందుకు ప్రయ త్నించింది. 'మీ పనికి యిబ్బంది రాకూడ దని నేను దూరంగావస్తే, మీరు సరాసరి పడకగదికే వచ్చేసారు. ఇదేమయినాబాగుందా' అని శ్రీ జగ్గయ్యను ప్రశ్నిస్తుంది. 'శ్రీ



'మాతృదేవత'లో రామారావు, సావిత్రి.

తల్లిని చూపులు; నీ పవిత్రమయిన మోము నన్ను నీ దగ్గరికి రప్పించాయి." అంటూ ఆమెను... గాఢంగా కౌగిలించు కుంటారు. 'కట్' అన్నారు దర్శకుడు శ్రీ బి. ఏ. సుబ్బారావు. ఈ రసవత్తర మయిన సన్నివేశం రెడ్డి అండ్ కో నిర్మి స్తున్న 'ధర్మపత్ని' చిత్రంలో మీరు చూస్తారు. ఈ చిత్రంలోని ముఖ్యపాత్ర లను శ్రీయుతులు జగ్గయ్య, హరనాథ్, నాగభూషణం, రాజబాబు, దేవిక, పండరీ బాయి, సూర్యకాంతం, రమాప్రభ, అల్లు రామలింగయ్య పోషిస్తున్నారు. శ్రీ ఆర్.



'ప్రేమకానుక'లో హరనాథ్, విజయనిర్మల

కె. ధర్మరాజు వ్రాసిన మూలకథకు శ్రీ జె. వి. కె. చౌదరి స్క్రీన్‌ప్లేను తయారుచేసి, శ్రీ పినిసెట్టిచే సంభాషణలను వ్రాయిం చారు; చక్కటి సెంటిమెంట్సుగల యీ చిత్రం ప్రయోజనాత్మక చిత్రాలను కోరే ప్రేక్షకులను నూరుశాతం తృప్తిపరు స్తుంది.

కాంతారావుని ఇష్టంలేని పెళ్లి చేసుకున్న రాజశ్రీ


రాజశ్రీ, కాంతారావును పెళ్లి చేసు కుంది; ఈ వివాహం శ్రీ శివరాత్రి

కృష్ణయ్యకి ఆధ్వర్యంలో జరిగింది. ఆనంద పారవశ్యంతో వరవళ్లు త్రొక్కు తలపిన రాజశ్రీ ఆందోళనా భరితంగా కనిపించింది; ఆమెను కాంతారావు సమీపించారు. తన ప్రేయసి విచార వదనంలోని అంతర్యాన్ని తెలుసుకోవాలనుకుని ఆమెను తన మునివ్రేళ్లతో తాకారు; ఆమె కన్నీరు కారుస్తూ 'ఈ దేహం మీది — మీరు అంతగా ప్రేమించే యీ అందం మీది. కొనవూపిరి వున్నంతవరకూ యీ జీవితం మీది. మీ చేతికి చిక్కిన ఆటబొమ్మను నేను — ఆడుకోండి — మీ యిష్టం వచ్చినంత



'రాజసింహా'లో గీతాంజలి

సేపు నన్నేమయినా చెయ్యండి' అంటూ అతనిపై వాలగబోతుంది! కాంతారావు విశ్చేష్టుడై 'నిన్ను బలవంతం చేసేంతటి నీచుణ్ణికాను. నిన్ను మనసారా ప్రేమించి పరిణయమాడాను. నీవు నా భార్యగా నటించడం నన్ను కించపరచడమే అవుతుంది. నీవు నా భార్యగా యెప్పుడయితే జీవించాలని నిర్ణయిస్తావో అప్పటి వరకు మనం యింతే' అంటూ ఆవేశంతో వెళ్ళిపోతారు. ఇదంతా నిజంగా జరిగిందనుకునేరు సుమా. ఇలాంటి దృశ్యం టి. పి. ఎస్. పిక్చర్స్ 'జన్మభూమి'



'జగత్ కిలాడీలు'లో వాణిశ్రీ, కృష్ణ


చిత్రంలో కనిపిస్తుంది. శ్రీ జి. కృష్ణమూర్తి సంభాషణలను, శ్రీ కోదండపాణి సంగీతాన్ని సమకూరుస్తున్న యీ చిత్రాన్ని శ్రీ జి. విశ్వనాథం శ్రీ టి. పి. సుబ్బన్నకు గాను వాహినీ స్టూడియోలో చిత్రీకరిస్తున్నారు. చిత్రంయొక్క దర్శకత్వ బాధ్యతలను శ్రీ విశ్వనాథంకు తోడుగా శ్రీ గురుదేవ్ నిర్వహిస్తూ, నిర్మాత వేసుకున్న షెడ్యూల్సును సకాలంలో పూర్తిచేస్తున్నారు.

* * *

ఒక కళాదర్శకుడు వేసే స్కెచ్ కనుగుణ్యంగా పాత్రదారులకు దుస్తులను తయారుచేసే శాఖనే 'కాస్ట్యూమ్స్ శాఖ' అంటారు. ఈ శాఖలో గత రెండు దశాబ్దాలుగా విశేషానుభవాన్ని గడించిన శ్రీ వి. ఎస్. గంది శ్రీ డూండేశ్వరరావు సహకార సలహాల ననుసరించి ఒక చక్కటి సాంఘికచిత్ర నిర్మాణానికి వుపక్రమించారు. శ్రీమతి ద్వివేదుల విశాలక్షి వ్రాసిన 'వారధి' నవలని చిత్రంగా రూపొందించడానికి పూనుకున్నారు. శ్రీ పి. ఎస్. రావు



'ధర్మపత్ని'లో జగ్గయ్య, [illegible]



'సింధుహృదయాలు'లో చలం, ఛాయాదేవి, శోభన్ బాబు.

దర్శకత్వంలో చిత్రంలోని ముఖ్యపాత్రలను సావిత్రి, ప్రభాకరరెడ్డి, కృష్ణ, విజయ నిర్మల పోషించగలరని తెలుస్తోంది. శ్రీ ఘంటసాల సంగీతాన్ని వినిపించడానికి అంగీకరించినట్లు, తదితర సాంకేతికనిపు

సినిమా

ణులు తమ సంపూర్ణ సహకారాన్ని శ్రీ గాంధికి అందివ్వగలమని వాగ్దానం చేసినట్లు తెలుస్తోంది.

* * *

సినిమా డైరీ

● సురేష్ మూవీస్ షూటింగు విజయాగార్డెన్స్‌లోను, వాహిని స్టుడియోలోను, తిరునీర్‌మలై సమీపంలోనూ జరిగింది. శ్రీయుతులు నాగేశ్వరరావు, విజయభారతి, జగ్గయ్య, ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్న సన్నివేశాలను శ్రీ జి. వి. ఆర్. శేషగిరిరావు చిత్రీకరించారు. ఈ చిత్రాన్ని శ్రీ రామానాయుడు నిర్మిస్తున్నారు.

● భవానీ ఫిలింస్‌లో శ్రీయుతులు రామారావు, సరోజాదేవి, ధూళిపాళ, సారధి మరియు శోభన్ బాబు గార్లకు సంబంధించిన సన్నివేశాలను శ్రీ కామేశ్వరరావు ప్రసాద్‌లో చిత్రీకరించారు.

● చిన్ని బ్రదర్స్ నిర్మిస్తున్న చిత్రం యొక్క షూటింగు ఎ. వి. ఎం. లో జూన్ 23 నుండి జరిగింది. శ్రీ బి. వి. ప్రసాద్ దర్శకత్వంలో శ్రీయుతులు గుమ్మడి, కృష్ణ, అంజలీదేవి, విజయ నిర్మల పాల్గొన్న దృశ్యాలను చిత్రీకరించారు.

● కీర్తిశేషులయిన మాణిక్యాలరావుగారి కుటుంబానికి నిధి సేకరించడానికి ప్రముఖ నిర్మాతలు పూనుకోవడం అభినందించదగ్గ విషయం.

● విరట్ కంబైన్స్ వారి షూటింగు వాహినీలో జూన్ 19 నుండి 29 వరకు జరిగింది. శ్రీయుతులు రామారావు, రాజశ్రీ, త్యాగరాజు, సత్యనారాయణ, విజయలలిత, సత్యం పాల్గొన్న సన్నివేశాలను శ్రీ టి. వి. శ్రీనివాస్ చిత్రీకరించారు.

● శ్రీ ఎన్. ఏ. టి అండ్ రామకృష్ణా కంబైన్స్ వారి షూటింగు వాహినిలో జరిగింది. శ్రీ రామారావు దర్శకత్వంలో శ్రీయుతులు ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, ముక్కామల, చంద్రకళ మరియు రామారావుగార్లు నటించారు.


● జగపతి పిక్చర్స్ 'అక్కాచెల్లెలు'కు సంబంధించిన పాటల రికార్డింగు పూర్తయింది. ఈ చిత్రానికి శ్రీ మహదేవన్ సంగీత దర్శకుడు.

ఏ. వి. ఎం. స్టూడియోలో నృత్య ప్రదర్శనం జరుగుతున్నట్లు తెలిసింది. చూద్దామని వెళ్ళాను. ఆమె బొంగరం లాగా తిరుగుతుంటే నా కాళ్ళు ఆమె దగ్గరికి లాక్కెళ్ళాయి. ఆమెతో పాటు మరో వ్యక్తి కూడా ఆడసాగారు; అతగాడు గెడ్డం వేషం ధరించి హుషారుగా డాన్సు చేయ్య, ఆ సింగారి అతడ్ని తన ఆంగికాభినయంతో ముత్తెక్కిస్తున్నది; ఆమెను నేను యెక్కడా చూచినట్లు గుర్తు లేదు. ప్రక్కనే వున్న నిర్మాత శ్రీ పుండరీకాక్షయ్యను 'ఆమె ఎవరు?' అని ప్రశ్నించాను. 'ఆమెను బొంబాయినుండి రప్పించాము. పేరు 'అరుణ్ యిరానీ.' అని [illegible]




'మేమే మొనగాళ్ళం'లో జయలలిత.

సమయంలో ఆ గెడ్డం వేషం ధరించిన వ్యక్తి మేమున్న స్థలానికి దగ్గరగావున్న కుర్చీలో కూర్చున్నారు. అప్పటికిగానీ తెలిసి రాలేదు ఆయన రామారావుగారని. శ్రీ రామారావు, అరుణ్ యిరానీతో డాన్సు చెయ్యడాని కెందుకంగీకరించారు? ఇంతవరకు తన నటనతో మిమ్మల్ని అలరిస్తున్న శ్రీ ఎన్. టి. ఆర్. మీచే 'నృత్యకళా కోవిదుడు' అని ప్రశంస నందుకునేందుకు యిలా చేసారా? ఎందుకు, ఎవరికోసం ఆమెతో నాట్యం చేశారో 'భలే తమ్ముడు' చిత్రం వెల్లడిచేస్తుంది. శ్రీ రామారావు 'అన్న, తమ్ముడిగ' కూడా నటించిన యీ చిత్రం అందరికీ నచ్చే చిత్రం



మునుపటి వ్యవసాయ
విధం స్వల్ప పంటలు
అత్యల్ప లాభాలు


రానున్న వ్యవసాయ కాలంలో మీకు కొత్త వ్యవసాయ ఉపకరణములు, ట్రాక్టర్లు, స్ప్రేయర్లు లేక మర నాగళ్ళ వంటివి కావలెనంటే, మీ సమీప స్టేట్ బ్యాంకు బ్రాంచికి వెళ్ళండి. స్టేట్ బ్యాంకు రైతులకు నేరుగా ద్రవ్యమునిచ్చే అర్థిక పథకం ద్వారా అప్పులు లేక రొఖ్ఖ ఋణముల మూలకంగా హెచ్చు వ్యవసాయ ఉత్పత్తుల నిమిత్తం మీ పొలంలో ఆధునిక వ్యవసాయ ఉపకరణములను అమర్చు కొనుటకు సహాకరింతురు.



ఈనాటి ఆధునిక
వ్యవసాయం
విధం హెచ్చు పంటలు
హెచ్చు లాభాలు

స్టేట్ బ్యాంక్
సేవ నిమిత్తం

S 380 TL



ప్రతిభా పిక్చర్స్ ప్రారంభోత్సవం సందర్భంలో శ్రీ నారాయణరావు (జ్యోతి పిక్చర్స్), శ్రీ విశ్వేశ్వరరావులతో: నిర్మాత శ్రీ విశ్వనాథరావు, ఛాయాగ్రాహకుడు శ్రీ స్వామి, దర్శకుడు శ్రీ వరప్రసాదరావు.

అవుతుందనుకుంటున్నారు. 'మంచివాడయితే అన్న, మంచి మర్యాద తెలియని తమ్ముడు' — యీ రెండు వైరుధ్య స్వభావాలు గలిగిన పాత్రలను శ్రీ ఎన్. టి. రామారావు వైవిధ్యమయిన నటనా వైదుష్యంతో పోషించారు. శ్రీ బి. ఎ. సుబ్బారావు దర్శకత్వం; ఎస్. ఎస్. లాల్ ఛాయాగ్రహణం, మహ్మద్ రఫీ మధురగానం; టి. వి. రాజు సంగీతం ఒకదాన్ని మించి ఒకటి పోటీపడ్డాయి.

* * *

పి. వి. ఎం. మంది ప్రసాద్‌కు

సినిమా

వెళ్లాము.

శ్రీ శోభన్‌బాబు చేతివెండి కప్పును పట్టుకుని, నవ్వు ముఖంతో యింట్లోకి ప్రవేశిస్తారు. అతడ్ని శ్రీమతి సరోజాదేవి ఆప్యాయంగా ఆహ్వానిస్తుంది. 'ఏమిటిదంతా? చాలా హుషారుగా వున్నావే' అంటుంది. 'అవునమ్మా. చూడు (కప్పును చూపిస్తూ) యివన్నీ నేను గెలుచుకున్నాను' అంటూ ఆ కప్పును సరోజాదేవికి అందిస్తున్న సమయానికి శ్రీ ధూళిపాళ వస్తారు. రాగానే 'ఏమంటున్నాడు మనవాడు?' అంటాడు. 'ఇవన్నీ శోభన్ గెల్చుకుని వచ్చాడట' అంటుంది. 'అది సరేలే. యింతకీ వాడు అన్నం తిన్నాడా లేదా? వెళ్ళు, వాడ్ని తీసికెళ్ళి అన్నం పెట్టు' అంటూ విశ్రాంతిగదిలోకి వెళ్తాడు శ్రీ ధూళిపాళ. చేసిన ఆర్డరును అక్షరాలా పాటించింది సరోజాదేవి. అన్నం తిని 'నేను గ్రౌండుకు వెళ్తున్నాను' అంటూ శోభన్ నిష్క్రమిస్తాడు. శ్రీ ధూళిపాళకు శోభన్‌బాబు, సరోజాదేవి వరుసగా కుమారుడు, కుమార్తె అని నేను చెప్పకపోయినా మీకు తెలుస్తుంది. శోభన్‌బాబు యింటి పరిస్థితులను గమనించకుండా, సర్వదా బాస్కెట్‌బాల్ ఆటలో నిమగ్నుడవడం శ్రీ ధూళిపాళకు యిష్టం లేదు. కానీ సరోజాదేవికి తన అన్నయ్యంటే ప్రాణాలు; ఎప్పటికయినా శ్రీ శోభన్‌కు బాధ్యతలు తెలిసివస్తాయా? శ్రీమతి సరోజాదేవిని యెవరు పరిణయమాడారు? అనేది ప్రశ్నలకు భవాని ఫిలింస్ సమాధానమిస్తుంది. శ్రీ కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రాన్ని శ్రీ కాపయ్య పంతులు నిర్మిస్తున్నారు. శ్రీయుతులు

సినీ విశేషాలు

ప్రముఖ తమిళ నటుడు శ్రీ ఆర్. చందర్ ప్రస్తుతం మద్రాసు గార్డను కనతల నెలకొల్పిన 'మనస్నేహ గ్రామం'లోని ఒక గార్డెన్‌లో నివాసం యేర్పరచుకున్నారట.

హాలివుడ్ నటి శ్రీమతి సోఫియా లారెన్ మాతృభాష ఇటాలియన్. ఈమె ఆంగ్ల చిత్రాలలో నటించేందుకై ప్రతిదినం అయిదుగంటలసేపు ఇంగ్లీషు నేర్చుకునేవారట. ఆరు మాసాల్లో ఇంగ్లీషు భాషను అనర్గళంగా మాట్లాడేందుకు, వ్రాసేందుకు నేర్చుకున్నారట.

ప్రముఖ గాయని కుమారి లతా మంగేష్కర్‌కు అప్పుడప్పుడు టెలిఫోన్లో శ్రీ శివాజీగణేశన్ భార్యకు ఉత్తరం వ్రాయడం అలవాటట.

త్వరలో

పాఠకుల ప్రశ్నలకి

లేఖావాణి

శీర్షిక క్రింద

ప్రముఖ హాస్యనటుడు

రాజబాబు

సమాధానాలు యిస్తారు.

పాఠకులు తమ ప్రశ్నలని 'లేఖావాణి', ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టివీధి, మద్రాసు—1 కి పంప కోరుతున్నాము.





Lacto Calamine

శాస్త్రి నిర్వహణ, కృష్ణమూర్తి నవీ
శాని దర్శకత్వం చిత్రం సకాలంలో
పరిపూర్తమయ్యేందుకు సహాయపడుతున్నాయి.
పూర్ణా పిక్చర్స్ ద్వారా విడుదల కానున్న
ఈ చిత్రంలో శ్రీ రామారావు, నాగ
భూషణం, త్యాగరాజు, సారథి ముఖ్య
పాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి
శ్రీయుతులు బి. ఎన్. కృష్ణ కథ, గద్య
కర్తృత్వాన్ని, ఎల్లప్ప ఛాయాగ్రహణ దర్శ
కత్వాన్ని, అశ్వత్థామ సంగీత దర్శకత్వాన్ని
నిర్వహిస్తున్నారు.

* * *

ఇటీవల శ్రీ రామారావు, సరోజాదేవి, నిర్మాతలు శ్రీ పుండరీకాక్షయ్య, శ్రీ సి. ఎస్. రాజులను ప్రసాద్ స్టూడియోలో కలిసాం. వాళ్ళ మధ్య జరిగిన సంభాషణను మీకు తెలియచేస్తాము.

సరోజాదేవి: 'కులవిళక్కు' చిత్రాన్ని చూశారా రామారావుగారూ!

రామారావు: లేదండీ.

సరోజాదేవి: మీరు ఆ పిక్చరును తెలుగులో నిర్మించండి?

రామారావు: (సరోజాదేవి, పుండరీకాక్షయ్యల వైపు చూసి) మీ యిద్దరిలో ఒకరు పూనుకోండి. నేను నటిస్తాను.

సరోజాదేవి: మీ బ్యానర్‌లో ఒక మంచి పిక్చరు రావాలండీ!

రామారావు: 'రాముడు-భీముడు' కలర్‌లోనే తీస్తాం. ఇంతకన్నా మంచి ఏముంది చెప్పండి?



'మాయింటి మహాలక్ష్మి'లో విజయనిర్మల

సరోజాదేవి: 'చిన్న అన్నయ్య' పదం ఎప్పుడూ గుర్తుకొస్తూ వుంటుంది. నేను తెలుగు మరచిపోయాను. నా తెలుగు ఎలా వుంది? అని శ్రీ రామారావును ప్రశ్నించింది.

పుండరీకాక్షయ్య: మీ ప్రక్కన శ్రీ రామారావు నటించేప్పుడు మీకు ఆ యిబ్బంది వుండదు. ఎప్పటికప్పుడు మీ డైలాగులను సరిదిద్దగలరు' అని మరేదో చెప్పబోతున్న సమయంలో 'షాట్ రెడీ' అని సింహ పిలిపించడం, రామారావు, సరోజాదేవి సెట్‌లో ప్రవేశించడం జరిగి వెళ్ళారు.

* * *

విజయనిర్మల హుషారుగా కారు డ్రైవ్ చేసుకుంటూ వెళ్తోంది. ఒక బ్రిడ్జి దగ్గర టప్‌మని కారు ఆగిపోయింది. ఆ సమయంలో కారును రిపేరు చెయ్యడానికి ఆమె తన్ను యెన్నరూ లేరు. మకుమారి విజయనిర్మలకి యిప్పుడెలా రిపేరు అసాధ్యమనిపించింది. 'ఏమిటి చెయ్యడమా?' అని ఆలోచిస్తున్న ఆమెకు తన ప్రియుడు కృష్ణ సైకిలులో రావడం ఉపశమనం కలిగించింది. 'ప్రేయసీ ప్రియు'లిద్దరూ సైకిలుపై డబుల్స్ యెక్కి వెళ్తుంటే వాళ్ళ కెదురుగా పోలీస్ ఇన్‌స్పెక్టరు వస్తాడు. ఆయన్ని చూసిన కంగారులో యిద్దరూ కింద పడ్డారు. వాళ్ళిద్దరిపై కేసు నమోదు చేస్తారు. కోర్టులో విచారణ జరిపి తలకొక పది రూపాయలు అపరాధం విధించబడుతుంది. వాళ్ళ చేతిలో డబ్బు వుండగా అందుకని ఆ పోలీస్ యిన్‌స్పెక్టరు దగ్గరే డబ్బు కట్టమని కృష్ణ, విజయనిర్మల వెళ్ళిపోతారు. ఆ యిన్‌స్పెక్టరు యెవరు? వీళ్ళపై కేసు నమోదు చెయ్యడం దేనికి, వాళ్ళకు విధించిన అపరాధాన్ని అతను చెల్లించడమేమిటి? అనేది సందేహాలను శ్రీ ఎం. మల్లికార్జునరావు భాస్కర్ పిక్చర్స్ నిర్మించే చిత్రం ద్వారా తీర్చగలమని మీకు చెప్పుతున్నారు. శ్రీ బ్రహ్మయ్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో శ్రీ ఎస్. వి. రంగారావు కథానాయకుడు. కెమెరాను శ్రీ వి. ఎస్. ఆర్. స్వామి, సంగీతాన్ని శ్రీ టి. వి. రాజు, మాటలను శ్రీ సాహిరథి, దర్శకత్వాన్ని శ్రీ బి. ఎస్. కృష్ణ నిర్వహిస్తున్నారు.

* * *

శ్రీ ఎన్. టి. రామారావు తన బృందంతో జూలై 14వ తేదీనుంచి బయల్దేరి గురుపతి, అనంతపురం, బళ్ళారి వెళ్ళి 'శ్రీకృష్ణతులాభారం' నాటకాన్ని ప్రదర్శించి అందులోని యిచ్చిన రాబడిని జాతీయ రక్షణనిధికి యివ్వడానికి నిశ్చయించారు. జూలై 13న విజయనగరంలో ఒక ప్రదర్శన వుండగలదని తెలుస్తోంది.

—శ్రీనివాస్



'శ్రీ లేఖ మిస్సమ్మ'లో ఈ. ఆర్. విజయ, ఎన్. టి. రామారావు.

న్యూఢిల్లీ లేఖ

(6వ పేజీ తరువాయి)

కాని, పోయిన వారం ప్రధానమంత్రి వర్గం వారు కొందరు ప్రత్యేక తెలంగాణా అనివార్యం అన్నట్లు మాట్లాడటం మొదలు పెట్టారు. డాక్టర్ చెన్నారెడ్డిగారి ధోరణి ఇంకా వేరే కారణాలకోసం వెతకనువసరం లేదు.

మందలింపు ఎవరికి

ఈ సందర్భంలో శ్రీయుతులు మొరార్జీదేశాయి — చంద్రశేఖర్‌ల వాగ్యుద్ధాన్ని గుర్తుకి తెచ్చుకోవాలి. శ్రీయుతులు ధరియా, చంద్రశేఖర్‌ల ప్రవర్తన పార్టీ క్రమశిక్షణకి వ్యతిరేకంగా ఉందని ఇంచు మించు అందరూ ఒప్పుకుంటున్నారు. శ్రీ మేడమ్ గాంధీగారేమో శ్రీ దేశాయి ప్రవర్తన శ్రీ చంద్రశేఖర్‌ని ప్రేరేపించటానికి కారణం అయినదన్నారు. తర్వాత ఆమెని శ్రీ చంద్రశేఖర్‌ని మందలించటానికి నియమించారు (పార్టీ పెద్దలు.) మేడమ్ గాంధీగారు శ్రీ చంద్రశేఖర్‌ని పిలిపించారు. ఆయన తనకి మందలింపు లభించలేదని బాహాటంగా అన్నారు. చివరికి మందలించారో లేదో మేడమ్ గాంధీగారు చెప్పనేలేదు. శ్రీ నిజలింగప్ప వర్గానికీ, ప్రధానమంత్రి వర్గానికీ అంతగా పడటం లేదని డాక్టరు చెన్నారెడ్డిగారికి తెలుసు. అందుచేత ఆయన మంతనాలకోసం న్యూఢిల్లీకి వెళ్లటానికి నిరాకరించారు. కార్యాచరణ సంఘంలో మేడమ్ గాంధీగారు సభ్యులు. వారి పిలుపుని డాక్టరు రెడ్డిగారు త్రోసివేశారు. అప్పుడు సంఘంవారు ఏమి చేశారు? డాక్టరురెడ్డిగారినిఢిల్లీకిరమ్మనివేడుకున్నారు.

ఏమిలాభం ?

డాక్టరు రెడ్డిగారు రాజధానికి వెళ్లారు గాని ప్రధాన మంత్రి వర్గంవారు తెలంగాణా వస్తుందని మభ్యపెట్టడం మొదలు పెట్టిన తర్వాత ఆయన మంతనాలలో పాల్గొని లాభం ఏమి ఉండేది ?

వేర్పాటు ఎప్పుడు ?


అయితే రాష్ట్రపతి ఎన్నిక అయ్యేదాకా తెలంగాణా రాదు. తమ అభ్యర్థి శ్రీ వి. వి గిరినే ఇరువయిపులవారూ పూర్తిగా బలపరుస్తారని మేడమ్ గాంధీ ఆశ. కేంద్రమంత్రి వర్గం నిర్ణయాన్ని ప్రధానమంత్రి బలపరుస్తారని శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు నమ్మవచ్చు; విడి తెలంగాణా ఇప్పిస్తారని మేడమ్ గాంధిగారి అనుచరులు చెప్పిన దానిని డాక్టరు చెన్నారెడ్డిగారు నమ్మవచ్చు. ఇదంతా ఇలా ఉండగా ప్రత్యేక తెలంగాణా - అభివాదులు తుపాకీగుళ్ళని ఎదిరిస్తారేమో; ఎదిరించేవారు రేపు మంత్రివర్గంలో సభ్యులు కాకపోయినప్పటికీ!

చిన్న చిన్న రాష్ట్రాలు

ఆంధ్రరాష్ట్రం అలజడిలో పుట్టింది. తెలంగాణా కూడా అంతే అనిపిస్తోంది. విడి ఆంధ్ర రాష్ట్రం భాషా రాష్ట్రాలకి దారి చూపించింది. తెలంగాణా ఉన్న రాష్ట్రాల విచ్ఛిన్నానికి దారి తీస్తున్నది. మహారాష్ట్ర, మధ్యప్రదేశం, ఉత్తర ప్రదేశం మొదట ముక్కలు కావచ్చు. చిన్న చిన్న రాష్ట్రాలు కమ్యూనిస్టులకి అనువుగా ఉంటాయి ●

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.

Regd No 4479 ANDHRA SACHITRA VARA PATRIKA



LAKSHMI